www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక
ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 300 శుక్రవారం, జూలై 11, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



- అందుకు అనుగుణంగా ఆర్డినెన్స్
- ఆ తరవాత స్థానిక ఎన్నికల నిర్వహణ
- తెలంగాణ కేబినెట్ కీలకనిర్ణయం
- వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం

## 42శాతం బిసి రిజర్వేషన్ల
# అమలు




**హైదరాబాద్,జూలై10:** తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వీటి ఆధారంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. కేబినెట్ విశేషాలలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. రిజర్వేషన్ల అమలుకు 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చామని.. ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపామన్నారు. ఈ బిల్లుకు అనేక కొర్రీలు పెట్టారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో లీగల్ సమస్యలు రాకుండా అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడామన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. డెడికేషన్ కమిషన్ ద్వారా రిజర్వేషన్ ప్రాసెస్ పూర్తి చేస్తుందని వివరించారు. 2018లో ఉన్న చట్టాన్ని ఆర్డినెన్సు ద్వారా సవరించాలని కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరినప్పటి నుంచి మిగతావి 2లో

## అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే
# కీలకపాత్ర

- ఉభయ సభలు సజావుగా సాగడానికి సహకరించాలి
- మీడియా సలహా కమిటీ తొలి భేటీలో స్పీకర్ ప్రసాద్ కుమార్



**హైదరాబాద్,జూలై10:** తెలంగాణ ఉభయ సభలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని, ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఇందులో కీలక పాత్ర పోషించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ- మొదటి సమావేశం గురువారం శాసనసభ భవనంలోని కమిటీ హాల్‌లో జరిగింది. ఈ సమావేశంలో మిగతావి 2లో

## మరోమారు యశోదాలో చేరిన
# కెసిఆర్

**హైదరాబాద్,జూలై10:** మాజీ సీ ఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ మరోమారు ఆస్పత్రిలో మిగతావి 2లో



# కల్తీకల్లుకు ఆరుగురు బలవ్వడం దారుణం

### ఒక్కో కుటుంబానికి 20 లక్షల పరిహారం చెల్లించాలి: కెటిఆర్



**హైదరాబాద్,జూలై10:** హైదరా బాద్‌లో కల్తీ కల్లు బారిన పడి ఆరుగురు ప్రాణా లు కోల్పోవడం అత్యంత బాధాకరమని కేటీఆర్ అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలన్నారు. ఒక్కొక్క కు టుంబానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండి మెరుగైన చికిత్స అందించాలని కోరుతున్నట్లు కెటిఆర్ తెలిపారు. ఇంతమంది చనిపోతే ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తూ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.



## ఢిల్లీకి చేరిన
# కర్నాటకం

### - తానే ఐదేళ్లు సిఎంగా ఉంటానని సిద్దూ ప్రకటన

**న్యూఢిల్లీ, జూలై 10:** కర్నాటకం ఢిల్లీకి చేరింది. ఢిల్లీలో సిఎం మార్పుపై ఊహాగానాలు చెలరేగాయి. ఈ క్రమంలో సీఎంగా ఐదేళ్ల పాటు- తానే కొనసాగుతానని ముఖ్య మంత్రి సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. కర్నాటకలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగాహానాలను మిగతావి 2లో

## బ్రిడ్జి దుర్ఘటనలో 15కు పెరిగిన
# మృతుల సంఖ్య

- మరో ముగ్గరి కోసం గాలింపు ముమ్మరం
- ఘటనపై విచారణ జరపాలని ప్రియాంక డిమాండ్



**గాంధీనగర్, జూలై 10:** ప్రధాని మోదీ స్వరాష్ట్రం గుజరాత్ లో ఘోర దుర్ఘటన జరిగింది. వడోదర జిల్లాలోని పద్రా పట్టణ సమీపంలో గల మహిసాగర్ నదిపై నిర్మించిన 40 ఏళ్ల పురాత వంతెన బుధవారం ఉదయం కుప్పకూలిన విషయం తెలిసిందే. గంభీర బ్రిడ్జిలోని కొంత భాగం నదిలోకి పడిపోయింది. ఈ దుర్ఘటనలో మరణించిన వారి సంఖ్య తాజాగా 15కు పెరిగింది. ముగ్గురు వ్యక్తుల ఆచూకీ ఇంకా లభించ లేదని జిల్లా మిగతావి 2లో



## కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరిక: మంత్రి

**హైదరాబాద్,జూలై10:**

హైదరాబాద్ కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు- తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రస్తుతం నిమ్స్‌లో 31 మంది, గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు చికిత్స పొందుతున్నట్లు- చెప్పారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో మరో ఏడుగురికి చికిత్స అందిస్తున్నట్లు- చెప్పారు. మంగళవారం కూకట్‌పల్లి పరిధిలోని పలు కల్లు కాంపౌండ్‌లలో కల్తీకల్లు తాగి పలువురు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.

## ఆపరేషన్ కగార్‌పై మాట్లాడితే
# అర్బన్ నక్సల్ అన్నారు

### - పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన



**హైదరాబాద్,జూలై10:** ఆపరేషన్ కగార్‌పై రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన వెంటనే తనపై అర్బన్ నక్సలైట్, దేశద్రోహి ముద్ర వేశారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సీపీఐ మఖ్దూమ్ కార్యాలయ పునఃప్రారంభంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ, మఖ్దూమ్ తెలుగు నేలపై జన్మించిన గొప్ప కమ్యూనిస్టు నేత అని కొనియాడారు. సింగరేణి కార్మిక ఉద్యమంతో ఆయనకు ఆత్మీయ సంబంధం ఉందని తెలిపారు. 1974 ఫిబ్రవరి 17న జరిగిన ఈ కార్యాలయ పునాది కార్యక్రమానికి అప్పటి కాంగ్రెస్ మంత్రులు హాజరయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్-కమ్యూనిస్టుల అనుబంధం విడదీయరానిదని స్పష్టంచేశారు. నేను ఎప్పటి నుంచో కమ్యూనిస్టు భావజాలానికి మద్దతుగా ఉన్నాను. ఈ దేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్యం నిలదొక్కుకో వాలంటే లెఫ్ట్ శక్తులు బలపడాలి. అసెంబ్లీ ఎన్నికల్లో మిగతావి 2లో

## రైల్వేలపై కేంద్రం
# కీలక నిర్ణయం

### 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభం

- వచ్చే ఐదేళ్లలో పట్టాలకెక్కనున్న వెయ్యి కొత్త రైళ్ళు
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి



**న్యూఢిల్లీ, జూలై 10:** రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఐదేళ్లలో కొత్తగా వెయ్యి రైళ్లను పట్టాలు ఎక్కించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం న్యూఢిల్లీలో వెల్లడించారు. రానున్న ఐదేళ్లలో ఈ కొత్త రైల్వే సర్వీసులు ప్రారంభి స్తామని అన్నారు. 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభించడమే భారతీయ రైల్వే లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. రైల్వే ఎగుమతులు ద్వారా ప్రపంచంలోనే భారత్ కీలక పాత్ర పోషించ నుందని విశ్వాసం మిగతావి 2లో

## మరోమారు యశోదాలో చేరిన కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

చేరారు. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో వైద్యపరీక్షల కోసం చేరారు. వైద్యుల సూచన మేరకు ఆయన అడ్మిట్ అయ్యారు. కేసీఆర్‌కు మరోసారి డాక్టర్లు వైద్య పరీక్షలు చేస్తున్నారు. 3న కూడా ఆయన యశోద ఆసుపత్రిలో చేరారు. అప్పుడు బ్లడ్ షుగర్, సోడియం స్థాయులు మానిటర్ చేయడానికి రెండ్రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని వైద్యులు సూచించారు. ఆరోగ్యం కుదుటపడటంతో ఈనెల 5న డిశ్చార్జి అయ్యారు. వారం రోజుల పాటు- విశ్రాంతి తీసుకోవాలని, తర్వాత తర్వాత పరీక్షలు చేయాల్సి ఉంటు-ందని డిశ్చార్జి సమయంలో వైద్యులు తెలిపారు. ఈక్రమంలో వైద్య పరీక్షల కోసం కేసీఆర్ మళ్లీ యశోద ఆసుపత్రిలో చేరారు. కెసిఆర్ వరుసగా ఆస్పత్రిలో చేరడంపై బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## ఢిల్లీకి చేరిన కర్నాటకం

(మొదటి పేజీ తరువాయి)

కొట్టిపారేశారు. ప్రస్తుతానికి కర్నాటక సీఎం కుర్చీ ఖాళీ లేదన్నారు. డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిని చేయడం కోసం తనను కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయమన్నట్లు- జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని చెప్పారు. నాయ కత్వం రొటేషన్‌పై పార్టీ హైకమాండ్ టైంలైన్ లేదా సూచనలు ఏవీ చేయలేదని సిద్ధరామయ్య వెల్లడించారు. తాను రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోరారని, అయితే ఇప్పటివరకూ దానిపై ఎలాంటి కన్ఫర్మేషన్ లేదని ఆయన తెలిపారు.

## ఆపరేషన్ కగార్‌పై మాట్లాడితే అర్బన్ నక్సల్ అన్నారు

(మొదటి పేజీ తరువాయి)

కూడా కాంగ్రెస్‌తో పాటు- కమ్యూనిస్టులతో కలిసి విజయాన్ని సాధించాం అని తెలిపారు.కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించిన ఆయన, ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీ భూసంపదను కార్పొరేట్ కంపెనీలకు దక్కించేందుకు ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించినా, కేంద్రం మానవతా దృక్పథంతో కాకుండా మారణయత్నాలతో ముందుకు వెళుతోంది. ఇది బాధాకరం అని అన్నారు. ఇక ఎలక్షన్ కమిషన్ వ్యవహారాలపై కూడా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని వ్యక్తులకు లాభం చేకూర్చే విధంగా ఈ సంస్థ మారిందని, ఇది ప్రజాస్వామ్యానికి శోచనీయ పరిణామమని విమర్శించారు.

## రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. ఇక రైల్వే ద్వారా సరుకు రవాణాలో ఇది దేశానికే వెన్ను ముకగా నిలవనుందన్నారు. గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 35 వేల కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్‌ను నిర్మించామని వివరించారు. ఇది జర్మనీ దేశంలోని మొత్తం రైల్వే ట్రాక్‌తో సమానమని సోదాహరణగా చెప్పారు. ఒక్క ఏడాదిలోనే 5,300 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను భారతీయ రైల్వే నిర్మించిందని చెప్పారు.ఏడాదిలో 30 వేల వ్యాగిన్లు, 15వందల లోకోమోటివ్ లను భారతీయ రైల్వే తయారు చేస్తుందని పేర్కొన్నారు. ఇది ఉత్తర అమెరికా, యూరప్ తయారు చేస్తున్న రైల్వే వ్యాగిన్ల కంటే అధికమన్నారు. మరోవైపు భారతీయ రైల్వేలో పెట్టబడులు రూ. 2 వేల కోట్ల నుంచి రూ. 2.25 లక్షల కోట్లు ఏగబాకాయని చెప్పారు. అందులో రూ. 20 వేల కోట్లు.. పీపీపీ ద్వారా అదనంగా వచ్చాయని ఆయన వివరించారు. జపాన్ సహకారంతో బుల్లెట్ రైలు తయారు చేస్తున్నామన్నారు. ఇది 2026 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని తెలిపారు. 2027లో దీనిని ప్రారంభిస్తామన్నారు. ఇక ఏడాదిలో రైళ్లు పట్టాలు తప్పిన ఘటనలు 170 నుంచి 30కి తగ్గాయన్నారు. మొత్తంగా పరిశీలిస్తే.. రైలు ప్రమాదాలు 80 శాతం మేర తగ్గాయని వివరించారు. ట్రాకులు అప్ గ్రేడ్ చేయడం.. పాయింట్స్, సిగ్నలింగ్ వ్యవస్థలను ప్రతి రోజు సమీక్షించడం ద్వారా ఈ ప్రమాదాల నివారించడం సాధ్యమైందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు.

## మల్నాడు డ్రగ్ పార్టీ కేసులో దర్యాప్తు ముమ్మరం - 9 పబ్స్‌పై కేసులు నమోదు..నోటీసులు జారీ

**హైదరాబాద్,జూలై10:** మల్నాడు రెస్టారెంట్ డ్రగ్ పార్టీ కేసులో ఈగిల్ టీమ్ దర్యాప్తును ముమ్మరం చేసింది. 9 పబ్స్ పైన ఈగల్ కేసులు నమోదు చేసింది. ఇప్పటికే, పబ్బుల యజమానులకు నోటీసులు జారీ చేసింది. వచ్చే వారం తమ ఎదుట హాజరు కావాలని పబ్బు యజమానులకు నోటీసులు అందజేశారు. మల్నాడు రెస్టారెంట్ సూర్యతో ముగ్గురు పబ్ యజమానులతో సంబంధాలు ఉన్నట్లు- సమాచారం. మూడు పబ్స్ యజమాలతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లుగా ఈగల్ టీమ్ గుర్తించింది. అయితే, పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం

## 42శాతం బిసి రిజర్వేషన్ల అమలు

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం 19 కేబినెట్ సమావేశాలు జరిగాయని గుర్తు చేశారు. నేటి వరకు 23 శాఖలకు సంబంధించి 327అంశాలపై ఈ కేబినెట్లలలో చర్చ జరిగిందని వివరించారు. 321 అంశాలను కేబినెట్ ఆమోదించింద న్నారు. కేబినెట్ ఆమోదించిన అన్ని అంశాల అమలుపై ఈ రోజు సమావేశంలో చర్చించామని తెలిపారు. కేబినెట్ ఆమోదించిన 96 శాతం అంశాలు అమలులోకి వచ్చాయని వివరించారు. మళ్లీ జులై 25న కేబినెట్ సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రతి మూడు నెలకొకసారి కేబినెట్ నిర్ణయాలపై చర్చిస్తామ న్నారు. ఇక అమిత్, సెయింట్ మేరీ విద్యా సంస్థలను యూనివర్సిటీలుగా గుర్తిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. రాష్ట్రంలో గోశాలలకు కొత్త పాలసీ తీసుకు వస్తున్నట్లు- వివరించారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల భూ సేకరణ పూర్తి చేయాలని కూడా నిర్ణయించామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ అంశంలో న్యాయ సమస్యలపై చర్చించేందుకు రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను ఈ కేబినెట్ సమావేశానికి ఆహ్వానించా మన్నారు. ఆయనతో ఈ అంశంపై చర్చించామని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం.. మార్చిలోపు మరో లక్ష ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయ్యాలని నిర్ణయించామని చెప్పారు. దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశాం అని పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 17వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చేందుకు జాబ్ క్యాలెండర్ సిద్ధంగా ఉందన్నారు. మార్చిలోపు లక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే 60వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. గోశాల పాలసీపై చర్చ చేశామని చెప్పారు. ఎంకేపల్లి, యాదగిరిగుట్ట, వేములవాడలలో అత్యాధునిక గోశాలలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. 82 కోట్ల చేప పిల్లలను ఈసారి చెరువుల్లో పెంచడానికి రూ. 120 కోట్లు- విడుదల చేశామని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. గతంలో పదేళ్లపాటు- రిజర్వేషన్లు అమలయ్యేలా చేసిన చట్టానికి సవరణ చేయాలని కూడా ఈ కేబినెట్‌లో నిర్ణయించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ చట్టంలో సవరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్‌ను త్వరలో జారీ చేయాలని యోచిస్తోంది. ఇదే కారణంగా రాష్ట్ర అసెంబ్లీని ప్రోరోగ్ చేసినట్లు సమాచారం. అలాగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించే దిశగా ప్రభుత్వం ఆలోచనలో ఉంది. ఇకపై హైకోర్టు ఆదేశాల ప్రకారం, సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కేబినెట్‌లో ఈ అంశంపై కూడా కీలక చర్చ జరిగినట్లు తెలుస్తోంది. వర్షాకాలం ప్రారంభమై ఉన్న నేపథ్యంలో, భారీ వర్షాలు, వరదల పరిస్థితులను ఎదుర్కొనడంలో అవసరమైన ముందస్తు చర్యలు, సహాయ చర్యల అమలుపై కూడా ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. గత కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించడంతో పాటు-, ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాల పురోగతిపై కూడా మంత్రివర్గం సమీక్షించింది.

## అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే కీలకపాత్ర

(మొదటి పేజీ తరువాయి)

శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్ పరిపూర్ణాచారి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా కమిటీ- చైర్మన్, కో చైర్మన్ కమిటీ సభ్యులకు స్పీకర్, చైర్మన్, మంత్రి, సెక్రటరీలు పుషగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ- చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస రెడ్డి , కో చైర్మన్ పరిపూర్ణాచారి మరియు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన శాసనసభ, మండలి గౌరవం, ప్రాధాన్యతలను కాపాడుతూ మీడియా సలహా మండలి ద్వారా మీ వంతుగా సేవలను అందించడం మంచి అవకాశం అని చెప్పారు. సీనియర్ జర్నలిస్టులుగా మీరు ఎంతో అనుభవం ఉన్నవారని, ఉభయ సభలు సజావుగా జరగడానికి తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందించాలని కోరారు. మనందరం కలిసి శాసనసభ, శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగి, అర్థవంతమైన చర్చల జరిగే విదంగా చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని అందరి ఉద్యేశం అని వ్యాఖ్యానించారు. శాసనసభ సమావేశాల సమయంలోనే కాదు, ఇతర సమయాలలో కూడా శాసనసభ కు సంబంధించిన వార్తలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శాసనసభ ,శాసనమండలి సమావేశాలు సజావుగా నడవాలి అంటే మీడియా పాత్రనే కీలకమని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ- సభను హుందాగా నడవడానికి అన్ని విధాలుగా సహకారం అందించాలని, రానున్న రోజుల్లో శాసన సభ,శాసన మండలి ఒకే భవనంలోకి రాబోతున్నాయి కావున కొన్ని చేంజెస్ కూడా చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మీడియా కమిటీ- సభ్యులకు ఎలాంటి సహాయం కావాలన్న అన్ని వేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శాసనసభ, శాసన మండలి వ్యవహారాలలో మీడియాకు బాధ్యతను కల్పించడానికి, మరింత పాత్రను పోషించడానికే మీడియా అడ్వైజరీ కమిటీని నియమించినట్లు తెలిపారు. ఉభయ సభల నిర్వాహణలో అందరి సహకారాన్ని కోరారు. సమావేశాల సందర్భంగా మీడియా ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు, వసతులపై ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సమావేశాల సందర్భంగా జారీ చేసే పాస్ ల విషయంలో కమిటీ సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, మంచి వాతావరణంలో సమావేశాలు జరిగే విధంగా అందరం కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కమిటీ- చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సమావేశాల సందర్భంగా కవరేజ్ చేసే మీడియా ప్రతినిధులందరికి పాస్ లు అందే విధంగా సూచనలను అందిస్తామని స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధులకు అవసరమయ్యే సౌకర్యాలపై అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సూచనలను చేస్తామని తెలిపారు.

## బ్రిడ్జి దుర్ఘటనలో 15కు పెరిగిన మృతుల సంఖ్య

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు. 'బ్రిడ్జి కూలిన ఘటనలో మరణించిన వారి సంఖ్య 15కు పెరిగింది. ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారు. వారి కోసం సహాయక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయని తెలిపారు. 900 మీటర్ల పొడవున్న ఈ వంతెనలోని రెండు పిల్లర్ల మధ్య ఉన్న స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలి నీటిలో పడిపోయింది. దీంతో ఆ స్లాబ్ మీద ఉన్న రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు, ఓ ఆటోరిక్షా, మరో బైక్ నీటిలో పడిపోయినట్టు- పేర్కొన్నారు. అప్పుడే స్లాబ్ చివరివరకూ వచ్చిన ఓ పెద్ద ట్యాంకర్ ప్రమాదకరంగా వేలాడిందని, మరో వాహనం కూడా ఇలాగే నిలిచిపోయిందని తెలిపారు. సెంట్రల్ గుజరాత్, సౌరాష్ట్రను గంభీర వంతెన కలుపుతుంది. తాజా ఘటనతో ఇరు ప్రాంతాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.ఇదిలావుంటే వడోదరలో గంభీర బ్రిడ్జి కూలిపోయిన ఘటనపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తీవ్రంగా స్పందించారు. ఈ దుర్ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారన్న ప్రియాంక గాంధీ.. భారీ బ్రిడ్జి కూలడంపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాద ప్రాంతంలో రెండవ రోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ, అదే సమయంలో దర్యాప్తు కూడా జరగాలని ప్రియాంక గాంధీ అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా ఈ అంశంపై స్పందించారు. కేంద్రంలోని బిజెపి నాయకత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గుజరాత్ వంతెన కూలిపోవడం, అహ్మదాబాద్ విమాన ప్రమాదం వంటి ఇటీవలి విషాదాలు నాయకత్వ సంక్షోభం, అవినీతి, అసమర్థత ఫలితంగా జరిగాయని ఆరోపించారు.

# హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల గోల్‌మాల్

**/హైదరాబాద్,జూలై10:** హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల రూపాయలు గోల్‌మాల్ జరిగినట్లు సీఐడీ గుర్తించింది. ప్లేయర్స్ ఎంపికలో అవినీతి చేసినట్లు సీఐడీ విచారణలో వెల్లడైంది. హెచ్‌సీఏ సభ్యులు ప్లేయర్స్ తల్లి దండ్రులు నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. హెచ్‌సీఏలో చెక్ పవర్‌ను దుర్వినియోగం చేసినట్లు- తేలింది. బీసీసీఐ ద్వారా వచ్చిన నిధుల్లో గోల్‌మాల్ జరిగిందని సీఐడీ పేర్కొంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావును తెలంగాణ సీఐడీ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఐపీఎల్ 2025 సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో టికెట్ల వివాదం నేపథ్యంలో చేపట్టిన దర్యాప్తులో ఆర్థిక అక్రమాలు వెలుగుచూడటంతో.. జగన్‌మోహన్‌ని సీఐడీ అదుపులోకి తీసుకుంది. జగన్‌మోహన్‌తోపాటు- హెచ్‌సీఏ కోశాధికారి శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్, ప్రధాన కార్యదర్శి రాజేందర్




యాదవ్, ఆయన భార్య కవితలను సీఐడీ అరెస్ట్ చేసి విచారించింది. ఈ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎస్ఆర్‌హెచ్ నుంచి కాంప్లిమెంట్రీ- పాస్‌లను సైతం బ్లాక్‌లో అమ్ముకొని నిందితులు సొమ్ము చేసుకున్నారు. క్రీడాకారుల కోసం ఉపయోగించాల్సిన కాంప్లిమెంటరీ పాస్‌లలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని తేలింది. ఎస్ఆర్‌హెచ్‌పై జగన్మోహన్ రావు వేధింపుల వ్యవహారంలో యాజమాన్యం స్టేట్‌మెంట్‌ను సీఐడీ రికార్డ్ చేసింది. ఐపీఎల్ 2025 టికెట్ల కోసం జగన్‌మోహన్ రావు బ్లాక్‌మెయిల్‌కు పాల్పడినట్లు- ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎస్ఆర్‌హెచ్,హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం నెలకొనడంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేయాలని సీఐడీని ప్రభుత్వం ఆదేశించింది. ఎస్ఆర్‌హెచ్, టీ-సీఏ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సీఐడీ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసింది. ఆర్థిక అక్రమాలు, పత్రాల ఫోర్జరీ, బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులు, నిధుల మళ్లింపు విడుదల వంటి ప్రాథమిక ఆధారాలు సీఐడీ సేకరించింది. నివేదిక ఆధారంగా సీఐడీ కేసు నమోదు చేసి జగన్‌మోహన్ రావును అరెస్ట్ చేసింది.

## సిట్ విచారణకు సహకరించని ప్రభాకర్ రావు

- సుప్రీంలో పిటిషన్ వేయనున్న సిట్ అధికారులు

**/హైదరాబాద్,జూలై10:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, సిట్ అధికారి ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి చేరుకున్నారు. ఇప్పటివరకూ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఐదుసార్లు విచారించారు. ఐదుసార్లు సుమారు నలభై గంటలపాటు ప్రభాకర్‌రావును సిట్ విచారించింది. అయితే విచారణలో సమాధానాలు చెప్పకుండా ఎస్ఐబీ మాజీ చీఫ్ అధికారుల సహనాన్ని పరీక్షించారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు విచారణకు సహకరించకపోవడంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో ప్రభాకర్ రావుకు ఉన్న రిలీఫ్ రద్దు చేయాలంటూ పిటిషన్ దాఖలు చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి వెళ్లారు. గురువారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. పిటిషన్‌లో ప్రభాకర్ రావు మినహాయింపులు రద్దు చేయాలని కోరనున్నారు. ప్రభాకర్ రావును కస్టోడియల్ విచారణ చేస్తే కీలకమైన విషయాలు వెలుగు చూస్తాయని సిట్ అధికారులు భావిస్తున్నారు. మరోవైపు ప్రభాకర్ రావును ఆగస్టు ఐదు వరకు అరెస్టు చేయవద్దంటూ సుప్రీంకోర్టు ఇదివరకే ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఇప్పటివరకూ సిట్ అధికారులను ప్రభాకర్ రావు తప్పుదోవ పట్టించే విధంగానే సమాధానాలు చెబుతూ వచ్చారు. తనకేమీ సంబంధం లేదని, తన పైస్థాయి అధికారులు ఇచ్చిన ఆదేశాలనే అమలు చేశానని, వ్యక్తిగతంగా ఫోన్ ట్యాపింగ్ చేయమంటూ ఎవరికీ ఉత్తర్వులు ఇవ్వలేదంటూ చెప్పుకొచ్చారు. కానీ ఈ కేసులో అరెస్ట్ అయిన ఐదుగురు నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం.. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము ఇదంతా చేశామని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో



## స్కూలు బస్సులో మంటలు

- విద్యార్థులకు తప్పిన ముప్ప




**సంగారెడ్డి,జూలై10:** సంగారెడ్డి జిల్లాలో కిష్టారెడ్డిపేటలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సులో మంటలు చెలరేగాయి. ఔటర్ రింగ్ రోడ్డు కు సమీపంలో రెడ్లగడ్డలో విద్యార్థులను బస్సులోకి ఎక్కిస్తున్న క్రమంలో మంటలు అంటుకున్నాయి. వెంటనే విద్యార్థులను బస్సు డ్రైవర్, క్లీనర్ కిందకు దించేశారు. చూస్తుండగానే బస్సు మొత్తం మంటలు వ్యాపించాయి. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను

# ఇవాళ గాంధీభవన్‌లో క్రమశిక్షణ కమిటీ కీలక భేటీ



**హైదరాబాద్:** ఇవాళ గాంధీభవన్‌లో క్రమశిక్షణ కమిటీ కీలక సమావేశానికి ప్లాన్ చేసింది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ. భేటీలో ఏం జరుగబోతుందిఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారు..బెత్తం దెబ్బల సౌండ్ వినిపిస్తుందా అంతర్గత కుమ్ములాటలకు చెక్ పడుతుందా లేక పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఇలాగే వర్ధిల్లాలి అంటూ లైట్ తీసుకుంటుందా ఇలా అనేక క్వశ్చన్‌మార్కులతో ఉత్కంఠ రేపుతోంది టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సిట్టింగ్.నేతల మధ్య వివాదాలు, సమస్యలను సీరియస్‌గా తీసుకుంది కాంగ్రెస్ నాయకత్వం. సమస్యను నాన్చకుండా ఏదో ఒకటి తేల్చాలని భావిస్తోంది. వరంగల్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత కొండా మురళి వివాదంపై విచారణ చేపట్టిన కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ.. దీనిపై పార్టీ నాయకత్వానికి నివేదిక ఇవ్వనుంది. ఇవాళ జరిగే సమావేశంలో దీనిపై రిపోర్ట్‌ను ఫైనల్ చేయనుంది. ఇప్పటికే కొండా మురళితో పాటు వరంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతల వాదనలు విన్న కాంగ్రెస్ క్రమశిక్షణ.. ఈ వ్యవహారంలో ఏ రకమైన నివేదిక ఇవ్వనుందనే దానిపై పార్టీ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. పార్టీలో క్రమశిక్షణ చాలా ముఖ్యమని.. ఈ అంశంలో చాలా సీరియస్‌గా ఉండాలని ఏఐసీసీ చీఫ్ ఖర్గే ఇటీవల గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో నేతలకు స్పష్టం చేశారు.మరోవైపు కొండా మురళి తీరును తాము భరించే పరిస్థితుల్లో లేమని.. ఈ విషయంలో ఏదో ఒకటి తేల్చాలని వరంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు టీపీసీసీకి స్పష్టం చేశారు. జిల్లాలోని ఇతర నేతలంతా ఈ విషయంలో ఒక్క తాటిపై రావడంతో.. కొండా మురళి వ్యవహారంలో కాంగ్రెస్ నాయకత్వం ఏం చేయబోతోంది.. అంతకంటే ముందు క్రమశిక్షణ కమిటీ ఈ వివాదంపై ఎలాంటి నివేదిక ఇవ్వనుందనే అంశంపై జిల్లా కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.పార్టీలో చంద్రబాబు కోవర్టులున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ చేసిన కామెంట్లు కాక రేపాయి. నేనన్నది కాంట్రాక్టర్లని, మనోళ్లని కాదు అని సంజాయిషీ ఇచ్చుకున్నా పార్టీకైన డ్యామేజ్ కంట్రోల్ కాలేదు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో విజయారెడ్డి, దానం నాగేందర్ మధ్య ఆధిపత్య పోరు తారస్థాయికి చేరింది. మొన్నటి మీటింగ్‌లో బహిరంగంగా గొడవకు దిగేశారు కూడా. మరి.. డిసిప్లినరీ కమిటీ దీన్నెలా తీసుకోబోతోంది? మెదక్ జిల్లా పటాన్‌చెరులో పాత–కొత్త నేతల మధ్య తకరారు ముదిరి.. బజార్న పడింది. నీలం మధు, కాటా శ్రీను, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్.. మూడు వర్గాల మధ్య గ్యాప్ పెరిగింది. దీనికి ఫుల్‌స్టాప్ పడుతుందా..నేతల్ని పిలిచి మాట్లాడి సర్దిచెప్పి పంపుతారా లేక సస్పెన్షన్ లాంటి సీరియస్ యాక్షన్లుండబోతున్నాయా ఎటూ తేల్చలేక సమావేశం మళ్లీ వాయిదా పడుతుందా.. గాంధీభవన్‌లో ఇవాళ జరగబోయే మీటింగ్ సారాంశంపై కాంగ్రెస్ లోపలా వెలుపలా ఆసక్తికర చర్చయితే జరుగుతోంది.

# ఘనంగా ఉద్యమ నేత దిండిగాల రాజేందర్ జన్మదిన వేడుకలు



**ఇల్లెందు, జులై 10 :** బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు, పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తొలి గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి, మొక్కలు నాటారు. అలాగే ఇల్లెందు సుభాష్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పలకలు, బ్యాగులు పంపిణీ చేశారు. జగదాంబ సెంటర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమానికి ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. దిండిగాల రాజేందర్ ఇలాంటి ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనసారా కోరుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు కటకం పద్మావతి, సిలివేరి సత్యనారాయణ, వీరస్వామి, తోట లలిత శారద, సుజాత , ప్రవీణ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, టీబీజీకేఎస్ ఇల్లెందు ఏరియా ఉపాధ్యక్షుడు మహమ్మద్ జాఫర్ హుస్సేన్, బీఆర్ఎస్ నాయకులు అజ్మీర బావుసింగ్, దేవీలాల్, ఎలమందల వాసు, వీరస్వామి, సునీల్, ప్రవీణ్, గిన్నారపు రాజేశ్, జబ్బర్, ఘాజి, హరి ప్రసాద్, హరికృష్ణ, చాంద్ పాషా, అఖిల్, శివ, బజార్ సత్యనారాయణ, భూక్య సురేశ్, లలిత్ పాసి, రామ్‌లాల్ పాసి, లక్ష్మీనారాయణ, పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మి, సరిత, సమ్మక్క పాల్గొన్నారు.

# భారతదేశ చిత్రపటం నుంచి తెలంగాణ తొలగింపు

## బీజేపీ నేతలు క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్



**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షులు మాధవ్, ఏపీ మంత్రి లోకేశ్‌కు ఇచ్చిన భారత చిత్రపటంలో తెలంగాణ లేకపోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. భారతదేశ చిత్రపటం నుంచి తెలంగాణను తొలగించడంపై వెంటనే బీజేపీ నేతలు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.తెలంగాణ అస్తిత్వాన్ని భౌగోళిక గుర్తింపుని గుర్తించకపోవడం బిజెపి అధికారిక విధానమా..? అని ప్రధాని నరేంద్ర మోదీని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ఈ విషయంలో నరేంద్ర మోదీకి పలు ప్రశ్నలు సంధించారు కేటీఆర్. దశాబ్దాలపాటు తెలంగాణ సాంస్కృతిక గుర్తింపు కోసం, చరిత్రలో తమకు సరైన చోటు దక్కడం కోసం, ప్రత్యేక భౌగోళిక గుర్తింపు, ప్రత్యేక రాష్ట్రం కోసం ఎనలేని పోరాటాలు చేసింది తెలంగాణ గడ్డ అని కేటీఆర్ పేర్కొన్నారు. అయితే మీ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు మా సాంస్కృతిక గుర్తింపుని అస్తిత్వాన్ని ప్రశ్నార్థకం చేసేలా భారతదేశ చిత్రపటాన్ని ఉపయోగించారు. అయితే, మీ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు మాధవ్ బహుమతిగా ఇచ్చిన మ్యాపులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ని మాత్రమే చూపించడం దారుణం. తెలంగాణ రాష్ట్రం అస్తిత్వాన్ని లెక్కచేయకుండా చేసిన చర్య మమ్మల్ని తీవ్రంగా బాధించింది. ఇది పూర్తిగా అనుచితమైంది. భారతదేశ చిత్రపటం నుంచి మా చరిత్రనే తొలగిస్తే మేమెవరం? ఇది మీ పార్టీ అధికారిక అభిప్రా యమా? అని ప్రధానమంత్రి మోదీని కేటీఆర్ ప్రశ్నించారు. లేదా ఈ చర్య కేవలం ఒక పొరపాటా అనే విషయంపై మీరు వెంటనే ప్రధాని మోదీ స్పష్టత ఇవ్వాలి. ఇది తెలంగాణ ప్రజల త్యాగాలు, రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటాలను, బలిదానాలను అగౌరవ పరచడమే కాకుండా మా చరిత్రను నిర్లక్ష్యం చేసిన బిజెపి నేతలు క్షమాపణ చెప్పాలి. పొరపాటైతే, తెలంగాణ ప్రజలని అపహాస్యం చేసినందుకు మీ పార్టీ నాయక త్వం వెంటనే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి



**ఉట్నూర్:** బీఆర్ఎస్ ఖానాపూర్‌నియోజకవర్గ ఇన్‌చార్జి బుక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో శని వారం ఖానాపూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జాబ్‌మేళానునిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఉట్నూరు మండల మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంద్ర జైవంత్ రావు కోరారు. గురువారం ఉట్నూరు మండల కేంద్రంలోని ప్రెస్ భవన్ వద్ద జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం హామీని అమలు చేయడం లేదని ఆరోపించారు. తమ ప్రభుత్వ హాయంలో ఇచ్చిన నోటిఫికేషన్లు ఆధారంగానే ఉద్యోగాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఖానాపూర్ లో నిర్వహిస్తున్న జాబ్ మేళాలో 60 కంపెనీల ప్రతినిధులు హాజరు అవుతున్నారని వివరించారు.పదవ తరగతి నుంచి డిగ్రీ, బీటెక్ వరకు చదువుకున్న నిరుద్యోగులు ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భరత్ చౌహన్, ధరణి రాజేష్, ముజీబ్ ఖాన్, దూట మహేందర్, సిడాం సోనేరావు, సత్యం, దావుల రమేష్, సాజిద్, సూర్యకాంత్ యాదవ్, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో యువకుడు ఆత్మహత్యా యత్నం కేసు నమోదు



**వినాయక్ నగర్ :** నిజామాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో బాలాజీ అనే యువకుడు ఒంటిపై డిజిల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించిన ఘటన గురువారం చోటుచేసుకుంది. నగరంలోని కంటేశ్వర్ ఏరియాలో పానిపూరి బండి నిర్వహించే యువకుడు ఫుట్‌పాత్ పై నుంచి తన తోపుడు బండి తొలగిం చారని ఆరోపిస్తూ తన వెంట బాటిల్‌లో తెచ్చుకున్న డిజిల్ ను ఒంటి పై పోసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. ఇటీవల కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా కంటేశ్వర్ ఏరియాలో ఉన్న తోపుడు బండ్లను ట్రాఫిక్ పోలీసులు రోడ్డుపై నుంచి తొలగించారు. కేంద్ర మంత్రి పర్యటన ముగిసి వారం, పదిరోజులు కావస్తున్నా తనకు అనుమతివ్వడం లేదంటూ బాలాజీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించాడు. అనంతరం తన వెంట బాటిల్లో తెచ్చుకున్న డిజిల్ ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకునే యత్నించాడు. అక్కడే ఉన్న ట్రాఫిక్ పోలీసులు యువకుడిని పట్టుకొని నియంత్రించారు. ఇదంతా ఉద్దేశపూర్వ కంగాన్ని చేశారని ఫుట్‌పాత్ పై ఉన్న తోపుడు బండ్లను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తొలగించామని వెల్లడించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆత్మహత్యకు యత్నించిన యువకుడిని అదుపులోకి తీసుకొని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించామని, స్టేషన్ ఆవరణలో న్యూసెన్స్ చేసిన యువకు డిపై కేసు నమోదు చేశామని సీఐ వివరించారు.అయితే బాధి తుడి వెంట వచ్చిన మరో ముగ్గురు యువకులు ఈ తతంగాన్ని సెల్‌ఫోన్ లో వీడియో రికార్డు చేశారని వారిపై కూడా విచారణ నిర్వహిస్తున్నామని చెఊప్పారు. రెచ్చగొట్టే ఘటనలకు పాల్పడిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి : ఏపీఎం సైదులు

**కట్టంగూర్, జులై 10 :** కట్టంగూర్ మండలం లోని ఈదులూరు గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వం మహిళలకు అందించే పథకాల ను వివరి ంచారు. ఏపీఎం సైదులు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ ఫథకాల ను మహిళా సంఘాలు సద్వినియో గం చేసుకోవాల న్నారు. సంఘాల్లో లేని మహిళలను కొత్తగా సంఘాల్లో చేర్పించాలన్నారు. 60 సంవత్సరాలు పైబడిన మహిళలకు ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమ ంలో సీసీలు కాడింగ్ శంకర్, సంఘబంధం కార్యదర్శి ఎస్కే.రజియాబేగం, మాజీ అధ్యక్షురాలు యామిని, వీఓఏలు మిర్యాల చంద్రకళ, పోలగొని అనిత, గ్రామ సంఘాలు పాల్గొన్నారు.

# పర్యవేక్షణ పట్టని అధికారులు పారిశుధ్యం అస్తవ్యస్తం

**నల్లగొండ జిల్లా జులై 10 :** నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలో పారిశుధ్య నిర్వహణను అధికారులు పట్టించుకో వడం లేదు. సర్పంచుల పదవీ కాలం పూర్తవడంతో ప్రత్యేకాధికారులను నియమించిన విషయం తెలిసిందే. పంచాయతీల్లో ఎక్కడ చూసినా పారిశుధ్య నిర్వహణపై అడుగడుగునా నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. మండల ప్రత్యేకాధి కారి, సంబంధిత అధికారులు నామమా త్రపు సమీక్షలు నిర్వహించి మమ అనిపిస్తుండడంతో గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. మండలంలోని 29 గ్రామ పంచాయతీల్లో మురుగు కాల్వలు శు భ్రపరిచే పరిస్థితి లేక డ్రైనేజీల్లో మురుగు పేరుకుపోయింది.

# విచారణకు సహకరించని ప్రభాకర్ బెయిల్ రద్దు కోరుతూ సుప్రీంకు సిట్



**హైదరాబాద్, :** తెలంగాణలో తీవ్ర సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడు మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావును కస్టడీకిఇవ్వాలని సుప్రీంకోర్టును సిట్ ఆశ్రయించనుంది. ఈ మేరకు సిట్ అధికారులు ఢిల్లీ చేరుకున్నారు. ప్రభాకర్ రావుకు ఉన్న రిలీఫ్ రద్దు చేయాలని పిటీషన్ వేయనుంది.విచారణకు సహకరించని ప్రభాకర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు విచారణకు సహకరించడం లేదని సిట్ సుప్రీంకోర్టుకు తెలపనుంది. అందుకే కస్టడీ కి ఇవ్వాలని సుప్రీంకోర్టులో పిటీషన్ వేయనున్నారు. ప్రభాకర్ రావును అమెరికా నుంచి తెప్పించడానికి ఎన్నో అవస్థలు పడిన సంగతి విదితమే. ప్రభాకర్ రావును కస్టడీకి తీసుకుని విచారిస్తే.. మరిన్ని అంశాలు వెలుగులోకి వస్తాయని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఈ మేరకు సుప్రీం కోర్టును ఆశ్రయించేందుకు డీసీపీ, ఏసీపీలు ఢిల్లీకి వెళ్లారు. మరీ సుప్రీం కోర్టులో సిట్ అధికారులకు ఊరట దక్కుతుందా లేదా అనే విషయం తెలియాలంటే వేచి చూడాల్సిందే.మరోసారి విచారణకు హాజరైన ప్రభాకరరావు ..ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు నేడు మరోసారి ఆయన సిట్ విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సిట్ కార్యాలయంలో ఆయనను విచారిస్తున్నారు అధికారులు.ఇప్పటికే సిట్ అధికారులు నిందితులు, సాక్షుల నుంచి వాంగ్మూలాలను నమోదు చేసిన నేపథ్యంలో.. వాటిని ఆధారంగా చేసుకుని ప్రభాకర్ రావును మరింత లోతుగా ప్రశ్నించనున్నట్టు సమాచారం. ఈ కేసులో ట్యాపింగ్‌కు గురైన ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి నేడు సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చారు. ఆయన ఇచ్చే స్టేట్‌మెంట్ ఆధారంగా కూడా ప్రభాకర్ రావుపై మరిన్ని ప్రశ్నలు సంధించే అవకాశం ఉంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిజానిజాలపై స్పష్టత రాబట్టేందుకు సిట్ అడుగులు వేగంగా సాగుతోంది. కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, అధికారులు ప్రతి అంశాన్ని క్షున్నంగా పరిశీలిస్తున్నారు.

# తమ రాజకీయ గురువర్యులు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీని మర్యాద పూర్వకంగా కలిసిన నారగోని దంపతులు



**వరంగల్ ప్రతినిధి జులై 10 (పీపుల్స్ న్యూస్):** గురుబ్రహ్మ.. గురు విష్ణు..గురుదేవో మహేశ్వరహ.. గురు సాక్షాత్.. పరబ్రహ్మ..తస్మై శ్రీ గురవే నమః గురువులను దేవుడితో సమానంగా చూసే గొప్ప సంస్కృతి మన భారతీయుది. ఈ సందర్భంగా గురువారం గురు పూర్ణిమ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా కాంగ్రెస్ వరంగల్ సిటీ అధ్యక్షురాలు నారగోని స్వప్న–మురళీ గౌడ్ దంపతులు తమ రాజకీయ, జీవిత పాఠాలు నేర్పిన గురువర్యులు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీని హన్మకొండ లోని రామ్ నగర్ లో గల ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి..ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ తమ దంపతులిద్దరికి రాజకీయంగా చేదోడు..వాదోడుగా ఉంటూ..కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ..తమ కుటుంబం ఈరోజు వరకు సంతోషంగా ఉందంటే..దానికి కారణం మా రాజకీయ గురువర్యులు కొండా మురళీనేనని అన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో కొండా మురళీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ పరమేశ్వరున్ని వేడుకుంటున్నట్లు తెలిపారు.

# మల్నాడు కిచెన్ డ్రగ్స్ కేసు విచారణలో విస్తుపోయే నిజాలు



**హైదరాబాద్, జులై 10:** మల్నాడు కిచెన్ డ్రగ్స్ కేసులో మరికొన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. కొరియర్ల ద్వారా డ్రగ్స్‌ను మల్నాడు కిచెన్‌కు వచ్చినట్లు ఈగల్ టీమ్ విచారణలో బయటపడింది. మల్నాడు కిచెన్ యజమాని సూర్య అంతర్జాతీయ డ్రగ్స్ రాకెట్ నడుపుతున్నట్లు ఈగల్ టీమ్ గుర్తించారు. మల్నాడు కిచెన్ నుంచి డ్రగ్స్‌ను ఆర్డర్ల వారీగా సప్లై చేసినట్లు ఆధారాలు సేకరించింది టీమ్. రెస్టారెంట్‌తో పాటు హైదరాబాద్‌లో 20 పబ్బులకు ఇప్పటి వరకు డ్రగ్స్ సప్లై అయినట్లు ఈగల్ టీం విచారణలో వెల్లడైంది. అలాగే ప్రముఖులకు కూడా డ్రగ్స్‌ను డోర్ డెలివరీ చేసినట్లు గుర్తించారు. గోవాలో నైజీరియన్ దేశస్థుడు నిక్ నుంచి కొకైన్, ఎమ్‌డీఎమ్ఏను కొనుగోలు చేశారని.. డ్రగ్స్ కోసం హాస్పిటల్ ట్రీట్మెంట్ పేరుతో 1.8 లక్షలు నగదు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు గుర్తించారు. శ్రీ మారుతి కొరియర్ పేరుతో డ్రగ్స్ ప్యాకెట్లు సరఫరా అయినట్లు తెలుస్తోంది. గర్ల్స్ చెప్పుల హీల్ నుంచి కొకైన్, ఎక్స్‌టసీ పిల్స్, ఓజీ కుష్ ఆయిల్‌ను ఈగల్ టీమ్ స్వాధీనం చేసుకుంది. హైదరాబాద్‌లో 15 మంది డాక్టర్లకు కొరియర్ల ద్వారా డ్రగ్స్‌ను సూర్య అందజేసినట్లు ఈగల్ టీమ్ విచారణలో తేలింది. మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్యతో ముగ్గురు పబ్ యజమాలతో సంబంధాలు ఉన్నట్లు విచారణలో బయటపడింది. మూడు పబ్‌ల యజమాలతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లుగా ఈగల్ టీమ్ గుర్తించింది. ఈ క్రమంలో పబ్ యజమానులకు ఈగల్ టీమ్ నోటీసులు ఇవ్వాలని నిర్ణయించింది. వచ్చే వారం తమ ఎదుట హాజరుకావాలని పబ్బు యజమానులకు నోటీసులు ఇవ్వనుంది.పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం యాజమాన్యాలు ప్రత్యేక ఏర్పాటు చేశాయి. ఫామ్ పబ్, బర్డ్ బాక్స్ పబ్ , బ్లాక్ 22 పబ్, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్ పార్టీలు జరిగినట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. ఈ క్రమంలో వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే పబ్ యజమానులపైన పోలీసులు కేసు నమోదు చేశారు. క్వాక్ పబ్ ఓనర్ రాజా శేఖర, కోరా పబ్ యజమాని పృథ్వీ వీరమాచినేని, బ్రాడ్ వే పబ్ ఓనర్ రోహిత్ మాదిశెట్టిపై కేసు నమోదు అయ్యింది. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లు విచారణలో సూర్య పేర్కొన్నారు. దీంతో వీరిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## కిష్టారెడ్డిపేటలో స్కూల్ బస్సులో చెలరేగిన మంటలు



**పటాన్‌చెరు, జూలై 10:** అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో పెను ప్రమాదం తప్పింది. విధ్యార్థులతో వెళ్తున్న స్కూల్ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అయితే డ్రైవర్, సహాయకుడు అప్రమత్తమవడంతో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరుగలేదు. గురువారం ఉదయం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన బస్సులోకి కిష్టారెడ్డిపేట వద్ద విద్యార్థులు ఎక్కుతున్నారు. ఈ క్రమంలో బస్సులో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. గమనించిన డ్రైవర్ పిల్లలను వెంటనే బయటకు దింపేశారు. మంటలు వ్యాపించడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి



**చర్లపల్లి, జూలై 10 :** పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఈసీఐఎల్ చౌరస్తాలోని అక్సికేర్ వైద్యశాలలో అనారోగ్య ంతో చికిత్స పొందుతున్న రాబిన్‌సన్‌ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించి ఆయనకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానలో సౌకర్యాలు కల్పించామని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వైద్యులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లుకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి



**మేడ్చల్:** నూతనకల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని కూకట్ పల్లిలో కల్తీ కల్లుకు పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని గీత పనివారాల సంఘం సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నూతనకల్ మండల కేంద్రంలో గీత పనివారల సంఘం నూతన మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్తీ కల్లు తాగి ఆరుగురు చనిపోగా మరికొంత మంది అస్వస్థకు గురికావడం బాధాకరమన్నారు. కల్లును కల్తీ చేయడం వల్ల ఈ దుర్ఘటన జరిగిందని తెలిపారు.కల్తీ కల్లుకి పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబాలకు నష్ట పరిహారం ఇప్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నూతనకల్ సొసైటీ అధ్యక్షుడు బూడిది సైదులు గౌడ్, ముగుళ్ల వెంకన్న గౌడ్, బండపల్లి శ్రీను గౌడ్, మారగోని వెంకన్న గౌడ్, మొగుల వెంకన్న గౌడ్, బూడిద రవి, ముత్యం మల్సురు, మద్దెల సురేందర్, బండపల్లి శ్రీరాములు పాల్గొన్నారు.

## గురుపూర్ణిమ సందర్భంగా జగద్గురు బాలక్ దేవాచార్యకు హారతి ఇచ్చిన ముస్లిం మహిళలు



**లక్నో:** గురుపూర్ణిమ వేడుకలో ముస్లింలు కూడా పాల్గొన్నారు. బురఖా ధరించిన ముస్లిం మహిళలు జగద్గురు బాలక్ దేవాచార్య మహారాజ్‌కు హిందూ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. ఆయనకు తిలకం అద్దడంతోపాటు హారతి ఇచ్చారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో ఈ సంఘటన జరిగింది. గురువారం గురుపూర్ణిమ సందర్భంగా రామనంది శాఖకు చెందిన పురాతన పాతాళపురి మఠాధిపతి జగద్గురు బాలక్ దేవాచార్య మహారాజ్‌కు హిందువులతోపాటు ముస్లింలు స్వాగతం పలికారు. రాముడి పేరున్న వస్త్రం కప్పి సత్కరించారు. బురఖా ధరించిన ముస్లిం మహిళలు ఆయనకు తిలకం అద్దడంతోపాటు హారతి ఇచ్చారు. ఆయన ఆశీస్సులు పొందారు. సాంస్కృతిక, మత సామరస్యాన్ని చాటారు.కాగా, గురుపూర్ణిమ సందర్భంగా జగద్గురు బాలక్ దేవాచార్య మహారాజ్ భక్తులకు సందేశం ఇచ్చారు. నిజమైన శిష్యరికం సారాంశం సమాజానికి సేవ చేయడం, దేశం కోసం జీవించడం, ఐక్యతను నిలబెట్టడంలో ఉందని అన్నారు. రాముని మార్గం కరుణ, శాంతిని పెంపొందించే సాంస్కృతిక పునరుజ్జీవనమని తెలిపారు. 'భారతదేశంలోని ప్రతి వ్యక్తి , డీఎన్ఏ, పూర్వీకులు, సంస్కృతి ద్వారా ఐక్యంగా ఉన్నారు. ఎలాంటి విభజనలు లేవు. రామపంత్ (రాముని మార్గానికి) అందరికీ స్వాగతం' అని అన్నారు.మరోవైపు తమ జీవితాన్ని దేశానికి అంకితం చేస్తామని వందలాది మంది ముస్లింలు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. కాగా, జగద్గురు బాలక్ దేవాచార్య మహారాజ్‌కు ముస్లిం మహిళలు హారతి ఇచ్చిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## ఎరువుల వ్యాపారుల దోపిడీని అరికట్టాలి : బుడిగె సైదులు



**నకిరేకల్, జులై 10 :** కాంప్లెక్స్ ఎరువులు కొంటేనే యూరియా ఇస్తామని వ్యాపారస్తులు రైతులను ఇబ్బందులు పెడుతున్నారని, అధిక ధరలకు, దోపిడీకి పాల్పడుతున్న వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ నకిరేకల్ మండలాధ్యక్షుడు బుడిగె సైదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నకిరేకల్ వ్యవసాయ అధికారి ఎండీ జానిమియాకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా 60 శాతం, ఎరువు డీలర్ల ద్వారా 40 శాతం ఎరువుల విక్రయాలు జరిగేలా, ప్రతి మండల కేంద్రాల్లో అన్ని రకాల ఎరువులు, బఫర్ స్టాక్ ఉంచాలని, రవాణా ఛార్జీలు రైతులపై పడకుండా మార్క్‌ఫెడ్ వారే భరించాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో మండల మాజీ అధ్యక్షుడు యానాల శ్రీనివాస్‌రెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల సాయన్న, జిల్లా నాయకులు డాకయ్య, కొండేటి శ్రీను, తాటికొండ రామ్మూర్తి, జిల్లా కౌన్సిల్ మెంబర్ చెనగాని రాములు, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, రాచకొండ పెద్దులు ఉన్నారు.

# గోదావరిలో పెరుగుతున్న వరద ప్రవాహం



**భద్రాచలం :** భద్రాచలంలో గోదావరి వరద క్రమ క్రమంగా పెరుగుతోంది. మంగళవారం రాత్రి 20 అడుగులు ఉండగా బుధవారం సాయంత్రం 6 గంటలకు 24 అడుగులను నీటి మట్టం దాటింది. ఎగువ ప్రాంతాలలో కురిసిన వర్షాల కారణంగా వాగులు పొంగడంతో గోదావరి నదికి వరద చేరుతోంది. భద్రాచలంలోని స్నానఘట్టాల కింది వైపు మునగడంతో పూజా సామగ్రిని విక్రయించే చిరు వ్యాపారులు తమ దుకాణాలను కరకట్టపైకి చేరవేశారు.శ్రీ సితారామ చంద్రస్వామి ఆలయానికి వచ్చిన భక్తులు పుణ్యస్నానాలను ఆచరించారు. ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ముందస్తు హెచ్చరిక బోర్డులను అధికారులు ఏర్పాటు చేశారు. గజ ఈతగాళ్ల బృందాన్ని నది వద్ద ఉంచారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకోవడానికి వీలుగా లాంచీలు, పడవలను సిద్ధం చేశారు.నాగర్జున సాగర్‌కు కొనసాగుతున్న వరద : ఎగువ ప్రాంతం నుంచి వరద కొనసాగుతుండడంతో సాగర్ జలాశయ నీటిమట్టం కూడా పెరుగుతోంది. బుధవారం రాత్రి 9 గంటలకు శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 1,16,757 క్యూసెక్కుల వరదనీరు విడుదల కాగా ప్రాజెక్టు నీటిమట్టం 535.10 అడుగులకు చేరింది. సాగర్ నుంచి ఎడమ కాల్వ ద్వారా 3,146 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,500 క్యూసెక్కులు మొత్తం 4,646 క్యూసెక్కుల నీటిని అధికారులు కిందికి విడుదల చేస్తున్నారు. నీటిమట్టం క్రమంగా పెరుగుతూ ప్రధాన ఆనకట్ట ఎడమ వైపు ఉన్న మట్టి కట్టను నీళ్లు తాకాయి.శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి 3,146 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 1,500 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తుండగా శ్రీశైలం ప్రధాన ఆనకట్ట నుంచి నుంచి లక్షా 16 వేల 757 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.10 అడుగులకు చేరి ప్రాజెక్టు నిడుకుండను తలపిస్తూ జలకళను నీటిమట్టం క్రమంగా పెరుగుతూ ప్రధాన ఆనకట్ట ఎడమ వైపు ఉన్న మట్టి కట్టను నీళు తాకాయిసంతరించుకుంది.కాళేశ్వరం త్రివేణి సంగమం : గోదావరి నదిపై కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద వరద ప్రవాహంతో నీటి మట్టం పెరుగుతోంది. ఎగువనున్న మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు అక్కడి నుంచి తరలివస్తున్న వరద ప్రవాహంతో కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద అద్భుతమైన జలకళ ఉట్టిపడుతోంది. గోదావరి, ప్రాణహిత నదులు కలిసి పరవళ్లు తొక్కుతున్నాయి. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద 6.9 మీటర్ల ఎత్తు మేర వరద ప్రవాహిస్తుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజికి వరద ప్రవాహం పెరిగింది. మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాక్?లో పియర్స్ కుంగినప్పటి నుంచి పూర్తి స్థాయిలో గేట్లను ఎత్తే ఉంచుతున్నారు. దీంతో వచ్చిన నీరు వచ్చినట్లుగా కిందకు వెళుతోంది. అంటే 85 గేట్లు ఎత్తి దాదాపుగా లక్షా 11 వేల 600 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.అన్నదాతలు వర్షాల కోసం ఆకాశం వైపు చూస్తున్నారు. జూన్? నెలలో విస్తారంగా కురవాల్సిన వర్షాలు ఈ సంవత్సరం మేలోనే కురిశాయి. జూన్?లో లోటు వర్షపాతమే నమోదైంది. దీంతో రైతన్నల ఆశలు అన్ని జులై నెల మీదనే పెట్టుకున్నారు. వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటున్నారు.

# అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడని తల్లితో కలిసి తండ్రిని చంపిన కూతురు



**హైదరాబాద్:** అక్రమ సంబంధానికిఅడ్డొస్తున్నడాని తల్లితో కలిసి తండ్రిని చంపేసింది కూతురు. అనంతరం చెరువులో పడేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వడ్లూరి లింగం (45), శారద దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. లింగం పాతబస్తీలోని ఓ అపార్టుమెంట్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తుండగా, శారద జీహెచ్‌ఎంసీలో స్వీపర్‌గా పనిచేస్తున్నది. పెద్ద కూతురు మనీషాకు వివాహం చేశారు. అయితే ఆమె తన భర్త స్నేహితుడు మహ్మద్ జావీద్‌తో ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసింది. విషయం తెలుసుకున్న భర్త ఆమెను వదిలేశాడు. దీంతో అప్పటి నుంచి ప్రియుడితో కలిసి మౌలాలీలో ఉంటున్నది. అయితే వీరి అక్రమసంబంధాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన తండ్రి.. పలుమార్లు కూతురిని మందలించాడు. ఇదే విషయాన్ని తన తల్లి శారద దృష్టికి తీసుకెళ్లింది.దీంతో అతని అడ్డు తొలగించుకుంటే వారి జీవితం సాఫీగా సాగుతుందని భావించిన తల్లీకూతుళ్లు.. జావీద్‌తో కలిసి లింగంను హత్య చేసేందుకు ప్లాన్ చేశారు. పథకం ప్రకారం జూలై 5న తండ్రి తాగే కల్లులో నిద్రమాత్రలు కలిపారు. దానిని తాగిన లింగం నిద్రలోకి జారుకున్నారు. అనంతరం ముగ్గురూ కలిసి అతని ముఖంపై మెత్త ఉంచి ఊపిరాడకుండా చేశారు. అయితే మరణించకపోవడంతో ఛాతీపై బలంగా పిడిగుద్దులు బలంగా గుద్ది, తాడుతో మెడకు ఉరి బిగించి హత్య చేశారు. చనిపోయాడని నిర్ధరించుకున్న తర్వాత ముగ్గురూ కలిసి సెకండ్ షో సినిమాకు వెళ్లారు.అర్ధరాత్రి ఇంటికి తిరిగివచ్చి ఓ క్యాబ్ మాట్లాడుకుని మృతదేహాన్ని తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. అయితే క్యాబ్ డ్రైవర్ కు అనుమానం రావడంతో కల్లు తాగి మత్తులో ఉన్నాడని అతనికి చెప్పి నమ్మించారు. కారులో ఎదులాబాద్ తీసుకెళ్లి అక్కడి చెరువులో మృతదేహాన్ని పడేశారు. జూలై 7న చెరువులో మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఇందులో భాగంగా సీసీ కెమెరాల ఫుటేజీలు పరిశీలించగా క్యాబ్‌లో మృతదేహాన్ని తరలించినట్లు గుర్తించారు. అనంతరం క్యాబ్ డ్రైవర్‌ను విచారించగా.. అతడు చెప్పిన వివరాల ప్రకారం హత్య జరిగిన తీరు, ప్రణాళికను ఛేధించారు. చివరికి సాక్ష్యాలు చూపించగా ముగ్గురూ నేరాన్ని ఒప్పుకున్నారు. దీంతో తల్లీకూతుళ్లు, ప్రియుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షం కుప్పకూలిన ఇళ్లు




**నార్నూర్ :** ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, గాదిగూడ ఉమ్మడి మండలంలో గురువారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు, వంకలు లోతట్ట ప్రాంతాలు జలమయమయ్యాయి.నార్నూరు మండలంలోని బారిక్ రావు గూడ, ధన్ను గూడ, గాదిగూడ మండలంలోని మారుతి గూడ , కూనికాసా గ్రామాల సమీపంలోని వాగులు వరద నీటితో ఉప్పొంగాయి.దీంతో గ్రామ గిరిజనుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వరద నీరు తగ్గేవరకు నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది.బారికరావు గూడలో గిరిజనులు సాహసంతో వాగు దాటే ప్రయత్నాలు చేశారు. గాదిగూడ మండలంలోని ఖడ్కి, లోకారి, దాబా, అర్జుని ప్రధాన రహదారిపై లో లెవెల్ కల్వర్టులపై వరద నీరు ప్రవహించడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.కుప్పకూలిన ఇళ్లు..గాదిగూడ మండల కేంద్రానికి చెందిన భీంరావ్ ఇల్లు ఒక్కసారిగా కుప్ప కూలింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం%ౌ% ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం పడడంతో ఒక్కసారిగా ఇల్లు కుప్పకూలిందని తెలిపారు. వర్షపు నీరుతో తినుబండరాలు, నిత్యవసర సరుకులు తడిచిపోయా యన్నారు. ఒక్కసారిగా కుటుంబ సభ్యులు బయటికి వెళ్లడంతో పెను ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు స్పందించి విచారణ చేపట్టి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బాధితుడు కోరారు.

# యూనివర్సిటీ భూములను కాపాడుకుందాం




**హనుమకొండ జులై 10:** అన్యాక్రాంతమవుతున్న కాకతీయ యూనివర్సిటీ భూములను కాపాడుదాం.. భవిష్యత్ తరాలకు అందిద్దామని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. గతనెల 17న యూనివర్సిటీ పాలకమండలి యూనివర్సిటీ భూముల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాలకమండలి ఆమోదం తెలిపిన నిర్ణయాన్ని వెంటనే తీసుకోవాలని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు.ఓ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన భారత్ బచావో రాష్ట్ర నాయకులు, విశ్రాంత అధ్యాపకులు వెంగల్‌రెడ్డి, ఓంబ్రహ్మంలు మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం వివిధ అవసరాల దృష్ట్యా కొంత భూమిని తీసుకున్నదని, కబ్జాకోరలు కొంత భూమిని ఆక్రమించారని ఇప్పుడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం 20 నుంచి 30 ఎకరాల వరకు భూములు తీసుకోవడం వలన యూనివర్సిటీ భవిష్యత్తు అవసరాలకు భూముల కొరత ఏర్పడుతుందన్నారు.యూనివర్సిటీ భూములను ఇతరత్రా అవసరాలకు వినియోగించకుండా భవిష్యత్తు యూనివర్సిటీ అవసరాల కోసం కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని యూనివర్సిటీ అధికారులు ఈ విషయమై దృష్టి సారించి అన్యాక్రతమవుతున్న భూముల చుట్టూ ప్రహరీగోడ నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల బాధ్యులు పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, డీఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, స్వేరో స్టూడెంట్స్?? యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు శివకుమార్, బీఆర్ఎస్వీ యూనివర్సిటీ నాయకులు పస్తం అనిల్‌కుమార్, డిఎస్ఏ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు సాయి, జశ్వంత్, శేఖర్, సురేష్, నరేష్‌తో పాటు యూనివర్సిటీ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నగరంలో 90శాతం కల్తీ కల్లే విక్రయం



**హైదరాబాద్:** రాష్ట్రంలో ఒకప్పుడు ఈత, తాటి చెట్లు విపరీతంగా ఉండేవి. 50 ఏళ్ల నుంచి వ్యవసాయం, రహదారుల విస్తరణ, పట్టణాల పెరుగుదలతో చాలాచోట్ల చెట్లను కొట్టేశారు. గతంలో హైదరాబాద్ నగర పరిసరాలలో విరివిగా కనిపించే ఈత, తాటి చెట్లు ఉండగా, ప్రస్తుతం నగరానికి 50 కిలోమీటర్ల లోపు అవి కనిపించడకుం డా పోయాయి. పట్టణాలకు 50 కి.మీ. లోపు తగినన్ని ఈత, తాటి చెట్లు లేకపోతే కల్లు దుకాణాలను మూసివేయాలి.మొదటి నుంచీ కల్లుకు గిరాకీ ఉండడంతో సహజ సిద్ధంగా చెట్ల నుంచి తీసే కల్లు స్థానంలో మత్తు రావడానికి ప్రమాదకరమైన క్లోరల్ హైడ్రేట్, డైజోపామ్, అల్ప్రాజోలమ్ వంటివి కలిపి కల్లును విక్రయిస్తుండడంతో ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడింది. అం దుకు తాజా సంఘటనే నిదర్శం. కూకట్‌పల్లి చుట్టుపక్కల ఉన్న కల్లు దుకాణాల్లో రెండు మూడు రోజుల క్రితం కల్లు తాగిన వారిలో నలుగురు మృతి చెందగా.. 31 మందికి పైగా అస్వస్థతతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.కల్తీ కల్లు విక్రయంలో ఎక్సైజ్ శాఖ తీసుకున్న చర్యలు శూన్యమని పలువురు సామాజికవేత్తలు ఆరోపిస్తున్నారు. మందు కల్లుతో అనారోగ్య సమస్యలు రావడంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నగరంలో ఆ కల్లును తయారుచేసి విక్రయించే దుకాణాలను మూసివేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత గీత కార్మికులకు ఉపాధి పేరుతో నగరంలో ఆయా దుకాణాలను ప్రభుత్వం తెరిపించడంతో విక్రయాలు చేపట్టారు. ఎలాంటి కల్లును విక్రయించాలన్న దానిపై ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంతో 90 శాతం మందులతో తయారు చేసిన కల్లునే విక్రయిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.నిబంధనలు బేఖాతర నగరంలో నిర్వహిస్తున్న కల్లు దుకాణాల సొసైటీలు ఈత చెట్ల నుంచి తీసిన కల్లునే విక్రయించాలన్న నిబంధన ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. మందులతో తయారు చేసిన కల్లును కాంపౌండ్‌లలో విక్రయిస్తుండడం తో ఆ కల్లు తాగిన వారు అస్వస్థతకు గురవుతున్నారు. ఈ విషయం ఎక్సైజ్ శాఖకు తెలిసినా పట్టించుకోవడం లేదు. ఈత చెట్లు లేని చోట వందలాది సంఖ్యలో కల్లు దుకాణాలకు ప్రభుత్వం ఎలా అనుమతిస్తుందని పలువురు ప్రశ్నిస్తున్నారు.నిషా కోసమే..నగరానికి ఉపాధి నిమిత్తం వలస వచ్చిన వారిలో మెజారిటీ ప్రజలు నిషా కోసం కల్లు తాగుతున్నారు. గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే నగరంలో విక్రయించే కల్లులో మత్తు తీవ్రత ఎక్కువగా ఉండడంతో కల్లు తాగే వారితో దుకాణాలు రద్దీగా ఉంటున్నాయి. కూకట్‌పల్లి, మూసాపేట లాంటి ప్రాంతంలో ఉన్న కల్లు దుకాణాలకు రోజూ 150-200 మంది కల్లు తాగేందుకు వస్తున్నట్లు అక్కడి దుకాణాల నిర్వహకులు పేర్కొంటున్నారు. నగరంలో ఉన్న కల్లు దుకాణాలన్నీ పేద, మధ్య తరగతి, కూలీలు ఎక్కువగా నివసిస్తున్న ప్రాంతాల్లోనే ఉన్నాయి.

# మొన్న 90 డిగ్రీలు, పాములా మెలికలు తిరిగిన బ్రిడ్జ్

**మధ్యప్రదేశ్ :** బీజేపీ పాలిత మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో నిర్మించిన 90 డిగ్రీల రైల్వే ఓవర్ బ్రిడ్జ్ , పాములా మెలికలు తిరిగిన వంతెన ఇటీవలే దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసి విషయం తెలిసిందే. తాజాగా ఇండోర్ ఆకారంలో ఉన్న మరో వంతెన వెలుగులోకి వచ్చింది.పోలో గ్రౌండ్ సమీపంలో పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ –ఆకారంలో రైల్వే ఓవర్ బ్రిడ్జిను నిర్మిస్తోంది. లక్ష్మీబాయి నగర్‌ను భగీరత్‌పుర,-4 ద్వారా పోలో గ్రౌండ్‌కు అనుసంధానంగా ఈ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నారు. ఈ వంతెనలో రెండు చోట్ల 90 డిగ్రీల మలుపు ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ మలుపులు ప్రమాదాలకు కేంద్రంగా మారుతాయని స్థానిక డ్రైవర్లు, పారిశ్రామిక ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.90 డిగ్రీల మలుపుతో వంతెన నిర్మాణం..భోపాల్‌లో నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌లో 90 డిగ్రీల మలుపు ఉండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 648 మీటర్ల పొడవు, 8.5 మీటర్ల వెడల్పుతో రూ.18 కోట్ల వ్యయంతో దీనిని నిర్మించారు. దీనిపై ప్రయాణించే వాహనాలు ఒకేసారి 90 డిగ్రీల మలుపు తిరిగితే, ప్రమాదాలు జరుగుతాయని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భోపాల్‌లోని ఐష్‌బాగ్ రైల్వే క్రాసింగ్ వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించి, సుదీర్ఘ సమయం వేచి ఉండవలసిన అవసరాన్ని నివారించడం కోసం ఈ వంతెనను నిర్మించారు.దీనివల్ల మహామాయి కా బాగ్, పుష్ప నగర్, స్టేషన్ ఏరియా వారికి ప్రయోజనం కలుగుతుంది. రోజూ ఈ మార్గంలో



ప్రయాణించే మూడు లక్షల మందికి ఈ వంతెన ఉపయోగకరం. ప్రయాణానికి పట్టే సమయం తగ్గుతుందని, ట్రాఫిక్ అంతరాయాలు తగ్గుతాయని అధికారులు చెప్పారు. . ప్రజా పనుల శాఖలోని వంతెనల శాఖ చీఫ్ ఇంజినీరు వీడీ వర్మ మాట్లాడుతూభూమి తగినంత అందుబాటులో లేనందువల్ల మరో అవకాశం లేకపోయిందని, ఈ వంతెనపై నుంచి చిన్న వాహనాలను మాత్రమే అనుమతిస్తామని చెప్పారు. రెండు కాలనీలను అనుసంధానం చేయడానికే ఈ వంతెనను నిర్మించినట్లు తెలిపారు. వాహనాల వేగాన్ని పరిమితం చేస్తామన్నారు.పాములా మెలికలు తిరిగిన బ్రిడ్జ్..భోపాల్‌లోని సుభాష్ నగర్‌లో రెండేళ్ల కిందట ఈ పాములా మెలికలు తిరిగినరైల్వే ఓవర్ బిడ్జినినిర్మించారు. దాదాపు రూ.40 కోట్ల వ్యయంతో దీన్ని నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ వంతెన నిర్మాణంలో ఇంజినీర్ల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ వంతెనపై డివైడర్లు సైతం సరిగా లేవు. అంతేకాదు కేవలం ఎనిమిది గంటల్లోనే రెండు ప్రమాదాలు సంభవించాయి. దీంతో దీని నిర్మాణం, భద్రతపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.సుభాష్ నగర్ ఆర్‌వోబీ మైదా మిల్లు–ప్రభాత్ పెట్రోల్ పంప్ మధ్య కీలక లింక్‌గా ఇది ఉంది. భోపాల్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు సైతం ఇదే మార్గం గుండా వెళ్లాల్సి ఉంటుంది. ఈ ప్రాంతంలో ఈ బ్రిడ్జి ట్రాఫిక్ రద్దీని తగ్గించినప్పటికీ.. ఇటీవలే జరిగిన కొన్ని సంఘటనలు బ్రిడ్జి నిర్మాణంలో ప్రమాదకరమైన లోపాలను బహిర్గతం చేశాయి. ఈ బ్రిడ్జి మెలికలు తిరిగి ఉండటంతో.. వాహనాలు కొన్ని నిమిషాల్లోనే పలుమార్లు మెలికలు తిరిగాల్సి వస్తోంది. దీంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రాత్రి సమయాల్లో ఈ బ్రిడ్జిపై ప్రయాణం చాలా ప్రమాదకరంగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఎంత నిదానంగా వెళ్లినప్పటికీ.. మలుపుల వద్ద నియంత్రణకోల్పోయి ప్రమాదాల బారినపడుతున్నట్లు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మహిళ, పసిపాప నోటికి టేప్ వేసి గొంతులు కోసి హత్య చేసిన వ్యక్తి

**న్యూఢిల్లీ:** సహజీవనం చేస్తున్న మహిళ, పసిపాపను ఒక వక్తి దారుణంగా హత్య చేశాడు. మహిళ అరుపు, చిన్నారి ఏడ్పు వినపించకుండా నోటికి టేప్ వేశాడు. సర్జికల్ బ్లేడ్‌తో గొంతులు కోసి వారిని చంపాడు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. 2023లో ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో జరిగిన కార్యక్రమంలో ఆ ప్రాంతానికి చెందిన 24 ఏళ్ల నిఖిల్, 22 ఏళ్ల సోనాల్ మధ్య పరిచయం ఏర్పడింది. దీంతో వారిద్దరూ కలిసి సహజీవనం చేశారు.కాగా, పెళ్లి కాకుండానే సోనాల్ గర్భం దాల్చింది. అబార్షన్ ప్రయత్నం ఫలించకపోవడంతో 2024లో బాబుకు ఆమె జన్మనిచ్చింది. అయితే అల్మోరాలోని ఒక గుర్తు తెలియని వ్యక్తికి రూ. 2 లక్షలకు బాబును అమ్మేశారు. ఆ డబ్బుతో ఢిల్లీ చేరుకున్నారు. తొలుత వజీరాబాద్‌లో నివసించిన ఈ జంట తర్వాత మజ్ను కా తిల్లా ప్రాంతానికి మారి అద్దె ఇంట్లో సహజీవనం చేస్తున్నారు.మరోవైపు స్థానికంగా నివసించే రశ్మితో సోనాల్‌కు పరిచయం ఏర్పడింది. ఆమె ఇంటికి తరచుగా వెళ్లేది. అయితే నిఖిల్‌తో గొడవ నేపథ్యంలో కొన్ని రోజులుగా రశ్మి ఇంట్లో ఆమె ఉంటున్నది. దీంతో రశ్మి భర్త దుర్గేష్, సోనాల్ మధ్య సంబంధం ఉందని నిఖిల్ అనుమానించాడు. వారిద్దరి మధ్య జరిగిన వాట్సాప్ చాట్స్‌ను పలుసార్లు పరిశీలించాడు.కాగా, సోనాల్ మరోసారి గర్భం దాల్చింది.





ఈసారి బిడ్డను కనాలని, ఇద్దరం స్థిరపడదామని ఆమెతో నిఖిల్ చెప్పాడు. అయితే అతడికి తెలియకుండానే అబార్షన్ చేయించుకున్నది. దుర్గేష్ ప్రోత్సాహంతో సోనాల్ ఇలా చేసిందని నిఖిల్ అనుమానించాడు. ఆమె తిరిగి ఇంటికి రావాలని ఒప్పించేందుకు ప్రయత్నించాడు.మరోవైపు జూలై 9న పెద్ద కుమార్తెను ఇంటికి తెచ్చేందుకు రశ్మి, దుర్గేష్ కలిసి స్కూల్‌కు వెళ్లారు. వారి ఆరు నెలల రెండో కూతురు, సోనాల్ ఆ ఇంట్లో ఉన్నారు. నిఖిల్ అక్కడకు చేరుకుని సోనాల్‌తో గొడవపడ్డాడు. వెంటతెచ్చిన సర్జికల్ బ్లేడ్‌తో ఆమె గొంతుకోసి హత్య చేశాడు. అరుపులు బయటకు వినిపించకుండా సోనాల్ నోటికి టేప్ వేశాడు.కాగా, ఆ తర్వాత ఇంట్లో ఉన్న చిన్నారిని నిఖిల్ చూశాడు. సోనాల్ అబార్షన్ చేయించుకోవడంతో తనకు బిడ్డ పుట్టలేదన్న కక్షతో ఆ పసిపాపను కూడా గొంతుకోసి హత్య చేశాడు. బిడ్డ ఏడ్పు వినిపించకుండా నోటికి టేప్ వేశాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు.మరోవైపు పెద్ద కుమార్తెతో స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన రశ్మి, దుర్గేష్ దంపతులు ఇది చూసి షాక్ అయ్యారు. తమ బిడ్డను, సోనాల్‌ను గొంతుకోసి హత్య చేయడంపై పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో నిఖిల్ కోసం పోలీసులు వెతికారు. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీకి అతడు పారిపోయినట్లు తెలుసుకున్నారు.పోలీస్ బృందం అక్కడకు వెళ్లి నిఖిల్‌ను అరెస్ట్ చేసింది. అతడ్ని ప్రశ్నించగా జరిగింది చెప్పి నేరం ఒప్పుకున్నాడని పోలీస్ అధికారి తెలిపారు. మహిళ, పసిపాప జంట హత్యలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# ఇజ్రాయెల్ దాడుల్లో 40 మంది పాలస్తీనియన్లు మృతి


**ఇజ్రాయెల్ :** హమాస్ అంతమే లక్ష్యంగా గాజా స్ట్రిప్ పై ఇజ్రాయెల్ దాడులను తీవ్రతరం చేసింది. గాజాలోని పలు ప్రాంతాలపై వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. తాజాగా ఇజ్రాయెల్ దళాలు జరిపిన వైమానిక దాడుల్లో కనీసం 40 మంది పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆసుపత్రి వర్గాలు తాజాగా వెల్లడించాయి. అనేక మంది గాయపడినట్లు తెలిపాయి. క్షతగాత్రులకు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నాయి.ఇజ్రాయెల్–హమాస్ మధ్య యుద్ధం అక్టోబర్ 2023లో ప్రారంభమైన విషయం తెలిసిందే. 21 నెలలుగా సాగుతున్న ఈ యుద్ధాన్ని ముగించేలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇజ్రాయెల్–హమాస్ మధ్య కాల్పుల విరమణకు ఒత్తిడి చేస్తున్నారు. అయినా చర్చల్లో ఎలాంటి పురోగతి కనిపించట్లేదు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ట్రంప్ రెండు రోజుల వ్యవధిలోనే రెండుసార్లు భేటీ అయ్యారు. వైట్‌హౌస్‌లో నెతన్యాహుతో సమావేశమయ్యారు. యుద్ధం ముగింపు, బందీల విడుదల, కాల్పుల విరమణ ఒప్పందం వంటి అంశాలపై చర్చించారు.గాజాలో 60 రోజుల కాల్పుల విరమణ



: ట్రంప్‌గాజా అంశంలో తమ ప్రతినిధులు ఇజ్రాయెల్‌తో సుదీర్ఘ చర్చలు చేపట్టారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపిన విషయం తెలిసిందే. గాజాలో 60 రోజుల కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరించిందని, ఆ సమయంలో అన్ని పార్టీలతో కలిసి యుద్ధాన్ని ఆపేందుకు ప్రయత్నిస్తామన్నారు. శాంతి ఒప్పందం కోసం ఖతార్, ఈజిప్ట్ తీవ్రంగా ప్రయత్నించాయని, వాళ్లే దీనికి సంబంధించిన తుది ప్రతిపాదన చేస్తారన్నారు. మిడిల్‌ఈస్ట్ మంచి కోసం హమాస్ ఆ ఒప్పందాన్ని అంగీకరిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. అయితే, గాజాపై యుద్ధాన్ని పూర్తిగా ఆపేస్తామంటేనే ఒప్పందాన్ని అంగీకరిస్తామని హమాస్ సంస్థ తెలిపింది.గాజాలో 58 వేలు దాటిన మృతుల సంఖ్యఇజ్రాయెల్–హమాస్ మధ్య యుద్ధం అక్టోబర్ 2023లో ప్రారంభమైన విషయం తెలిసిందే. హమాస్ ఇజ్రాయెల్‌లోని అనేక ప్రాంతాలపై దాడి చేసింది. ఈ దాడుల్లో 1200 మందికిపైగా ఇజ్రాయెల్ పౌరులు మరణించారు. ఆ తర్వాత ఇజ్రాయెల్ ప్రతీకారంలో ఇప్పటివరకు 58 వేలకుపైగా పాలస్తీనియన్లు మరణించారు. గాజాలో పెద్ద సంఖ్యలో జనాభా నిరాశ్రయులయ్యారు. వేలాది మంది ఆకలి బాధలను ఎదుర్కొంటున్నారు.

# పెన్సిల్వేనియా ఎన్నికల ప్రచారంలో ట్రంప్‌పై దాడి ఘటన

**అమెరికా :** గతేడాది జూలై 13న అమెరికాలోని పెన్సిల్వేనియాలో గల బట్లర్ కౌంటీలో చేపట్టిన అధ్యక్ష ఎన్నికల ప్రచార ర్యాలీలో డొనాల్డ్ ట్రంప్ పై దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడి ఘటన సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ల వైఫల్యమే కారణమని తాజాగా తేలింది. దీంతో ఆ రోజు విధుల్లో ఉన్న ఆరుగురు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లపై వేటు పడింది. వారిని సస్పెండ్ చేస్తూ సీక్రెట్ సర్వీస్ నిర్ణయం తీసుకొంది. 'బట్లర్‌లో ట్రంప్‌పై జరిగిన దాడి ఘటనకు పూర్తి బాధ్యత సీక్రెట్ సర్వీస్‌దే. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా జాగ్రత్త పడతాం. సస్పెండ్ అయిన వారందరినీ భవిష్యత్తులో కీలక విధులకు దూరంగా ఉంచుతాము' అని సీక్రెట్ సర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ మ్యాట్ క్విన్ వెల్లడించారు.కాగా, గతేడాది అధ్యక్ష ఎన్నికలకు ముందు పెన్సిల్వేనియాలో ట్రంప్ ఎన్నికల ర్యాలీ చేపట్టిన విషయంఅయిన వారందరినీ భవిష్యత్తులో తెలిసిందే. బట్లర్ కౌంటీలో జులై 13న



చేపట్టిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ట్రంప్‌పై దాడి జరిగిన విషయం తెలిసిందే. ఓ ఆగంతకుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఆయన తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో భాగంగా ట్రంప్ వేదికపై మాట్లాడుతూ తనకు కుడివైపున ఉన్న ఓ అక్రమ వలసదారుల గణాంకాలకు సంబంధించిన చార్ట్‌ను చూపిస్తూ అటు వైపు తల తిప్పారు. ఆ తర్వాత దుండగు డు కాల్పులు జరపగా బుల్లెట్ ట్రంప్ చెవిని తాకింది. ఒక వేళ ట్రంప్ అటువైపు తిరగకుంటే బుల్లెట్ నేరుగా తలలోకి దూసుకెళ్లేది. ఇక ఈ కాల్పుల ఘటనలో మాజీ అగ్నిమాపక సిబ్బంది కోరే ప్రాణాలు కోల్పోయారు.

# ఢిల్లీలో స్వల్ప భూకంపం హర్యానా, రాజస్థాన్, యూపీలోని ప్రకంపనలు



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో స్వల్ప భూకంపం వచ్చింది. గురువారం ఉదయం 9.04 గంటలకు ఢిల్లీ–ఎన్‌సీఆర్‌తోపాటు దాని సరిహద్దుల్లో ఉన్న రాష్ట్రాల్లో భూమి కంపించింది. దీని తీవ్రత 4.4 గా ఉన్నదని నేషనల్ సెంటర్‌ఫర్‌సీస్మోలజీ వెల్లడించింది. భయందోళనలకు గురైన భూకంప కేంద్రం హర్యానాలోని జజ్జర్‌లో ఉన్నదని తెలిపింది. భూమి అంతర్భాగంలో 10 కిలోమీటర్లలోతులో ప్రకంపనలు సంభవించాయని పేర్కొంది. భూకంపంతో భయందోళనలకు గురైన ప్రజలు రోడ్లపైకి పరుగులు తీశారు.ఢిల్లీ రాజధాని పరిధిలోని నోయిడా, గజియాబాద్‌తోపాటు హార్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లో కూడా భూమి కంపించిందని అధికారులు వెల్లడించారు.

# ఈ టైంలో సవరణ ఎందుకు బీహార్ ఓటర్ల జాబితా కేసులో సుప్రీం ప్రశ్న

**న్యూఢిల్లీ :** బీహార్‌లో చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఇవాళ సుప్రీంకోర్టు విచారణ జరిగింది. ఎన్నికల సంఘాన్ని అత్యున్నత న్యాయస్థానం కఠినంగా ప్రశ్నించింది. ఈ టైంలో ఓటర్లకు చెందిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాల్సిన అవసరం ఏమి వచ్చిందని అడిగింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా సవరణ అవసరం ఏంటని కోర్టు ప్రశ్నించింది.ఓటర్ల జాబితా



సవరణ ప్రక్రియ చట్టబద్ధంగా జరుగుతున్న విషయాన్ని అంగీకరిస్తున్నామని, కానీ ఎన్నికలకు ముందే ఎందుకు ఈ ప్రక్రియను చేపడుతున్నారని ఎన్నికల సంఘాన్ని జస్టిస్ సుధాన్షు దులియా ప్రశ్నించారు. మీరు చేపట్టే ప్రక్రియతో సమస్య లేదని, కేవలం ఈ సమయంలో ఎందుకు చేస్తున్నారన్నదే సమస్య అని కోర్టు పేర్కొన్నది. ఓటర్ల జాబితా నుంచి పేర్లు కోల్పోయిన వారికి.. తమ పేర్లను జోడించేందుకు సమయం ఉండదని కోర్టు తెలిపింది.ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా సవరణ పేరుతో పేద ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆందోళన కూడా చేపట్టాయి.

# గుప్పెడు గంధం కవితా సంపుటి ఆవిష్కరణ

**హైదరాబాద్:** సమాజంలోని అంశాలను, అనుభవాల సారాన్ని గుప్పెడు గంధం కవితా సంపుటిగా రూపొందించిన రచయిత రావుల పుల్లాచారి కృషిని వక్తలు ప్రశంసించారు. ప్రముఖ రచయిత రావుల పుల్లాచారి రచించిన గుప్పెడు గంధం కవితా సంపుటి ఆవిష్కరణ సభ రెడ్ హిల్స్‌లో గల రమణాచారి



క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగింది. కథా సంపుటిని ఆవిష్కరించిన విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి రమణాచారి మాట్లాడుతూ కవితా సంపుటిలోని పలు కథలు తన మనోభావాలకు అనుగుణంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కథలలో తన విద్యార్థి జీవితాన్ని చూసుకున్నాన్ని అన్నారు. సమాజానికి మంచి సాహిత్యాన్ని అందిస్తున్న పుల్లాచారి మరిన్ని రచనలు చేయాలని ఆయన ఆకాంక్షించారు.సభాధ్యక్షులు కేంద్రీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు డాక్టర్ డి.ఎస్.ఎన్ మూర్తి మాట్లాడుతూ.. కాలంతో మమేకమై పుల్లాచారి రచనలు చేశారని అన్నారు. కాళోజి నారాయణరావు పురస్కార గ్రహీత, పద్మ విభూషణ్ డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్ ఈ సందర్భంగా కథా సంపుటిని సమీక్షించారు. ద్రావిడ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు డాక్టర్ పులికొండ సుబ్బాచారి, ఆచార్య జయశంకర్ ఉత్సవ కమిటీ కన్వీనర్ ఎం దయానంద చారి, విశ్రాంత పోలీసు అధికారి పెద్దూరి వెంకట దాసు పాల్గొన్నారు

# డబ్బులతో దొరికిన పర్సు పోలీసులకు అప్పగింత ప్రశంసించిన ఏఎస్పీ

**నిర్మల్ జిల్లా :** బస్సు ఎక్కే తొందరలో పర్సును మరిచిపోయి ఇంటికి వెళ్లిన బాధితురాలికి తిరిగి వాటిని అప్పగించిన వైనం నిర్మల్ జిల్లాలో చోటుచేసుకుంది. కుభీర్ మండలం కుప్టి గ్రామానికి చెందిన బోయిడి తిరుమల అనే మహిళ కుభీర్‌లో భైంసా బస్సుఎక్కే తొందరలో తన చేతిలో ఉన్న మినీ బ్యాగును కూర్చున్న చోటే మర్చిపోయింది.భైంసాకు వెళ్లిన అనంతరం తన బ్యాగు లేదని గమనించింది. చేసేది ఏమీ లేక తన



ఇంటికి ఆమె వెళ్లిపోయింది. పర్సులో రూ. 22,416, పట్ట గొలుసులు, వివిధ కార్డులు కలిగిన ఆ బ్యాగు కుభీర్‌కు చెందిన దొంతుల దత్తాత్రి కి దొరికింది. ఆయన వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి దొరికిన బ్యాగును ఎస్సై కృష్ణారెడ్డికి అప్పగించారు. అందులో ఉన్న కార్డుల ఆదారంగా మహిళను గుర్తించి సమాచారం అందించి పోలీస్ స్టేషన్ కు పిలిపించారు.నిర్మల్ అడిషనల్ ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, కుభీర్ ఎస్సై కృష్ణారెడ్డి బాధితురాలి నుంచి పూర్తి వివరాలు సేకరించి డబ్బులు పట్ట గొలుసులతో కూడిన బ్యాగును మహిళకు అప్పగించారు. ఈ సందర్భంగా నిజాయితీని చాటుకున్న దత్తాత్రిని సన్మానించి అభినందించారు.

# వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్


**చార్మినార్, జూలై 10:** ఉన్న ఊర్లో ఉపాధి లేకపోవడంతో నగరానికి చేరి నిర్మాణ పనుల్లో కుదిరిపోయాడు. అక్కడ వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో ఇల్లు దోచేయడం ప్రవృత్తిగా మార్చుకుకుని తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ తప్పించుకు తిరుగుతున్నా ఓ దొంగను సౌత్ వెస్ట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అదనపు డీసీపీ అందే శ్రీనివాస రావు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా బోధన్ వడ్డేపల్లికి చెందిన జగన్నాధ ప్రభు కొంత కాలం క్రితం నగరానికి వచ్చి ఉప్పర్‌పల్లిలో నివసిస్తున్నాడు. జీవనాధారం కోసం నిర్మాణ రంగంలో మేస్త్రిగా పనిచేస్తున్నాడు.



అక్కడ వచ్చే ఆదాయం సరిపోక పోవడంతో చోరీల బాట పట్టాడు. పగటి సమయంలో తాళం వేసిన ఇళ్లను గుర్తిస్తూ రెక్కీ నిర్వహించేవాడు. రాత్రి సమయంలో తాళలను బ్రేక్ చేస్తూ ఇళ్లను గుల్ల చేస్తున్నాడు.జగన్నాధం ప్రభును చోరీ కేసులో గత మే నెలలో నార్సింగి పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. బెయిల్‌పై విడుదలైన జగన్నాథ్ ప్రభు ఎల్‌బీ నగర్, ఉప్పల్, మైలార్‌దేవ్‌పల్లిలో చోరీలకు పాల్పడ్డాడు. దోపిడిలో దొంగిలించిన బంగారాన్ని పలు ఫైనాన్స్ కంపెనీల్లో తాకట్టు పెట్టి నగదుగా మార్చుకునేవాడని పోలీసులు విచారణలో తేలింది. వరుస దొంగతనాలపై నిఘా పెట్టిన సౌత్ వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఎల్‌బీనగర్ పోలీసులతో కలిసి నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుని వద్ద నుండి రూ. 31 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాదీనం చేసుకున్నారు.పోలీసులు విచారణలో తేలింది. వరుస దొంగతనాలపై తదుపరి విచారణ నిమ్మిత్తం ఎల్బీ నగర్ పోలీసులకు అప్పగించారు. ఈ మీడియా సమావేశంలో సౌత్ వెస్ట్ జోన్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్‌తోపాటు ఎల్బీ నగర్ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్, ఎస్ఐ విజయానంద్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జనాభా నియంత్రణ తక్షణావశ్యకత !

ప్రతి ఏటా జూలై 11వ తేదీన 'ప్రపంచ జనాభా దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నారు. ప్రపంచ జనాభా ఇప్పటికే 800 కోట్లు దాటింది. భారతదేశ జనాభా అధికారికంగా 140కోట్లకు చేరుకుంది. ఇందులో పెరుగుదలే తప్ప తక్కు ఉండదని చెప్పొచ్చు. జనాభా పెరుగుదలతో పాటు కనీస వసతులు, వనరులు లేకపోవడంతో భారతదేశం ఇంకా పేదరికంలోనే మగ్గుతోంది. ఇకపోతే ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలకు, తరుగు దలకు సంబంధించిన విషయాల గురించి ప్రజలలో చైతన్యం తెచ్చేందుకుగాను ఐక్యరాజ్యసమితి 1989వ సంవత్సరంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ప్రారంభించింది. జనాభా నియంత్రణ అన్నది ఎవరికి వారు నిర్దేశించుకోవాల్సిన అవసరం ఉంది. ఆయా దేశాలు తమ దేశాల వనరుల ఆధారంగా నియంత్రణ చర్యలు పాటించాలి.నియంత్రణ లేకపోవడంతో ప్రపంచ జనాభా విపరీతంగా పెరిగి పోతున్నది. పెరిగిన జనాభా వలన పలు ప్రపంచ దేశాలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ప్రజలకు కనీస మౌలిక సదుపా యాలు కల్పించ లేక సతమతమ వుతున్నాయి. విద్య,వైద్యం,ఆరోగ్యం, త్రాగునీరు, పారిశుధ్యం వంటి అనేక అంశాల్లో ప్రభుత్వాలు ప్రజలకు న్యాయం చేయలేక పోతున్నాయి. పెరుగుతున్న జనాభా కారణంగా కనీస వసతుల కల్పన ఏ ప్రభుత్వాని కైనా తలకుమించిన భారంగా మారుతోంది. గృహకల్పన, అక్షరాస్యత, నిరుద్యోగం, పౌష్టికాహారం, ఉద్యోగ కల్పన వంటి అంశాలు విషమ సమస్యలుగా మారాయి. ప్రకృతి వైపరీత్యాలతో అనేక దేశాలు సతమతమవు తున్నాయి. చాలా దేశాల్లో ఈనాటికీ కనీస విద్య గగకుసుమంలా మారింది. ఆహార సమస్యతో అనేక దేశాలు అలమటిస్తున్నాయి. మనదేశంలో త్వరలోనే జగనగణన జరుగనుంది. ఈ క్రమంలో ఈ వానాకాల పార్లమెంట్ సమావేశంలో మన ప్రతినిధులు దీనిపై చర్చించాలి. ఇప్పటికే 140 కోట్లకు జనాభా చేరుకున్న క్రమంలో జనాభా నియంత్రణపై దృష్టి సారించాలి. లేకుంటే భారతదేశ వనరులు బతకడానికి సరిపోవు. జనభా నియంత్రణపై ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చైనాలాగా జనాభా నియంత్రించకపోతే



రానున్నరోజుల్లో బతకడం దుర్లభంగా మారనుంది. చాలా దేశాలు దీన్ని పట్టించుకోక పోవడం వల్ల అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. జన విస్ఫోటనంతో ఎన్ని రకాల విపరీత పరిణామాలు జరగాలో అన్నీ జరుగుతన్నాయి. పర్యావరణ విపరీత పరిస్థితుల కారణంగా అధిక వర్షాలు లేదా, అస్సలు వర్షాలు పడక పోవడం, వనరులన్నీ తగ్గిపోవడం వంటి విపరీత పరిణామాలు చూస్తున్నాం. ఆహారధాన్యాల కొరత ఏర్పడనుంది. ప్రకృతి విధ్వంసం జరిగింది. ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి. ఇలా ఎన్నో విపరీత పరిణామాలు చూస్తున్నాం. అవన్నీ అనుభవంలోకి స్తున్నాయి. ఎన్ని దుష్ప్రభావాలు కలగాలో కలుగుతున్నాయి. ఉన్న వనరుల విధ్వంసం జరిగింది. జనాలకు సరిపడా ఆహారధాన్యాలు అందడం లేదు. పంటలు తక్కువ....తినేవారు ఎక్కువయ్యారు. నిరుద్యోగం తాండవిస్తోంది. నానాటికి ప్రపంచంలో జనాభా పెరుగుతోంది. నానాటికి పెరుగుతున్న జనాభా..తద్వారా తలెత్తే దుష్పరి ణామాలను ప్రజలకు వివరించేందుకు, వారికి ఆయా సమస్యలపై అవగాహన కలిగించేందుకు పూనుకోవాలి. పల్లెలు, పట్టణాలు, నగరాలు జనంతో కిటకిటలాడుతున్నాయి. హోటళ్ళు, సినిమా హాళ్ళు, షాపింగ్ మాల్స్, కూరగాయల మార్కెట్లు, హాస్పటల్స్.. ఇలా ఒకటేమిటి బ్యాంకుల నుండి బట్టల దుకాణాల వరకు ఎక్కడ చూసినా జనం. ఇసుక వేస్తే రాలనంత మంది జనంతో ప్రతీ ప్రాంతం కిటకిట లాడుతున్నది. దీంతో నివాస స్థలాలు కూడా భారంగా మారయి. ఇల్లు అందరికీ హక్కు అన్నది పోయి అదో కలగా మిగిలింది. అగ్ర రాజ్యాలు సైతం ఆర్థికంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి... అన్నింటికి మించి ఆరోగ్య రంగంలో ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రపంచంలోని అనేక దేశాలు వెనుకబడి ఉన్నాము. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సహస్రాబ్ది లక్ష్యాలను కూడా చేరుకోలేదు. అందరికీ ఆరోగ్యం అన్న లక్ష్యానికి ఇంకా దూరంగా వుండడానికి అధిక జనాభాయే కారణం. అయితే కొన్ని అంశాలలో అంతర్జాతీయ స్థాయి వైద్యం అందిస్తున్నామని చెప్పుకుంటున్నా...నేటికీ సామాన్యులకు అది కలగానే మిగిలింది. ఫార్మా, వ్యాక్సిన్ల రంగాల్లో ముందంజ వేస్తున్నా..జనాభాకు సరిపడా అందించలేని దుస్థితిలో ప్రపంచం ఉంది. మొత్తం మీద అధికా జనాభా ప్రధానంగా ఆరోగ్యరంగం అసమానతలకు కారణంగా మారింది. ఆధునిక జీవన శైలి, వివిధ రకాల ఆహారపు అలవాట్లతో మూడు ప్రధాన సమస్యలు మానవాళిని వెంటాడుతున్నాయి. ప్రస్తుతం రక్తపోటు, షుగర్ అనేవి చాలా సాధారణంగా మారిపోయాయి. కేవలం నగరాలు, పట్టణాలు కాకుండా పల్లెల్లోనూ ఈ సమస్యలు వెంటాడుతున్నాయి. కేవలం పని ఒత్తిడి కారణంగా ఈ జబ్బులు వస్తున్నాయన్నది సుస్పష్టం. సరైన ఆహారం తీసుకోకపోవడం, చిన్నారులు ఎక్కువగా ఎలక్ట్రానిక్ పరికరాలకు అలవాటు పడడం కారణాలుగా ఉన్నాయి. భారతదేశంలో ఊబకాయం కేసులు వేగంగా పెరుగుతున్నాయి. దీని కారణంగా ప్రజలు తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఊబకాయం అనేది చిన్న సమస్య కాదని, ఇది ఒక వ్యాధిగా వృద్ధి చెందుతుందని చెప్పింది. స్థూలకాయం అంటే శరీరంలో కొవ్వు ఎక్కువగా ఉండట మని నిర్వచించారు. ఆకలిని అధిగమించేందుకు అడ్డమైన గడ్డీ తినడం వల్ల కూడా ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఇలాంటి వారికి సకాలంలో వైద్యం అందించాలన్నా ఖరీదుగా మారింది. ప్రపంచంలో జనాభా పెరుగుదలను కట్టడి చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వాలు లేకపోవడం ఈ దారుణానికి కారణంగా చూడాలి. ముఖ్యంగా భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ లాంటి దేశాలు జనాభా నియంత్రణపై దృష్టి పెట్టడం లేదు. దీంతో పెరుగుతున్న జనాభాతో వనరులపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇది సకాలంలో చర్చించాల్సిన అతిపెద్ద సమస్యగా చూడాలి. జనాభా పెరుగుతున్న కొద్దీ సమస్యలు కూడా వాటంతటఅవే పెరుగుతాయని గుర్తించాలి. ప్రతి కుటుంబం తమకు తాముగా జనాభా నియంత్రణకు కట్టుబడాలి. ప్రభుత్వాలు జనాభా నియంత్రణకు కఠిన చట్టాలు అమలు చేయాలి. లేకుంటే మరో పదేళ్లలో ఈ సమస్యను పరిష్కరిచలేని దశకు చేరుకోగలం.

# నదీజలాల సద్వినియోగంపై చర్చించాలి !

- పరస్పర అవగాహనతో కార్యాచరణ
- వృధా నీటిపై చర్చలతోనూ సత్ఫలితాలు

**అమరావతి/హైదరాబాద్,జూలై10:** ఇరు రాష్ట్రాల మధ్య నదీజలాల విషయంలో స్పష్టమైన అవగాహనకు రావాల్సి ఉంది. నదీజలాలు ఏటా సముద్రంలో కలుస్తున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకునేందుకు ఉమ్మడిగా ప్రాజెక్టుకులను నిర్మించుకోవడం,



నిర్వహించుకోవడం అవసరం. అలాగే వాన నీటిని ఒడిసి పట్టుకోవడంలో ఇరు ప్రభుత్వాలు శ్రద్ద చూపాలి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు వాననీటిని వృధాగా పోకుండా ఉమ్మడిగా ప్రణాళికలు సిద్దంచేయాలి. ఇటీవల కృష్ణా,గోదవారి బోర్డుల్లో పరస్పర ఫిర్యాదులతో నీటి పంచాయితీలను కొనసాగించారు. తాజాగా బనకచర్ల పేరుతో పంచాయితీ మొదలయ్యింది. ఇలా ఎవరిక వారు కాకుండా, కలసి నదీజలాల సద్వినియోగంపై ఇరు రాష్ట్రాలు చర్చించాలి. ఉమ్మడి ప్రయోజనాలు ఆశించాలి. పరస్పర నిందలతో లాభం లేదని గుర్తించాలి కృష్ణ, గోదావరిల నుంచిచుక్కనీరు సముద్రంలో కలవకుండా చూసుకోవాలి. అంతేత్ప రాజకీయప్రయోజనాల కోసం పరస్పరం దుమ్మెత్తి పోసుకోవడం తగదు. ఇది వాంఛనీయం కూడా కాదు. ఇటీవల మరోమారు తెలుగు రాష్ట్రాల సిఎంలు కూర్చుని విభజన సమస్యలను ప్రస్తావించారు. పరస్పర అవగాహనతో ముందుకు పోతామని ప్రకటించారు. అదే సందర్భంలో జలవనరుల విసయంలో పరస్పర అవగాహన అవసరం. సున్నితమైన సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సుహృద్భావం ఉండాలే తప్ప రెచ్చగొట్టే విధానాలు సరికాదు. విపక్షాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే పరిస్థితి రాకుండా చూడాలి. ఉభయ ప్రభుత్వాలు వీలున్నంత త్వరగా సామరస్యంగా జల వివాదాలను పరిష్కరించుకుని ఇటు రాయలసీమ అటు



తెలంగాణలోని కరువు ప్రాంతాలకు నీటిని తరలించే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి. ఇందులో ప్రదానంగా గోదావరి, కృష్ణాల నుంచి వృధాగా సముద్రంలో కలుస్తున్న నీటిని వినియోగించడంపై నిపుణులతో చర్చించాలి. విభజనకు ముందువరకు కలసి వున్న మనం ఇప్పుడు జగడాలు పడడం తగనిపనిగా పాలకలు,రాజకీయ పార్టీలు,నేతలు గుర్తించాలి. సమస్యలను ఎగదోసే రాజకీయ పార్టీల నేతల తీరును ఎండగట్టాలి. పొరుగు రాష్ట్రాలతో గొడవలు వద్దనుకుంటున్న ఇరు తెలుగు రాష్ట్రాల సిఎంలు ఈ విషయంలో హుందాగానే ఉంటున్నందున సమిష్టిగా సమస్యలను పంచుకోవాలి. తెలంగాణ మంత్రులు కూడా సంయమనంతో సమస్యలను చర్చించాలి. ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో మన బంధాలు బలపడాలి. ప్రభుత్వాలు తమ వాటా నికర జలాలకు కట్టుబడి ఉంటూ, మిగులు జలాలను ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో సామరస్యంగా పరిష్కరించుకోవాలే తప్ప భావోద్వేగాలు రెచ్చ గొట్టడం వాంఛనీయం కాదు. నిజానికి కృష్ణా,గోదావరి చివరి బేసిన్‌లో ఉన్నవి తెలుగు రాష్ట్రాలే. ఈ రెండు రాష్ట్రాలు ఈ నీటిని ఎలా ఉపయోగించుకోవాల అన్నది నిర్ణయించుకోవాలి. దీనిద్వారా ఇరు రాష్ట్రాల రైతాంగం బాగుపడుద్ది. సముద్రంలోకి నీరు వృధాగా పోకుండా ఉమ్మడిగా ప్రాజెక్టులను నిర్మించకునే అవకాశాలను పరిశీలించాలి. ఘర్షణల వల్ల నష్టపోయేది రెండు రాష్ట్రాల్లోని తెలుగు ప్రజలే అని గమనించాలి.కేంద్రం కూడా బోర్డులు ఏర్పాటు చేసినా ఫలితం కానరావడం లేదు. సమస్యలను పెద్దవిగా చేయకుండా పరిష్కరించే మార్గాలను చూపుతూ శాశ్వతంగా సమస్యలకు చెక్ పెట్టగలగాలి. ఆల్మట్టి,నారాయణపూర్ ప్రాజెక్టుల కారణంగా కృష్ణా నది కిందనున్న ప్రాజెక్టులకు ఇప్పటికే నీరు సక్రమంగా అందడం లేదు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటక, మహారాష్ట్రలకు కేటాయి ంచిన అదనపు జలాలను వారు వినియోగించుకుంటే ఉభయ తెలుగు రాష్ట్రాలకు మిగులు జలాలు కాదుకదా బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన నికర జలాలకు కూడా గ్యారంటీ ఉండదు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కృష్ణాజలాల్లో తమ వాటాగా ఉన్న నికరజలాలకు గ్యారంటీని పొందడంతో పాటు బచావత్ ట్రిబ్యునల్ చెప్పిన పద్ధతిలో మిగులు జలాలను వినియోగించుకునే హక్కును తెలుగు రాష్ట్రాలు కాపాడు కోవాలి. ఇందు కోసం ముందుగా ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య పరస్పర విశ్వాసం, అవగాహన ఉండాలి. ఇరు రాష్ట్రాలు ఉమ్మడిగా కేంద్ర పెత్తనాన్ని ఎదుర్కోవలసి ఉంది. ఎవరివాటాలను వారు వాడుకునే విధంగా నడుచుకోవాలి. వివాదాన్ని కేంద్రమే పరిష్కరించాలని కోరడమనేది శతృవుకు జుట్టు ఇచ్చినట్లు అవుతుంది. నీటి సమస్యలు భావోద్వేగాలను తీవ్రతరం చేయడం సరికాదు. అనేక సమస్యలను పరిష్కరించ లేని కేంద్రం ఇక జల వివాదాలను సరిదిద్దుతుందన్న నమ్మకం లేదు. అందువల్ల ఉన్న ఒప్పందాల మేరకు నడుచుకునే విధంగా తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు కూర్చుని మాట్లాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలి. పోతిరెడ్డిపాడు నుంచి కిందకు పూర్తిస్థాయిలో నీరు రావాలంటే శ్రీశైలంలో 881 అడుగులు నీళ్లు ఉండాలి. శ్రీశైలంలో పూర్తి నీటి మట్టం 885 అడుగుల నీళ్లు ఉన్న రోజులు గత 20 ఏళ్లలో ఏడాదిలో 20 నుంచి 25 రోజులు కూడా లేవు. ఇలాంటి సమయంలో పోతిరెడ్డిపాడుకు పూర్తి స్థాయిలో నీటిని తీసుకెళ్లలేని పరిస్థితి. మరోవైపు పాలమూరు రంగారెడ్డి, డిండి ప్రాజెక్టు, కల్వకుర్తి సామర్థ్యం పెంచి 800 అడుగులలోపే నీటిని తీసుకునే వెసులుబాటు తెలంగాణకు ఉందంటున్నారు. 796 అడుగుల వద్దే తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. 800 అడుగుల్లోపు లోనే మీకు కేటాయించిన నీటిని వాడుకుంటే తప్పులేనప్పుడు.. 881 అడుగులు ఉంటే తప్ప నీళ్లు వాడుకోలేని పరిస్థితి మాకున్నప్పుడు.. మేం 800 అడుగుల వద్దే మాకు కేటాయించిన నీటిని తీసుకోవడంలో తప్పేముందని ఎపి అధికారులు ప్రశ్నిస్తున్నారు. నిజానికి ఈ విషయాలపై స్పష్టత రావాలి. అలాగే రాజకీయంగా మరిన్ని చర్చలు చేయాలి. ఈ క్రమంలో నదీ జలాల పంపిణీ, నీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణ విషయమై రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మరింత లోతుగా చర్చలు





# వర్షాలతో సీజనల్ వ్యాధుల భయం

- మలేరియా,డెంగ్యూల ప్రభావం



**శ్రీకాకుళం,జూలై10:** యేటా వానా కాలంలో వ్యాధుల ముప్పు పెరిగి పేదల జీవితాలు దుర్భరమవుతున్నాయి. మలేరియా, డెంగ్యూ, చికున్‌గు న్యా, మెదడువాపు, ఫైలేలేరియా, అతిసారం, టైఫాయిడ్, తదితర సీజనల్ వ్యాధులు గ్రామీణులను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండే చోట దోమలు వృద్ధి చెందే అవకాశమున్నందున పారిశు ధ్య నిర్వహణపై దృష్టి సారించాలని వైద్యారోగ్య శాఖ ఏటా హెచ్చరిస్తూనే ఉంది. ఇందుకు సంబంధించి ఇటీవల ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులతో పాటు, కరోనా నియంత్రణ చర్యలను కూడా ఏకకాలంలో కొనసాగించాలని వైద్య ఆరోగ్యశాఖల అధికారులకు సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటిసంబదిత, కీటక సంబందిత వ్యాధులు ప్రబలుతున్నందున్న జాగ్రత్తగా ఉండాలనిఆయా శాఖలను ఆదేశించారు. ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న సామాజిక, బౌగోళిక వైరుధ్యాల కారణంగా యేటా వానాకాలంలో అంటు వ్యాధులతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు కూడా ప్రబలడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. మలేరియా మహమ్మారి మళ్లీ విజృంభిస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ గుర్తించింది. సమస్యాత్మక ప్రాంతాల జాబితాలో..ఈ నేపథ్యంలోనియంత్రణ చర్యలు చేపట్టాలని ఇప్పటికే జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. మలేరియా, డెంగ్యూ జ్వరాలతో బాదితులు మరణించినట్లు అధికారికంగా రికార్డు కాకపోయినా ఏజెన్సీలో ఎలాంటి డయాగ్నసిస్ చేయని కేసులే అధికంగా ఉన్నాయంటున్నారు. కాగా వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించామని చెబుతున్నా మారుమూల గ్రామాల్లో రహదారులు సరిగ్గా లేని కారణంగా సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి శాంపిల్స్‌ను సేకరించే పరిస్థితులు అంతంత మాత్రమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో చాలా మంది జ్వరాల బారిన పడిన రోగులు అందుబాలులో ఉండే ఆర్ఎంపీలు, సాంప్రదాయ నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తూ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఏజెన్సీలో మలేరియా వంటి వ్యాధుల నియంత్రణ కోసం ఆదివాసీ గ్రామాల్లో వేల దోమ తెరలను

పీపుల్స్ న్యూస్ దినపత్రిక

శుక్రవారం, జూలై 11, 2025



# సుపరిపాలన తొలి అడుగు

## టిడిపి నాయకులు మద్దిరాల అనిల్ కుమార్



**రాయచోటి :** కూటమి ప్రభుత్వం పరిపాలన సంతృప్తికరంగా ఉందినీ డోర్ టు డోర్ కార్యక్రమానికి ప్రజల నుండి విశేషమైన స్పందన్ వస్తుందన్నారు. టిడిపి నాయకులు మద్దిరాల అనిల్ కుమార్,దేవ గోపాల్ నాయుడు, దేవరెంటి నాగేశ్వర చిన్నమండెం మండలం క్లస్టర్ కో కన్వీనర్ లు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి హరితమ్మ సోదరులు టిడిపి నాయకులు డాక్టర్ మండిప్లలి లక్ష్మీప్రసాద్ రెడ్డి మేనల్లుడు మౌర్య రెడ్డి,మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి చిన్నమండెం మండలం దిగవగోట్టివీడు గ్రామం, జంగంపల్లె లో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు దేవరింటి నాగేశ్వర,దేవ గోపాల్ నాయుడు.ఇంటింటికి వెళ్ళి కూటమి ప్రభుత్వం ద్వారా జరిగిన మంచిని ప్రజల నుండి తెలుసుకొంటూ ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల లో ఇచ్చిన హామీల ప్రకారం పెంచిన పెన్షన్,ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం అన్ని కూడా అందాయని ప్రజలు హర్ష వ్యక్తం చేశారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఆయన సతీమణి హరితమ్మ సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ల నాయకత్వంలో మేమంతా సంతోషంగా ఉన్నామని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు బొజ్జ ఆదినారాయణ ,బాలాజీ నాయుడు,రాజేంద్ర నాయుడు, కామినేని బాలాజీ, బొజ్జ శంకరయ్య,జయ శంకర పాల్గొన్నారు.

# జైభీమ్ రావ్ పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామప్ప నాయక్ నియామకం పత్రాన్ని అందజేస్తున్న జైభీమ్ రావ్ భారత పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్



**అనంతపురం :**జైభీమ్ రావ్ భారత్ పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామప్ప నాయక్ ను గురువారం విజయవాడలోని జైభీమ్ రావ్ భారత్ పార్టీ ప్రధాన కార్యాలయంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ అధినేత జడ శ్రవణ్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని రామప్ప నాయక్ కు అందజేశారు.ఈ సందర్భంగా రామప్ప నాయక్ మాట్లాడుతూ.గత నాలుగు సంవత్సరాల నుంచి అనంతపురం జిల్లాలో చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను గుర్తించి ఇవాళ జైభీమ్ రావ్ భారత్ పార్టీ అధినేత జడ శ్రవణ్ కుమార్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నన్ను నియమించడం. నాకు చాలా సంతోషం వ్యక్తం చేశారు . జైభీమ్ రావ్ భారత పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్ నాపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన. ఈ పదవి బాధ్యతలను బాధ్యతగా నిర్వహిస్తానని తెలియజేశారు. జైభీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ కు మరియు అనంతపురం జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.


# కళ్యాణదుర్గం రూరల్ మండలంలో ఎమ్మెల్యే అమిలినేని పర్యటన



**అనంతపురం :**ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు ఇంటింటికి తెలుగుదేశం కార్య క్రమంలో భాగంగా 11 కళ్యాణదుర్గం మండ లంలో ఉదయం 08.30 గంటలకు యర్రంపల్లి గ్రామంలోఉదయం 10.00 గంటలకు నారా యణపురం గ్రామంలో 12.00 గంటలకు బోయలపల్లి గ్రామంలోమధ్యాహ్నం 02.00 గంటలకు కొత్తూరు గ్రామంలో ఇంటిం టికి తెలుగుదేశం కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొం టారు.కావున కళ్యాణదుర్గం మండలంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సర్పంచులు, ఎంపీటీసీలు,క్లస్టర్ ఇంచార్జీలు,యూనిట్ ఇంచార్జ్లు, గ్రామ కమిటి అధ్యక్షులు, గ్రామ ప్రధాన కార్యదర్శులు, డీలర్లు, ఫీల్డ్ అస్టెంట్లు, యానిమెటర్లు, బూత్ ఇంచార్జ్లు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనవి. కళ్యాణదుర్గం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరై కవరేజ్ చేయవలసినదిగా మనవి

# రామచంద్రాపురం ఇక్రిసాట్ చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం

## - పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**రామచంద్రాపురం :**రామ చంద్రాపురం డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి ఆనుకొని డైమండ్ పాయింట్ వద్ద గల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని రహ దారి విస్తరణలో భాగంగా ఇక్రిసాట్ రైల్వే ఫెన్సింగ్ చౌరస్తాలో ఏర్పాటు చేయనున్నట్లు పటాన్‌చెరు శాసనసభ్యు లు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, జాతీయ రహదారి సంస్థ అధికారులతో కలిసి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్న స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ..మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని డైమండ్ పాయింట్ హెూటల్ వద్ద గల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మరొక చోటుకు తరలించాల్సి వస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, ఆయా దళిత సంఘాల ప్రతినిధులతో చర్చించిన అనంతరం విగ్రహ ఏర్పాటునకు తుది నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన చేయనన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ డీఈ రామకృష్ణ, సీనియర్ నాయకులు బూరుగడ్డ నగేష్, పరమేష్ యాదవ్, దళిత సంఘాల ప్రతినిధులు రుద్రారం శంకర్, కావలి శ్రీరాములు, పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా కేంద్రం లో ఐఎఫ్టియు నగర కమిటీ కార్యాలయం ఏర్పాటు



**అనంతపురం :**అనంతపురం నగరంలో ఈరోజు 10న తేదీన భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐ ఎఫ్ టి యు ) నగర కమిటీ కార్యాలయమును శ్రీకంఠం సర్కిల్ ముందర వెంకటేశ్వర స్వామి టెంపుల్ ఇండియన్ పెట్రోల్ బంక్ ఆపోజిట్ లో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఐ ఎఫ్ టి యు నగర అధ్యక్షులు దావీద్ వ్యవహరించినారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ జిల్లా అధ్యక్షులు ఏసు రత్నం బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు గద్దల నాగభూషణం మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు పసులూరు ఓబులేసు ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి ఉపేంద్ర అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెద్దన్న, న్యాయ సామాజిక వేదిక జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప,ఆదినారాయణ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పరిపాలనలో కార్మిక వర్గం మీద ఉక్కు పాదాన్ని మోపి కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు, బహుళ జాతి కంపెనీలకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొని వస్తున్నాడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కార్మికులకు పనిగంటలు పెంచడానికి ప్రయత్నించడం ఇన్ఫోసిస్, ఎల్ ఎన్ టి యు యాజమాన్యం వారు పని పెంచాలని కోరడం కార్మికుల శ్రమ ని మరింత దోచుకోవాలని ప్రభుత్వాలను కోరడం జరిగినది. వీటికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కార్మికులు ముక్తకంఠముతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించడం జరుగుతున్నది.అనంతపురం నగరంలో అసంఘటిత కార్మికులకు సంబంధించిన సమస్యల మీద ఆ వర్గాల కార్మికులతో నిరంతరం సంబంధాలను ఏర్పాటు చేసుకొని వారి సమస్యల మీద ఉద్యమాలను నిర్మిస్తుందని మాట్లాడడం జరిగినది. ఇంకా బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు చంద్ర చర్లహరి విద్యార్థి నిరుద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు రామన్న , హమాలీ యూనియన్ నాయకులు లింగమయ్య,రాంరెడ్డి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి లోకేష్ సురేష్, కుల నిర్మూలన పోరాట సంఘం జిల్లా నాయకులు ఓబులయ్య ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు జిలాన్ తదితరులు మాట్లాడడం జరిగినది ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు కమిటీ సభ్యులు,నరసప్ప ఓబులమ్మ కుమార్ నాగభూషణం సరోజమ్మ, నాగరత్న, దాదుబీ రామాంజనేయులు,సత్తార్ ,రాందాస్, నారాయణ పాల్గొనడం జరిగినది

# గురుపౌర్ణమి సందర్భంగా తమ గురువులను సన్మానించి ఆశీర్వాదం తీసుకున్న శిష్యులు





**తాడిపత్రి :**తాడిపత్రి పట్టణంలోని సంజయ్ నగర్ లో శ్రీ సాయిబాబా దేవాలయం దగ్గర గురు పౌర్ణమి సందర్భంగా కళా ప్రదర్శన అద్భుతంగా జరిగింది ఈ సందర్భంగా క్యాషియో మాస్టర్ అమ్మల దీన్నే విజయ్ ప్రతాప్ తమ గురువైనటువంటి నార్పల మండలం కేశేపల్లె గ్రామ వాస్తుడైన ప్రముఖ సీనియర్ హార్మోనిస్ట్ క్యాషియో మాస్టర్ చంద్రశేఖర్ (చంద్ర) ను గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా దేవాలయం ఆవరణంలో చెక్కభజన గురువులు కళాకారులు దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో తమ గురువు అయినటువంటి కేశేపల్లి చంద్ర ను పట్టు శాలువా పూల హారంతో సత్కరించి గురువు ఆశీర్వాదాలు తీసుకున్నారు అలాగే నార్పల మండలం తుంపేర గ్రామానికి చెందిన చెక్కభజన మాస్టర్ కర్రోళ్ల మల్లికార్జున తమ గురువు అయినటువంటి చెక్కభజన సీనియర్ కళాకారులు రాష్ట్ర నంది అవార్డు గ్రహీత అమ్మలదిన్నె కుల్లాయప్ప ను ఘనంగా సన్మానించి ఆశీర్వాదాలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో దుగ్గుపల్లి హరి నిడిగల్లు సుదర్శన్ తలారి చెరువు రాముడు కంబగిరి బుగ్గ కంబగిరి ఆనందు బొందలదిన్నె డోలు మాస్టర్ అంకాలప్ప విజయ్ ప్రతాప్ కోమలి నాగేంద్ర కోమలి పెద్దిరాజు కోమలి భాస్కర్ కోమలి కిరణ్ దేవాలయ కమిటీ పెద్దలు పాల్గొన్నారు

# సనకలచెరువు ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్ మీద చర్యలు తీసుకోండి వ్యవసాయ కార్మికుల డిమాండ్





**అనంతపురం :**సింగనమల మండలం. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సుంకన్న మాట్లాడుతూ.సలకం చెరువు ఎస్బిఐ బ్యాంక్ మేనేజరు ఫీల్డ్ ఆఫీసర్ మీద. చర్యలు తీసుకోవాలని కోరుతూ.తల్లికి వందనం డబ్బులు ఇప్పించాలని కోరుతూ.సలకం చెరువు( ఎస్ బి ఐ)స్టేట్ బ్యాంక్ అధికారులు పేద ప్రజల ఖాతాదారులను జలగల్లాగా రక్తం పీల్చుకుంటూ పేద ప్రజలకు అందాల్సిన సొమ్మును. ప్రభుత్వం నుంచి వచ్చిన సంక్షేమ పథకం పేదలకు అందకుండా పేదల కడుపు కొడుతున్నారు. ప్రభుత్వం మంచి చేయాలని ఒక సంకల్పంతో పనిచేస్తుంటే. సలకం చెరువు స్టేట్ బ్యాంక్ అధికారులకు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ. సలకం చెరువు ఎస్సీ మాదిగ కాలనీ కుటుంబానికి చెందిన వారు(1) తల్లి బందెల రాములమ్మ కు ఒక ఒక కుమారుడు హర్షవర్ధన్ సలకం చెరువు గ్రామంలో ఏడో తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నాడు. కూతురు హారిక ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నది. 26 వేల రూపాయలు తల్లివందనం బందెల రాములమ్మ సలకంచరు ఎస్బిఐ బ్యాంకు ఖాత లోజమైంది మరియు.(2) సలకం చెరువు ఎస్సీ మాదిగ కుటుంబానికి చెందిన తల్లి హరిజన లతా ఈమెకు ఒక కూతురు స్నేహలత 4వ తరగతి సలకం చెరువు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో.చదువుతున్నది.ఈ కుటుంబాలకు మహిళా సంఘంలో గ్రూప్ తరపున అప్పు ఉందని తల్లికి వందనం డబ్బులు ఇవ్వకుండా స్టేట్ బ్యాంక్ అధికారులు నియంతగా వ్యవహరిస్తూ ఖాతాదారులను భయభ్రాంతులకు గురి చేస్తూ బయటికి పొమ్మని నీకు ఎవ్వరికైనా చెప్పుకో పో అని నియంతగా మాట్లాడుతూ చులకనగా చూస్తూ హేళనగా మాట్లాడుతున్నారని ప్రభుత్వ గైడ్లైన్స్ ప్రకారం కాకుండా నేను చెప్పింది చట్టం మేం చెప్పిందేది న్యాయం అని దురంకారంతో సలకం చెరువు స్టేట్ బ్యాంక్ అధికారులు వ్యవహరిస్తూ. ప్రభుత్వం చెప్పిన విధంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను తుంగలోకి తొక్కేసి వివరిస్తున్నారు.ఈ కుటుంబాలు బ్యాంక్ అధికారులని అడిగితే. సలకం చెరువు స్టేట్ బ్యాంక్ మేనేజర్ స్టేట్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ఎస్బిఐ గైడ్లైన్స్ ప్రకారం కాకుండా వీరు సొంత అజెండాతో సొంత గైడ్లైన్స్ ప్రకారం. ఎస్బిఐ లో ఉండే ఖాతాదారులందరినీ మోసం చేస్తూ. ఖరీఫ్ లో రైతులకు పంటలకు విత్తనం టైం లో ప్రభుత్వం ఐదు ఎకరాలు ఉన్న రైతుకు మూడు లక్షల వరకు రుణం మంజూరు చేయమంటే. ఏ ఒక్కక రైతు కూడా 3లక్షల ఇవ్వకుండా పెంచిన దాఖలాలు లేవు. మరియు రైతులకు ఎస్బిఐ గైడ్లైన్స్ ప్రకారం 3లక్షల వరకు లోను ఇస్తుంటే. గతంలో కూడా ఖాతాదారులు అనేక అనేక మాటలతో దుర్భాషలాడుతూ గురి చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే సలకం చెరువు ఎస్బిఐ మేనేజర్ మీద ఫీల్డ్ ఆఫీసర్ మీద చర్యలు తీసుకుని వీరిపై క్రిమినల్ కేసు నమోదు చేసి. ప్రభుత్వం నుంచి వచ్చిన తల్లికి వందనం.ఉపాధి హామీ పనులు బిల్లులు సంక్షేమ పథకాలను వారి ఖాతాలోకి జమ చేస్తూ. ఎస్బిఐ అధికారులు వెంటనే తల్లికి వందనం డబ్బులు ఇప్పించాలని కోరుతూ. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంగా తెలియజేస్తున్నాము. కుల్లాయప్ప రామకృష్ణ వెంకటశలిమి. నాగయ్య. లాల్ మునయ్య. తదితరులు పాల్గొనడం జరిగింది.

# బాగా చదివి మీ తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకురండి చదివే బాధ్యత మీది ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది

## ఆడపిల్లల జోలికి వస్తే తిరగబడండి.అండగా నేనుంటాన పరిటాల సునీత







**అనంతపురం :** ఆహ్లాదకర వాతావరణంలో సాగిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం కొందరు గైర్హాజరు కావడంపై, పాఠశాలల్లో నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే సునీత ఆగ్రహంప్రైవేటు పాఠశాలల కంటే ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తున్నాం.వీటిని సద్వినియోగం చేసుకుని బాగా చదివి మీ తల్లిదండ్రులకు, మీ ఊరికి మంచి పేరు తీసుకురావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మెగా పీటీఎం 2.0 కార్యక్రమాలు రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో జరిగాయి. కనగానపల్లి మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, రామగిరి మండల కేంద్రంలోని ఏ.పీ.మోడల్ పాఠశాల జూనియర్ కళాశాలలో జరిగిన పీటీఎం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు ఆమెకు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు.ముందుగా పాఠశాలలో ఉన్న పరిస్థితులన్నీ పరిశీలిం చారు.ఆతర్వాత విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎంత మంది పిల్లల తల్లిదండ్రులు వచ్చారన్నది ఆరా తీశారు. పిల్లలకు సంబంధించిన ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. అలాగే రామగిరి మోడల్ స్కూల్ లో వాటర్ ప్లాంట్ లేదని చెప్పగా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా 10రోజుల్లో ఏర్పాటు చేస్తామన్నారు.అలాగే సీసీ రోడ్లు కూడా మంజూరు చేస్తామన్నారు.విద్యార్థులు, వారి తల్లిదండ్రు లతో కలిసి ఆటల పోటీల్లో పాల్గొన్నారు. టగ్ ఆఫ్ వార్ లో ఎమ్మెల్యే సునీత తాడు లాగుతూ అందర్నీ ఉత్సాహపరిచారు పాఠశాల కళాశాల టాపర్స్ కి 5వేల నుంచి 2వేల వరకు నగదు బహుమతి ప్రదానం చేశారు. ఆటల పోటీల్లో భాగంగా విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు మొక్కలతో పాటు గ్రీన్ పాస్ పోస్టులను కూడా అందజేశారు. కనగానపల్లి కేజీబీవీలో ఉన్న పరిస్థితులపై ఎమ్మెల్యే సునీత ఒకింత అసహనం వ్యక్తం చేశారు. పిల్లల్లో క్రమశిక్షణ తక్కువగా ఉందని. ఉపాధ్యా యులు కూడా నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని చెప్పినా.పట్టించు కోలేద న్నారు. ఇది వైసీపీ ప్రభుత్వం కాదని.ఇక్కడున్నది ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నది గుర్తుంచుకోవాలన్నారు. విద్య కోసం ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉందని అదే సమయంలో నిర్లక్ష్యంగా ఉంటే సహించేది కూడా ఉండదన్నారు. మరోవైపు తల్లిదండ్రుల సమావేశం ఉందని ముందస్తుగానే సమాచారం ఇచ్చినా కొందరు హాజరు కాకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. మీ పిల్లల భవిష్యత్ కోసం ఏడాదిలో ఒక్క రోజు కేటాయించలేరా అని ప్రశ్నించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పిల్లలు ఎలా చదువుతున్నారు వారి నడవడిక ఎలా ఉంది, వారు ఎందులో రాణిస్తున్నారు ఇలాంటి విషయాలు తెలుసుకునేందుకు మెగా పేరెంట్స్ మీట్ పెట్టారన్నారు ఇక్కడ ఎవైనా లోపాలు ఉంటే తెలుసుకోవచ్చని.మీ పిల్లలను కూడా మార్చే అవకాశం ఉంటుందన్నారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ 13వేల చొప్పున సాయం అందించారన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా కానుక కిట్లు కూడా అందజేశామన్నారు. అదే గత ప్రభుత్వంలో అన్నింటిపై జగన్ ఫోటో పెట్టుకుని రాజకీయం చేశారన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలన్న లక్ష్యంతోనే మంత్రి నారా లోకేష్ పని చేస్తున్నారన్నారు.పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని డొక్కా సీతమ్మ పేరుతో సన్న బియ్యంతోనే భోజనం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు విద్యార్థులు కూడా శ్రద్ధగా చదువుకోవాలన్నారు.మీ ధ్యాస చదువు, ఆటల మీద తప్ప మరే ఇతర వాటిపై ఉండకూదన్నారు ముఖ్యంగా అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని మీతో ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తే పాదరక్షలతోనే సమాధానం చెప్పాలని.. మీకు అండగా నేనుంటానన్నారు. రామగిరి మండలంలో ఇలాంటి ఒక సంఘటన జరిగితే వైసీపీ నాయకులు ఆ కుటుంబం గురించి గుచ్చి గుచ్చి చెబుతూ హింసించారన్నారు. అందుకే ఇలాంటి వాటికి అవకాశం ఇవ్వకుండా ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా వారి మీద నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. కష్టపడి చదవడం మీ బాధ్యత అయితే.. మీరు చదివిన చదువులకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత మాది అన్నారు. ఇందులో భాగంగానే రాప్తాడు ప్రాంతంలో రేమాండ్ పరిశ్రమ తీసుకొచ్చామనిమండలానికి ఒకటి ఇలాంటివి తీసుకొస్తామన్నారు.విద్యార్థులకు ఏ చిన్న ఇబ్బంది లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు

## శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గ దేవి దేవాలయంలో ఘనంగా శాకాంబరి నవరాత్రి ఉత్సవాలు..

**పదవ తేదీన జరిగే అమ్మవారి ముగింపు ఉత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలి**



**కరీంనగర్** పట్టణం కిసాన్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ విజయదుర్గ దేవి ఆలయంలో శాకాంబరి అమ్మవారి ఆషాడ మాస నవరాత్రి ఉత్సవాలు అంగరంగవైభవంగాజరుగుతున్నాయి. శాకాంబరి ఉత్సవాల్లో భాగంగా ఈనెల పదవ తేదీ , చివరి రోజున శాకాంబరి అమ్మవారి విశేష అలంకరణ దర్శనం ,మహా హారతి లను వైభవంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది. శాకాంబరి ఉత్సవాలు అంటే అమ్మ వారిని శాఖాహారంతో అలంకరించి పూజించే ఒక పండుగ అని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఇది ఆషాడ మాసంలోనే వస్తుందని, ఉత్సవాలలో అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పండ్లు , ఆకుకూరలతో అలంకరించడం జరుగుతుందని తెలిపారు. శాకంబరి ఉత్సవాలు ఆహార భద్రత,పంటల సమృద్ధి, ప్రకృతి యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తాయన్నారు. ఈ ఉత్సవాలకు అశేష సంఖ్యలో తరలివచ్చే భక్తులు అమ్మవారితో తమ బంధాన్ని పెంచుకుం టారని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు. పదవ తేదీన జరిగే నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్యక్రమాలను సమస్త భక్తులు విజయవంతం చేసి, అమ్మవారి ఆశీర్వాదం పొందాలని విజ్ఞప్తి చేశారు.

## అల్లూరి జిల్లాలో మెగా పేరెంట్స్ డే



**అడ్డతీగల :** అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం గొండోలు పంచాయితీ సారంపేట గ్రామం లో ఈరోజు గురువారం అనగా మెగా పేరెంట్స్ డే జరిగింది. పేరెంట్స్ అంగన్వాడి టీచర్ మసరి వరలక్ష్మి. ఎస్ఎంసి. సింగోజి సుధా శ్రీ. ఆశ వర్కర్. స్కూల్ యాజమాన్యం గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## తల్లిదండ్రులు సమావేశంలో పాల్గొన్న సర్పంచ్ కురువ చాముండేశ్వరి



**హొళగుంద :** హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామం లో ఎంపీపీ ()ఉర్దూ పాఠశాల జడ్పీ కన్నడ పాఠశాల తల్లితండ్రులు ఆత్మీయ సమావేశం కార్యక్రమం లో సర్పంచ్ కురువ చామండిశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు తల్లితండ్రులు పేరు ఉపాధ్యాయులు పాఠశాల గ్రామం పేరు నిలబట్టాలి విద్యార్థులు విద్యర్థి దశలో సామజిక సేవ ఫల్గొన్నాలి తల్లితండ్రులు పాఠశాల పథకాలు విద్య ప్రమాణలు పాఠశాల గురించి తెలుసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యాక్షుడు యస్ కె గిరి ప్రధాన ఉపాధ్యాయులు మధుసూదన్ రావు పోతురాజు ధనుంజయ వెంకటేష్ పాఠశాల చైర్మన్లు లక్ష్మి లక్ష్మీకాంత్ ఫల్గొన్నారు

## గణపవారిగూడెంలో భూమి రిజిస్టర్



**ఏలూరు :** లింగపాలెం మండలం అన్న పని లేని వారి గూడెం శివారు రామ మైన గణపవారి గూడెం శివారు రీ సర్వే లో బాగంగా ఫైనల్ ఆర్ ఓ ఆర్ గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగిన ది సదరు గ్రామ సభ లో తాసిల్దార్ నజీముల్లాషా. వీఆర్వో శ్రీను,బాబు గ్రామ పెద్దలు ,సర్పంచ్ రవీంద్ర పాల్గొనడం జరిగింది

## ఘనంగా విద్యుత్ కాలనీలో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం



**కుందుర్పి :** కుందుర్పి మండల కేంద్రంలోని విద్యుత్ కాలనీలో నిర్వహించిన మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం సందర్భంగా వక్తులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరి యు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులలో నైపుణ్యం పెంచడానికి,సృజనాత్మకత పెంచడానికి, విద్యార్థులకు భవిష్య త్తుకు బంగారు బాట వేయడానికి ఈ మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ మీటింగ్ ఎంతో ఉప యోగపడుతుందని సర్పంచ్ మారుతి ఈశ్వరి,రామ్మూర్తి తెలిపారు.అంతేకాకుండా సమాజంలో ఎవరూ ఏ వృత్తి చేపట్టినా,వారిని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని,విద్యతోనే దేనినైనా సాధించవచ్చు అని చెప్పారు అలాగే ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ తల్లికి వందనం అనే అంశంపై ద్వారా వివరిస్తూ పిల్లల ద్వారా తల్లులకు పాదాభివందనం పిల్లలను సెల్ఫోన్లకు దూరంగా ఉంచి పిల్లలకు క్రమశిక్షణ నేర్పించాలని తల్లిదండ్రులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారుతీశ్వరి రామ్మూర్తి, మాజీ జెడ్పిటిసి రాజగోపాల్, ఎంపీటీసీ గంగమ్మ ఎస్ఎంసి చైర్మన్.ఎస్ బి రాఘవేంద్ర, ఉపాధ్యాయులు, పిల్లలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మేఘ పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేశం



**ఏలూరు జిల్లా** :ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం లింగాపాలెం మండలం కొత్తపల్లి గ్రామం లోని హై స్కూల్ నందు మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ మీటింగ్ లో పాల్గొని మీటింగ్ కి వచ్చిన తల్లితండ్రులు కి టీచర్ లకి పిల్లలకి భోజనం ఏర్పాట్లు చేయించి దగ్గర ఉండి విజయవంతం చేసిన కొత్తపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు శాకమూడి శ్రీను

# మానవ వనరులు నైపుణ్య నిధులు కావాలి

**(11 జూలై "ప్రపంచ లేదా అంతర్జాతీయ జనాభా దినోత్సవం" సందర్భంగా)**

నేడు ప్రపంచ జనాభా దాదాపు 8.2 బిలియన్లు లేదా 820 కోట్లు చేరింది. 1800ల్లో ప్రపంచ జనాభా 1 బిలియన్ ఉండగా, 1987లో 5 బిలియన్ల మార్కు దాటడం, 2011లో 7 బిలియన్లు చేరడం చూసాం. 2025లో ప్రపంచ జనాభా 8.2 బిలియన్లకు చేరడం, 2030 నాటికి 8.5 బిలియన్లకు పెరగడం, 2050 నాటికి 9.7 బిలియన్లు కావచ్చని అంచనా వేస్తున్నారు. 2050 నాటికి ప్రపంచ జనాభాలో 66 శాతం వరకు పట్టణ జనాభా మాత్రమే ఉండవచ్చు. నేడు భారత జనాభా 1.464 బిలియన్లు లేదా 146.4 కోట్లు చేరి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాల జాబితాలో వరుసగా భారత్(146.4 కోట్లు), చైనా(141.6 కోట్లు), అమెరికా(34.7 కోట్లు), ఇండోనేషియా(28.6 కోట్లు), పాకిస్థాన్(25.5 కోట్లు), నైజీరియా(23.8 కోట్లు), బ్రెజిల్(21.3 కోట్లు), బంగ్లాదేశ్(17.6 కోట్లు), రష్యా(14.4 కోట్లు), ఇథియోపియా(13.6 కోట్లు) అను దేశాలు ఉన్నాయి అత్యధిక జనసాంద్రత కలిగిన దేశాల జాబితా లో మకావ్, మొనాకో, సింగపూర్, హాంకాంగ్ లాంటి దేశాలు ఉన్నాయి. 2025 జనాభా గణాంకాల ప్రకారం, భారత్‌లో అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రాల జాబితాలో యూపీ(24 కోట్లు), మహారాష్ట్ర(12.9 కోట్లు), బీహార్(12.7 కోట్లు), పశ్చిమ బెంగాల్(10 కోట్లు), ఎంపీ(8.7 కోట్లు),తమిళనాడు(8.2 కోట్లు), రాజస్థాన్(8.0 కోట్లు), కర్నాటక (7.3 కోట్లు), గుజరాత్(7.1 కోట్లు), ఏపీ(6.0 కోట్లు) లాంటి రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయి. రాష్ట్రాల జాబితాలో 3.85 కోట్ల జనాభాతో 12వ స్థానంలో తెలంగాణ నిలిచింది. తెలంగాణలోని 33 జిల్లాల్లో హైదరాబాద్? జిల్లా 39 లక్షలతో, ఏపీలోని 26 జిల్లాల్లో తూర్పు గోదావరి జిల్లా 51 లక్షలతో ముందు ఉన్నాయి.

**ప్రపంచ జనాభా దినం-2025 ఇతివృత్తం:**

11 జూలై 1987 రోజున ప్రపంచ జనాభా 500 కోట్ల లేదా 5 బిలియన్ల మార్కు చేరడానికి (ఐదు బిలియన్ల దినం లేదా ఫైవ్ బిలియన్ డే) గుర్తుగాప్రతి ఏట 11 జూలై రోజున ఐరాస సభ్య దేశాలు "ప్రపంచ లేదా అంతర్జాతీయ జనాభా దినోత్సవం" జరుపుకోవాలని 1990లో ఐరాస సర్వసభ్య సమావేశం తీర్మానించారు. ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలతో సంబంధం ఉన్న పలు సవాళ్లు, అవకాశాలను చర్చించడం, జనాభా పట్ల కనీస అవగాహన కల్పించడం, జనాభా ఒక మానవ వనరుగా తీర్చిదిద్దుకోవడం, సుస్థిరాభివృద్ధికి బాటలు వేయడం, ప్రజారోగ్యం పట్ల చర్యలు తీసుకోవడం, మానవాళి శ్రేయస్సుకు దోహదపడడం లాంటి అంశాలను చర్చించడం జరుగుతుంది. 2025 ప్రపంచ జనాభా దినం ఇతివృత్తంగా "ఆరోగ్యకర కుటుంబాల నిర్మాణానికి యువతను తయారు చేయడం" అనబడే అంశాన్ని తీసుకొని యువశక్తి ప్రాధాన్యాన్ని గుర్తించడం, పునరుత్పత్తి హక్కులను కల్పించడం,లింగ సమానత్వ సాధన, మాతాశిశు ఆరోగ్యం, పేదరిక నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ యువతను శక్తివంతులుగా/నైపుణ్య విద్య కలిగిన వారుగా మార్చడం లాంటి విషయాలను అవగాహన పరచడం జరుగుతుంది.

**ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమాలు:**

జనాభా పెరుగుదలతో సుస్థిరాభివృద్ధి సాధించడం, వనరుల నిర్వహణ,జనాభా పెరుగుదలను నియంత్రించడం లాంటి చర్యలు నిరంతరం కొనసాగాలి.ప్రభుత్వాలు, పౌర సమాజం చేయి చేయి కలిపి నాణ్యమైన నైపుణ్యతతో కూడిన విద్య, ఆరోగ్య సంరక్షణ,ఉద్యోగాల కల్పన, కుటుంబ నియంత్రణ లాంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు రచించి,అమలుకు పూనుకోవాలి.ఆర్థిక అస్థిరత,వాతావరణ ప్రతికూల మార్పులు, జనాభా మార్పులను అధ్యయనం చేసుకుంటూ జనాభాను ఒక సంపదగా భావిస్తూ అడుగులు ముందుకు వేయాలి. అధిక యువ జనాభా ఉండడంతో యువతకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చి సుస్థిరాభివృద్ధికి పూనాదులు వేసే అవకాశాలను ఇవ్వాలి. ప్రపంచ జనాభా దినం వేదికగా విద్యాలయాల్లో జనాభాకు సంబంధించిన పోటీలను నిర్వహించడం, ఉపన్యాసాలు, చర్చలు, సెమినార్లు, సాంస్కృతిక ప్రదర్శనలు, వైద్య శిబిరాలు, యువజన కార్యక్రమాలు, అధిక జనాభా వల్ల ఎదురయ్యే సవాళ్లు, పలు దేశాల మధ్య సమన్వయంతో మేలుచేసా కార్యక్రమాలు నిర్వహించపచ్చు. పపంచ జనాభా దినం మనకు ఒక హెచ్చరిక కావాలి. మన జనాభా మన శక్తిగా మారాలి. యువతకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాలకు కూడా సమాంతరంగా ప్రాధాన్యం ఇవ్వాలి. నైపుణ్యంతో కూడిన విద్యకు ప్రపంచ స్థాయిలో డిమాండ్ ఉన్నది. నైపుణ్యం లేని విద్య వృర్థం అని తెలుసుకోవాలి. యువ భారతంగా పిలుస్తున్న భారత్‌కు యువశక్తి ఇంధనం మాత్రమే ప్రగతి చక్రాల పరుగులకు ఊతం ఇవ్వాలి. మన అధిక జనాభా మన భవితకు వరం కావాలి. నైపుణ్య విద్య లేని మన యువ జనాభా ఒక శాపంగా మారుతుంది. యువశక్తి నిర్వీర్యం అయితే దేశాభివృద్ధి కుంటుపడుతుంది. అత్యధిక జనాభా కలిగిన భారత్‌లో యువశక్తి కూడా 60 శాతానికి పైగా ఉన్నది. మనకు మాత్రమే అపూర్వ ఆస్తిగా ఉన్న జనాభా భారతమాత సుస్థిరాభివృద్ధికి రాచబాటలు వేయాలి. జనాభా శాపం కాదని, అది వరం మాత్రమే అని రుజువు చేయాలి. "యువ భారత్ సంపన్న భారత్" అని నినదించాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# సనాతన హిందూ మతం విశ్వ శాంతిని కోరుతోంది - శ్రీమాన్ బ్రాహ్మనందగిరి స్వామీజీ

**కరీంనగర్ :** హిందూ మతం సనాతనమైనది, విశ్వ శాంతిని ఆకాంక్షించే ఏకైక మతం అని కరీంనగర్‌లోని పరందామాశ్రమానికి చెందిన శ్రీ శ్రీ బ్రహ్మనందగిరి స్మామిజీ అన్నారు. ఈ రోజు వ్యాస పూర్ణిమ శుభ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ విభాగం నిర్వహించిన కార్యక్రమంలో స్వామీజీ గారికి పాద పూజ చేసి, గురు పరంపరకు నిదర్శనంగా శాలువాతో సత్కరించి పూలు, పండ్లు, దక్షిణ సమర్పించి ఆశీస్సులు తీసుకున్న సందర్భంగా ప్రవచనం చేసి మాట్లాడుతూ, నాటి గురువులు దక్షిణా మూర్తి, విశ్వా మిత్రుడు, వ్యాస మహర్షి, శంకరాచార్య లాంటి ఎందరో మహా గురువులు సత్య ధర్మాల మార్గాలను హితబోధ చేశారని, అలాంటి గురువులు చూపిన బాటన నడవడమే కలియుగ మానవాళి కనీస బాధ్యత అని హితబోధ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రిన్సిపాల్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మహా భారతం, 18 పురాణాలు, వేదాలను నాలుగు విభాగాలుగా సామవేదం, ఋగ్వేదం, అథర్వవేదణ, యజుర్వేదాలుగా విభజించి తర్వాత మానవ తరాలకు అందించారని గుర్తు చేశారు. గురువులకు గురువైన వేద వ్యాస మహర్షి సప్త చిరంజీవుల్లో ఒకడిగా మనతోనే ఉన్నాడని తెలిపారు. గీత మందిరానికి చెందిన శ్రీ శ్రీ విష్ణు సేవానందరగిరి స్వామి గారికి గురు వందనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డితో పాటు విహెచ్‌పి బాధ్యులు విహెచ్‌పి గోరక్ష రాష్ట్ర కమిటీ సభ్యులు కోమళ్ల రాజేందర్ రెడ్డి, రాష్ట్ర గోరక్ష కమిటీ మెంబర్ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, ఏ విద్యాసాగర్ జిల్లా కార్యదర్శి, సహ కార్యదర్శి తోట రాజెందర్, గుండా రాధాకిషణ్ స్వామి, విహెచ్‌పి జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని గురువులను పాద పూజ చేశారు.





# ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన హజరత్ షేర్‌అలీ బాబా దర్గా

**రేపు సందల్ మహెూత్సవం..ఎల్లుండి ఉర్సు ఉత్సవాలు ఉత్సవాలు జయప్రదం చేయాలని దర్గా కమిటీ అధ్యక్షుడు వాజిద్ అలీ**

**కరీంనగర్** :నగరంలోని 8వడివిజన్ అలుగునూర్ రెవెన్యూ పరిధిలోని తీగల వంతెన ప్రక్కనగల హజ్రత్ సయ్యద్ షేర్ అలీ బాబా 62వ ఉర్సు ఉత్సవాలను జయ ప్రదం చేయాలని దర్గా కమిటీ అధ్యక్షుడు వాజిద్ పిలుపుని చ్చారు. ఈఉర్సు ఉత్సవాల్లో భాగంగా శనివారం సందల్ మహెూత్సవం ఉంటుందని, ఆదివారం ఉర్సు ఉత్సవాలతో కార్యక్రమం ముగుస్తుందన్నారు. గత 61 సంవత్సరాలుగా షాసాహబ్ మొహల్ల నుంచి సందల్ గంద లేపనం మహెూత్సవం ర్యాలీగా కేబుల్ బ్రిడ్జి మీదుగా దర్గాకు చేరుకుంటుందని చెప్పారు. గతంలో శాసహబ్ వీధికి చెందిన దివంగత హాజీరాబీ సందల్ గంధ లేపనంను తీసుకెళ్లే వారని, ఆమె మరణాంతరం ఆమె వారసులైన మహమ్మద్ అబ్దుల్ బారి వసీంతో పాటు దర్గా కమిటీ అధ్యక్షుడు వాజిద్ అలీ, మొహసీబోద్దీన్ మొయిజ్ ఆధ్వర్యంలో ఈఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉరు సు ఉత్సవాలకు వచ్చే వందలాదిమంది ప్రజలకు, ప్రతియేటా షాసాహబ్ వీధికి చెందిన సయ్యద్ నదిముద్దీన్ ఖాద్రీ ఆయన సోదరుల తరఫున అన్నదాన కార్యక్రమం ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్ బేగ్, నదీమోద్దీన్ ఖాద్రి, ఫహీమోద్దీన్, మున్నా, ఆయుబ్ ఖాన్, సలీం, అలీ తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్

**ఏలూరు జిల్లా** :లింగపాలెం మండలం రంగాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కళాశాల లో తల్లితండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుని విద్యార్థులకు పాఠశాల పాఠ్యపుస్తకములు బోధనే కాకుండా జనరల్ నాలెడ్జి, మరియు ఉన్నత స్థాయికి వెళ్ళటానికి బాటలు వేయాలి విద్యార్థులకు చదువు. లేకపోతే జీవితం లేదు, విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి అంటే చదువు ఒక్కటే మార్గం.తల్లితండ్రులు తమ పిల్లలు పట్ల బాధ్యతగా ఉండాలని,పాఠశాల కళాశాల నుండి విషయాలు ఎప్పుడుకప్పుడు తెలుసుకోవాలి.గూడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులకు తెలియజేయాలి.రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం ద్వారా విద్యార్థులకు ఎంమేలుజరుగుతుంది.విద్యార్థుల ఎలా చదువుతున్నారు,పాఠశాల, కళాశాల, హాజరు శాతం పేరెంట్స్ మీటింగ్ ద్వారా తల్లితండ్రులకు తెలుస్తుంది.సమాజంలో విద్యార్థులు ఎలా నడవాలి, ఎటువంటి ప్రవర్తన కలిగి ఉండాలి ఎలా ముందుకు వెళ్లాలి అనేది ఉపాధ్యాయులు తెలియజేయాలి.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటానికి రాష్ట్ర ప్రభుత్వం విద్య శాఖ మంత్రి నారా లోకేష్ రాజీపడటం లేదు.విద్యార్థులకు మధ్యాహ్నం డొక్కా సీతమ్మ పథకం ద్వారా సన్న బియ్యం భోజనం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కు అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది. లింగపాలెం మండలంలో తల్లికి వందనం సంబంధించి విద్యార్థిని విద్యార్థులకు కోటి 30 లక్షలు అందించాలని ఆ డబ్బులు తల్లుల అకౌంట్లో జమ చేశారని అన్నారు ప్రతిభ అవార్డులు లింగపాలెం నుండి నలుగురికి రావడం జరిగిందని అన్నారు. అనంతరం మొక్కలను విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రంగాపురం సర్పంచ్ మునునూరి రాము. మాజీ మండల పార్టీ అధ్యక్షులు గరిమల్ల చలపతిరావు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు ఓబిళ్ళ లేని శేషగిరిరావు. నాయకులు బొల్లిన పుల్లారావు.బొంతు సుబ్బారావు ఇనుగంటి సుధీర్ బాబు.మాధవరావు. మధు. ఎంఈఓ రామారావు పాఠశాల హెచ్ఎం వెంకటరత్నం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# ధర్మాజీ గూడెం శ్రీ విద్యా హై స్కూల్ లో మెగా పేరెంట్స్ కలయిక




**ఏలూరు జిల్లా :** మిడ్ మెగా పేరెంట్స్ మీట్ 2.0లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శ్రీవిద్య హై స్కూల్ ధర్మాజీగూడెంలో ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. రత్నాకర్ రావు కరస్పాండెంట్ . సాయి సునంద , విట్నెస్ అధికారులు అయిన మహిళా పోలీసులు . కృష్ణవేణి గారు, . భాను తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.విద్యార్థులతో తల్లిదండ్రులకు సన్మానం చేయించి మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో తల్లిదండ్రులను అలరించారు.

# భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు



**ఎల్బీనగర్:** చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీలోని శ్రీ లక్ష్మీ నారాయణ సేవాసమితి ప్రాంగణంలో గురుమాతా శ్రీ దివ్యశ్రీ రమణ చక్రవర్తుల వారి ప్రత్యేక పర్యవేక్షణలో గురు పౌర్ణమి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా సుదర్శన హెూమము, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్య భగవానుడి నుంచి ఉద్భవించిన సుదర్శన చక్రం ఆయుధానికి 1008 రూపంతో కూడిన అంచులు ఉన్నాయని, సుదర్శన చక్రాన్ని కోటి సూర్య ప్రభల శక్తిని కలిగి ఉంటుందన్నారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందగా భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి డైరెక్టర్ వెంకటరమణ చార్యులు, ఆనంద్ మసాలా అధినేత శివానంద అగర్వాల్, గోపి దేని చంద్రశేఖర రావు, హిమారెడ్డి, డాక్టర్ శివప్రసాద్, జిగిని పావని, తీగల సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా మందిరంలో దేప సురేఖ భాస్కర్ రెడ్డి ప్రత్యేక పూజలు



**ఎల్బీనగర్:** మహేశ్వరం నియోజకవర్గంలోని రామకృష్ణపురం డివిజన్లో అల్కాపురి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా డివిజన్ మాజీ కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సాయిబాబా స్వామివారిని దర్శించుకుని హారతులు సమర్పించి. ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు... ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్ చైర్మన్ తలాటి రమేష్ నేత, ప్రధాన అర్చకులు జయంత్, సందీప్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



# సాయిబాబా మందిరంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పూజలు

**ఎల్బీనగర్:** గురుపౌర్ణమి సందర్భంగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దిల్ సుఖ్ నగర్ లోని సాయిబాబా మందిరం లో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సీఏ లీగ్‌లో రాణించిన సిరికొండ కౌశిక్



**హైదరాబాద్:** హైదరాబాద్ క్రికెట్ సంఘం ( హెచ్ సి ఏ) ఏ 2 బి లీగ్ క్రికెట్ మ్యాచ్ లో సలీం నగర్ క్లబ్ కెప్టెన్ సిరికొండ కౌశిక్ ( కెప్టెన్) సెంచరీ తో (119) అదరగొట్టాడు. గాడ్స్ X1 తో జరిగిన మ్యాచ్ లో సలీంనగర్ క్లబ్ టాస్ గెలిచి కెప్టెన్ కౌశిక్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు.

# క్యాంప్ ఆఫీస్‌లో ఎల్‌వోసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



**వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామానికి చెందిన సంగు లిఖిత కు, రెండు లక్షల రూపాయలు ఎల్‌వోసి చెక్కు ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, అందజేసినారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చి ట్టెడి జనార్ధన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, మత్స్య గిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్,మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, కొత్త కాపునర్సిరెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు



**తొర్రూరు:** డివిజన్ కేంద్రంలో ఓంకారేశ్వరి నిలయ ప్రాంగణంలో శ్రీ సాయి సంతోషి మందిరంలో నెలకొని ఉన్న సాయినాధునికి గురువారం రోజున గురు పూర్ణిమ పురస్కరించుకొని ఘనంగా వేడుక లు నిర్వహించారు.సాయినాధునికి ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ అభిషేకాలు భక్తులచే ప్రత్యేక గోత్ర నామార్చనలు ఆలయ అర్చకులు రేణి గుంట్ల శివప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణలు చేసి నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీ సాయి భక్తి మండలి ఆధ్వర్యంలో మహా అన్నదానం చేశారు. బాబాకు సాయంత్రం 6 గంటలకు 10 గంటలకు ప్రత్యేక హారతులు ఇచ్చారు. రాత్రి భజనలు పల్లకి సేవ ,హారతి సేవలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు తమ్మెర లక్ష్మీ నరసింహ రావు, ఇమ్మడి రాంబాబు, రాజు మణికుమార్, శ్రీనివాస్, చీదర శ్రీనివాస్ కళావతి, చంద్రమౌళి, అనిల్ సురేశ్,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# గుడి ఆవరణలో చెత్తాచెదారాన్ని శుభ్రపరచిన హెచ్‌పీసీఎల్ సిబ్బంది



**ఘట్కేసర్:** హిందుస్థాన్ పెట్రోలి యం కార్పొరేషన్ లిమిటెడ్ చర్లపల్లి రిసీవింగ్ స్టేషన్ వారు స్వచ్ఛతా పఖ్వాడా కార్యక్రమంలో భాగం గా మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ శివాలయం ఆవరణలో గురువారం భారీ పరిశుభ్రత డ్రైవ్‌ను నిర్వహించారు పోచారం శివాలయం చెరువు గుడి ఆవరణలో చెత్తా చెదారం 70 మంది హెచ్పీసీఎల్ సిబ్బంది వ్యర్థాలు, చెత్త తీసివేసి శుభ్రపరిచారు హెచ్పిసిఎల్ రిసీవింగ్ స్టేషన్ ఇన్చార్జ్ అనుజ్ శ్యాంబెహరిలాల్ మాట్లాడుతూ జూలై 1 నుండి 15 వరకు స్వచ్ఛతా పఖ్వాడాను నిర్వహిస్తోంది అని. సమాజం నుండి ఇంత భారీ స్పందన రావడంతో మేము చాలా సంతోషిస్తున్నాము అని స్వచ్ఛతా పఖ్వాడా అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదు అని సామూహిక బాధ్యత మనందరి బాధ్యత " అని అన్నారు ఈ కార్యక్రమంలో హెచ్పిసిఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీల మహా ధర్నా విజయవంతం చేయాలి

**స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధత కల్పించాలి. చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గడీల కుమార్ గౌడ్**



**నల్లగొండ:** హైదరాబాదులోని ఇందిరా పార్క్ లో ఈనెల 15న జరిగే బీసీల మహాధర్నాలను విజయవంతం చేయాలని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గడీల కుమార్ గౌడ్ కోరారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని బీసీ ప్రతినిధుల ఫోరం కోరింది. ఈ సందర్భంగా కుమార్ గౌడ్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్ సగర లు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈనెల15న ఇందిరా పార్క్ లో జరిగే బీసీల మహాధర్నా పోస్టరును గురువారం జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో ఆవిష్కరించారు.గత ఎన్నికల కామారెడ్డి డిక్లరేషన్లో స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మించి, బీ సీ ల ఓట్ల తో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కారని పేర్కొన్నారు.బీసీ సామాజిక మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని33 శాతం మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు అవకాశం కల్పించాలని అన్నారు.మాట తప్పి ఎన్నికలు జీ.ఓ ల ద్వారా నిర్వహించాలని చూస్తే బిసి వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లలో 42 శాతం బీసీలకుఅవకాశం ఇవ్వాలన్నారు. బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో చేపట్టే మహా ధర్నాకు బీసీ బిడ్డలు,వార్డ్ మెంబర్ నుండి ఎమ్మెల్యే,ఎంపీ ల వరకు రాష్ట్రం లోని అన్ని రాజకయపార్టీలు అన్ని సంఘాలు పెద్దయెత్తున పాల్గొనాలని ఈ వారు కోరారు.ఈ కార్యక్రమంలో కనగల్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కదారి కృష్ణ,మాజీ కౌన్సిలర్ దండంపెల్లి సత్తయ్య,చింతల యాదగిరి, నల్లగొండ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నారగోని నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను చైతన్య పరిచేందుకు రాష్ట్ర వ్యాప్త పర్యటనలు



**ఎల్బీనగర్:** బీసీలను చైతన్య పరచడంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేసి సభలు సమావేశాలు నిర్వహిస్తామని మన ఆలోచన సాధన సమితి (మాస్) రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు తెలిపారు.మన ఆలోచన సాధన సమితి (మాస్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం నాగోల్ లోని మాస్ ప్రధాన కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కార్యనిర్వాహకుల చైతన్య సదస్సు సమీక్షా, భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించడం జరిగిందన్నారు. 37 నియోజకవర్గాలలో ఆగస్ట్ 3 న, గ్రామగ్రామాన రెండో విడత జెండా ఆవిష్కరణ నిర్వహించాలని నియోజకవర్గాలను జోన్ల పరంగా విభజించి రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు బాధ్యతలను అప్పగించామన్నారు. జండా ఆవిష్కరణ కార్యక్రమంతో రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలలో బీసీ భావజాలం బలంగా వ్యాప్తి జరుగుతుందని అన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా మాస్ లోని గౌరవ అధ్యక్షులకు, పెద్దలకు కటకం నర్సింగ్ రావు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గడ్డం నరసింహ గౌడ్, పూస నరసింహ బేస్త, దేవేందర్, గుండ్ల ఆంజనేయులు గౌడ్, పంతంగి విట్టలయ్య గౌడ్, గునిగంటి చంద్రశేఖర్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, శ్రీనివాసులు యాదవ్, గోద మల్లికార్జున్ గౌడ్, విద్యాసాగర్, పెండం లక్ష్మణ్ నేత, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు నమోదు చేసుకోవాలి: ఆర్డీఓ జగదీశ్ రెడ్డి



**సరూర్ నగర్:** ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని కందుకూరు ఆర్డీవో జగదీశ్ రెడ్డి అన్నారు. గురువారం సరూర్నగర్ లోని జ్యోతి క్లబ్ నందు బూత్ స్థాయి అధికారుల ఎన్నికల శిక్షణా శిబిరం కందుకూరు ఆర్డీఓ జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో సరూర్ నగర్ మండలం తహసీల్దార్ వేణుగోపాల్ సారథ్యంలో నిర్వహిం చారు.ఈ సందర్భంగా వారికీ రెవిన్యూ అధికారులు నజర్ నక్షా, ప్రవర్తన నియమావళి, కొత్త ఓటర్ల నమోదు,మరణించిన వారి ఓటర్ల తొలగింపు, 18 ఏళ్ల వారికి ఓటు హక్కు కల్పించడం, పోలింగ్ బూత్ లో బూత్ స్థాయి ఏజెంట్లతో సమన్వయం కలిగి ఉండాలని, తన పోలింగ్ బూత్ లోని పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఓటరుకు అవగాహన కల్పించాలని, ఓటు హక్కు కలిగి చిరునామా మారిన వారిని గుర్తించడం, వికలాంగులకు, వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ కలిగేలా సహాయపడే విధానం, ఎన్నికల నియమావళి గురించి బూతు స్థాయి అధికారులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఎడిట్ ఆఫీసర్ వెంకట్, సరూర్నగర్ తహసిల్దార్ వేణుగోపాల్, ఏఎంసి శ్రీనివాసరావు, నాయబ్ తహసీల్దార్ జంగయ్య, ఆర్ఐ సహదేవ్ రెడ్డి, సూపర్వైజర్లు ఆనంద్ కుమార్, మకత్ లాల్, చెవుల నవీన్, ప్రవీణ్, నవీన్, రెవిన్యూ, జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్

**మల్లాపూర్:** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే,జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ ఆదేశాలతో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభానికి రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు, గురుకులాల మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.... మల్లాపూర్ మండలంలో వేలాదిమంది కార్యకర్తలతో ర్యాలీగా తరలివచ్చి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు గజమాలతో సత్కరించారు బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం సంతోషదా యకమన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి నీరాజనం పలుకుతున్నారని, తెలంగాణ దొంగల పాలయింది. ఎప్పుడెప్పుడు ఈ కాంగ్రెస్ పార్టీ దరిద్రం వీడుతుందో అని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. స్థానికల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గ్రామ గ్రామాన విజయ దుందుభి మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ అన్యా యమైందని రేవంత్ రెడ్డి తొడగొట్టి అంటే కేటీఆర్ అన్ని ఆధారాలతో ప్రెస్ క్లబ్ కి వెళితే రేవంత్ రెడ్డి తోకముడిచిందని అన్నారు.కాంగ్రెస్ కు పాలించే సత్తా లేదని అర్థమైందని అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి మంగళారతులతో నీరజనం పలుకు తున్నారని అన్నారు. దురదృష్టవశత్తు బిజెపి కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై ప్రజలను,రైతులను కష్టాల పాలు చేస్తున్నారాని అన్నారు .డబుల్ ఇంజన్ సర్కార్ అంటూ బిజెపి డ్రామాలాడు తుందని నిధులన్ని గుజరాత్‌కు మళ్ళిస్తుందని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ వస్తుందని బి ఆర్ ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. జిల్లాస్థాయి బి ఆర్ ఎస్



నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడని తండ్రిని చంపిన కూతురు





**ఘట్కేసర్:** వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని ఓ కూతురు తన తల్లి, ప్రియుడితో కలిసి కన్న తండ్రినే అత్యంత దారుణంగా హత్య చేసింది. కల్లులో నిద్రమాత్రలు కలిపి తాగించాక.. ముఖంపై దిండుతో అదిమిపెట్టి చంపేందుకు ప్రయత్నించారు.అయినా.. చావకపోవడంతో ఛాతిపై పిడిగుద్దులు గుద్దారు. ఇంకా కొన ఊపిరితో కొట్టుమిట్టాడు తుండగా.. తాడుతో ఉరి బిగించి హత్య చేశారు. డెడ్?బాడీని ఇంట్లోనే దాచిపెట్టి.. ప్రియుడితో కలిసి కూతరు సెకండ్ షో సినిమాకు వెళ్లింది. అర్ధరాత్రి దాటాక శవాన్ని తీసుకెళ్లి చెరువులో పడేశారు. డెడ్?బాడీపై గాయాలు ఉండటంతో పోలీసుల దర్యాప్తులో దొరికిపోయారు మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ఎదులాబాదులో గుర్తుతెలియ మృతదేహం లభ్యమైన సంగతి తెలిసిన విషయమే ముగ్గుబస్తీకి చెందిన వడ్లూరి లింగం (45) సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. ఇతని భార్య శారద జీహెచ్ఎంసీలో స్వీపర్. వీళ్ల కూతురు మనీషాకు పెండ్లయి ఇద్దరు పిల్లలున్నారు. ఈమె తన భర్త కంచర్ల రమేశ్?ను వదిలి మల్కాజిగిరికి చెందిన మహ్మద్ జావేద్(24)తో కలిసి మౌలాలీలో ఉంటున్నది. ఇది తండ్రి లింగంకు నచ్చలేదు. అతను కల్లుకు బానిసకావడంతో రోజూ తాగి వచ్చేవాడు. కూతురు ఇంటికి వచ్చినప్పుడల్లా భార్య, బిడ్డలను వివాహేతర సంబంధం గురించి ప్రశ్నిస్తూ వేధించేవాడు. దీంతో తండ్రి తమకు అడ్డువస్తున్నాడని భావించిన కూతురు అతన్ని చంపాలని నిర్ణయించుకుంది. తల్లి, ప్రియుడికి విషయం చెప్పి ప్లాన్ వేసింది ఈ నెల 6న మధ్యాహ్నం లింగంకు ఇంట్లోనే కల్లులో నిద్రమాత్రలు కలిపి ఇచ్చారు. అయినా, లేచి తిరుగుతుండడంతో తల్లీ కూతుళ్లు మళ్లీ వైన్స్ కు వెళ్లి మద్యం తీసుకొచ్చారు. ఆ మందును మహ్మద్ జావేద్ .. లింగంతో కూర్చొని తాగించాడు. మద్యం మత్తులోకి జారుకోగానే జావేద్.. లింగం ముఖంపై దిండు అదిమిపెట్టగా చేతులను కూతురు, కాళ్లను భార్య చున్నీతో పట్టుకున్నారు. అయినా, ఊపిరి ఆగకపోవడంతో జావేద్ అతడి ఛాతిపై పిడుగుద్దులు కురిపించాడు. అయినా, ప్రాణం ఉండడంతో మెడకు తాడుతో ఉరి బిగించి చంపేశారు. ప్రాణం పోయిందని నిర్ధారించుకున్న తర్వాత కూతురు తన ప్రియుడితో కలిసి సెకండ్?షో సినిమాకు వెళ్లింది. అర్ధరాత్రి సినిమా పూర్తయ్యాక ఎదులాబాద్?కు క్యాబ్ బుక్ చేశారు. డెడ్?బాడీపై కల్లు, లిక్కర్ చల్లారు. క్యాబ్ డ్రైవర్ ఏమైందని ప్రశ్నించగా.. ఫుల్లుగా తాగి స్పృహ కోల్పోయాడని చెప్పారు. తల్లి, కూతురు డెడ్?బాడీతో క్యాబ్?లో ఎక్కగా, జావేద్ మాత్రం బైక్ పై బయలుదేరాడు. ఊరు రాకముందే ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువు దగ్గర ఆపారు ఎందుకని అడిగితే 'మా నాన్న బాగా తాగాడు కదా..ఇలా వెళ్తే ఊరిలో పరువు పోతుంది.. ఇక్కడ కొంచం బట్టలు మార్చి.. లేపుకుని తీసుకువెళ్తాం' అని చెప్పి పంపించారు. తర్వాత లింగం వేసుకున్న సెక్యూరిటీ గార్డు షర్ట్?ను విప్పి అక్కడే పడేశారు. తర్వాత డెడ్?బాడీని చెరువులో పడేసి వెళ్లిపోయారు. 7వ తేదీన ఉదయం చెరువులో శవం తేలడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

# ప్రపంచ మానవాళికి గురువే దైవం

**భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి ఉత్సవాలు**



**హనుమకొండ:** సృష్టిలో గురువు అనే పదాన్ని సంబోధించేది భారతదేశంలోనే, సనాతన ధర్మంలో సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ సాక్షాత్ జగద్గురు దగ్గర నుండి బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులందరితో కలిపి వారందించిన గురు పరంపరలో అందించిన తత్వాన్ని గురు వ్యవస్థ అంటారని శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ చైర్మన్ త్రిపురనేని గోపీచంద్ అన్నారు. గురువారం ములుగు రోడ్ లోని శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివానంద గురు సాక్షిగా వేదమంత్రోచ్చారణలతో పుష్పాలంకరణ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం త్రిపురనేని గోపీచంద్ మాట్లాడుతూ వేదంతాలు, పురాణాల సిద్ధాంతాల ప్రకారం గురువు స్థానాన్ని దైవంశ సంబోధకుడిగా భావిస్తామని తెలిపారు. ప్రతి వ్యక్తికి మార్గదర్శకుడు గురువే అని సంబోధించాడు. కోరిన కోరికలు ఫలించక పోతే మంచిదన్నారు, అలాగే కోరిన కోరికలు ఫలించేదుంటే అతి జాగ్రత్తగా ఉండి దానిని సద్వినియోగపర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సాయి నారాయణ, సోమరామయ్య, మాదారపు సదాశివుడు, నరేష్, కుమార్, ఉమా శంకర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ బంగారు బోనం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి సమర్పణ.



**హరి బౌలి:** ఆషాడ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా సప్తమాతృకల-సప్త బంగారు బోనం సమర్పణలో భాగంగా భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్ ఆధ్వర్యంలో హరిబౌలి శ్రీ అక్కన్న మాదన్న దేవాలయం లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వివిధ కళాకారుల నృత్యాల నడుమ భాజా భజంత్రీల తో జోగిని నిషా క్రాంతి. నృత్యాల తో సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయానికి (5)వ బంగారు బోనంతో పాటు పట్టు వస్త్రాలు. ఓడిబియ్యంతో బయలుదేరారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్ మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతులతో పాటు పాడి పంటలు పచ్చగా ఉండాలని కోరుతూ అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి దేవాలయాలకు చెందిన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులు ఫుట్ పాత్‌లను ఆక్రమిస్తే కఠిన చర్యలు

### ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం



**సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా ఎస్పీ కే నరసింహ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ పరిసర ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా ఫుట్ పాత్ ల పై ఉన్న పండ్ల దుకాణాలను, ఫ్లెక్సీ బోర్డులను తొలగించడం జరిగింది. ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ.. సూర్యాపేట పట్టణ రద్దీ దృష్ట్యా బాటసారులకు ఇబ్బంది కలగకుండా , ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయడం కోసం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.

## అర్హులందరికీ న్యాయం చేస్తాం




**సిద్దిపేట:** లబ్ధిదారు లందరికీ ఇందిర మ్మ ఇండ్లు అందజేస్తామని డీసీసీ జనరల్ సెక్రెటరీ ముస్తాబ్ మున్నా అన్నారు. మొదటి విడతలో ఇండ్లు రానివారు ఆందోళన చెందొద్దని.. రెండో విడతలో అర్హులకు ఇండ్లు వచ్చేలా కృషి చేస్తామని చెప్పారు. నియోజ కవర్గ ఇన్ ఛార్జి పూజల హరికృష్ణ, టౌన్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆదేశాలతో జిల్లా కేంద్రం లోని 40వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లకు గురువారం ముగ్గు పోశారు. ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలందరికీ న్యాయం జరుగుతుందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దుల్లా పరుగులు పెట్టిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ శ్రీనివాస్, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం



**రాప్తాడు:** రాప్తాడు మండల కేంద్రంలో ఉన్నటు వంటి మండల ప్రజా పరిషత్ స్కూల్ నందు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల వాళ్లు చదువు తున్న తీరు పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎటువంటి సమస్య అయినా పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని కావున మీ పిల్లల చదువు విషయాన్ని ఎప్పటికీ అప్పుడు తెలియపరిచే విధానమే మీటింగ్ యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు.ఎంఈఓ కుల్లాయప్ప మాట్లాడుతూ నీకు ఎటువంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తేవాలని ,మేము తక్షణమే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని పిల్లల తల్లిదండ్రులకు అడిగి తెలుసుకున్నారు.వైద్య అధికారిని శ్రావణి మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య పరిస్థితిని పరీక్షించి, వారు వయసు తగ్గట్టుగా ఎత్తు బరువు ఉన్నారా లేదా అని చెక్ చేసుకోవడం జరుగుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కుల్లాయప్ప, సూపర్వైజర్ అరుణమ్మ, ఏఎన్ఎం లీలావతి, వైద్యాధికారిని శ్రావణి, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాస్టల్ వసతి ఏర్పాటు చేయాలి



**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాస్టల్ వసతి ఏర్పాటు చేయాలని, మారుమూల గ్రామాల నుండి విద్యార్థినీ విద్యార్థులు రావడానికి సరైన రవాణా సౌకర్యం సక్రమంగా లేనందున చాలామంది విద్యార్థులు చదువుకు దూరమైతున్నారని, గతంలో ఎంతో మంది విద్యార్థులకు ఉన్నత చదువులు అందించిన జూనియర్ కళాశాల నేడు విద్యార్థులు లేక వెలవెలబోతుందని, కార్పొరేట్ కళాశాలలు వచ్చిన తర్వాత కళాశాల భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతున్నదని, కళాశాలకు పూర్వ వైభవం రావాలంటే హాస్టల్ వసతి కల్పించాలని రామన్నపేట మండలానికి చెందిన బిజెపి నాయకులు పల్లపు దుర్గయ్య రాజ్యసభ సభ్యులు, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యను కలిసి వినతి పత్రం అందించారు.

# అత్యంత అరుదైన జబ్బుకు చికిత్స

### ప్రపంచస్థాయి చికిత్సతో రోగి ప్రాణాలు కాపాడిన యశోద హాస్పిటల్స్ వైద్య బృందం

**నల్లగొండ:** అత్యాధునిక వైద్యరంగంలో యశోద హాస్పిటల్స్ ముందుందని డైరెక్టర్ కోరుకంటి పవన్,యూనిట్ హెడ్ కె.శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ చిదుర లు తెలిపారు.నల్గొండ జిల్లా చిట్యాల మండలం కేంద్రానికి చెందిన గౌరు అరుణ కుడి భుజం లో తీవ్రమైన నొప్పి,వాపుతో రక్తనాళాల సమస్యలతో క్లిష్టమైన పరిస్థితుల్లో హాస్పిటల్లో అడ్మిట్ అయ్యారని,అరుణకు యశోద హాస్పిటల్ అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ అత్యవసర వైద్య చికిత్స విభాగం డాక్టర్లు 23 గంటల్లో మెరుగైన చికిత్స అందించి ప్రాణాలను కాపాడారు.శుక్రవారం హైదరాబాద్ రోడ్డులోని మనోహరమ హోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మలక్ పేట యశోద ఆసుపత్రి వైద్య బృందాల అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలకు ,ఆస్పత్రిలో అందించే ఆధ్యాదునిక,వైద్య పరిజ్ఞానంతో కూడిన సేవలకు ఓ తార్కాణం అని తెలిపారు.రక్తనాళాల వ్యాధులతో బాధపడే రోగులకు అత్యవసర పరిస్థితులు ఎప్పుడు ప్రాణాంతకమైనవేనని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. శరీరంలో నిశ్శబ్దంగా ఇవి పెరుగుతూ,ఉన్నపలంగా ఒక్కసారిగా రక్తనాళాలు పగలడం వల్ల తీవ్రమైన నొప్పి కలిగి, అత్యంత రక్తస్రావం వల్ల రోగి ప్రాణాలు పోయే ప్రమాదం హెచ్చుగా ఉంటుందని చెప్పారు. సకాలంలో సరైన వైద్య చికిత్సను అందించకపోతే రోగి ప్రాణాలకు తీవ్రస్థాయిలో ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు.యశోద హాస్పిటల్ లో అన్ని శాఖల్లో ఆధునిక వైద్య సేవల సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రంజిత్ కుమార్ ఆనంద మాట్లాడుతూ వాస్క్యులర్, రెండో వాస్క్యులర్ సర్జన్ నేతృత్వంలో ఫెమోరల్ ఆర్టరీ శస్త్ర చికిత్స జరిపి స్టంటు వేశామని అన్నారు. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రంగ సంతోష్ కుమార్ మాట్లాడుతూ అత్యాధునిక వైద్య నిపుణులైన రేమాటలాజి, కార్డియాలజీ వైద్య బృందాల సమన్వయంతో అతి తక్కువ సమయంలో రోగి పరిస్థితి చక్క పడిందని ఆయన చెప్పారు. మలక్పేట యశోద హాస్పిటల్ లో వైద్య శాఖల నిపుణుల సహకారంతో ఇమ్యునోతెరపి, అనీష్యో గులాంట్స్, పోషకార




చికిత్సలు,శరీర ద్రవ సంతులనం తదితర విభాగాల సమర్థులైన వైద్య బృందాల చేత సమర్థవంతమైన చికిత్స ద్వారా, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు పూర్తిస్థాయి ఆరోగ్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.వాసు కిరణ్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లేజర్ ట్రీట్మెంట్ సేవలు ప్రారంభం

**సూర్యాపేట:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొట్టమొదటి లేజర్ ట్రీట్మెంట్ సెంటర్ ను బంగారమ్మ ఆశీస్సులతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గణేష్ ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ ఎం.మీనాక్షి తెలిపారు. బుధవారం ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లేజర్ సెంటర్ కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో పాత శ్రీదేవి బార్ సమీపంలోని గణేష్ ఆసుపత్రిలో లేజర్ సెంటర్ ను ఏర్పాటు చేసి విజయవంతంగా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ లేజర్ సెంటర్లో హైడ్రాఫిషియల్, డయోలైజర్, క్యూస్విచ్ ఎండియర్ లేజర్, రిమూవల్ కార్బన్లైజర్ ఫీల్, పిఆర్పి మెత్ తెరపి, గ్రోత్ ఫ్యాక్టర్ తెరపి, లేజర్ డెర్మట్




థెరపీ, లేజర్ లైట్ థెరపీ, పిఆర్పి మీసో తెరపి, కోటరీ కెమికల్ రిడక్షన్ ఫీల్స్, హెయిర్ రిడాక్షన్ వంటి లేజర్ తెరపి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ లేజర్ సెంటర్ ద్వారా జుట్టు రాలడం వంటి సమస్యలకు చెక్ పెట్టడంతో పాటు బట్ట తలపై జుట్టు పెరిగేలా చేసేందుకు అవకాశం ఉందన్నారు. అలాగే మొటిమలు,మచ్చలు, మొహంపై ఘాట్ల తో పాటు అవాంచిత రోమాలను తొలగించడం జరుగుతుందన్నారు. ఇలాంటి ట్రీట్మెంట్ కు జిల్లా వాసులు హైదరాబాద్ వంటి మహా నగరాలకు వెళ్లకుండా ఇక్కడ మన ప్రాంతంలోనే లేజర్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లేజర్ సెంటర్ ద్వారా చేసే అన్ని రకాల చికిత్సలను సూర్యాపేట జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం రవీందర్, హాస్పిటల్ స్టాఫ్ శేఖర్, నరేందర్, పాషా, స్వాతి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

**పాలచర్ల:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం కార్యక్రమాన్నిఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు ,మండల ఇంచార్జ్ ధర్మవరపు మురళి సూచనల మేరకు రాప్తాడు మండలం పాలచర్ల గ్రామంలొ ఎంపీపీ పాఠశాల నందు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు లు మాట్లాడుతూ పిల్లలకు క్రమశిక్షణ చదువులు పట్ల అవగాహన కార్యక్రమం విషయాలు తల్లిదండ్రులకు వివరిం చడం జరిగింది.అదేవిధంగా మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి ఆదేశాల మేరకు పిల్లలకు టిడిపి నాయకుల సమక్షంలో పుస్తకాలు ,నోట్స్ బుక్స్ పంపిణీ చేయించారు,ప్రతి పిల్లల చేత ఒక్క మొక్క నాటించడం జరిగింది, పాలచర్ల ముత్యాలప్ప మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్లో ప్రైవేట్ స్కూల్ కన్నా అన్ని రకాల వసతులు ప్రభుత్వం కల్పించిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోపాల్,రాప్తాడు మండలం టిడిపి ఎస్సీ సెల్ కన్వీనర్ పాలచర్ల ముత్యాలప్ప, స్కూల్ చైర్మన్ బాల పెద్దన్న, రామ కమిటీ అధ్యక్షుడు గవ్వల నరేష్, రామ్మోహన్ రెడ్డి , ఫీల్డ్ అసిస్టెంట్ పవన్ గంజే, రాము ,నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు అన్నదానం




**నార్కెట్ పల్లి:** గురు పౌర్ణమి రోజున శిరీష గురువైన నందిని నాయకమ్మా పేరు మీదిగా మనం స్వచ్ఛంధ సంస్థ లో 315 రోజున 100 మందికి నిరుపేదలకు, నిస్సహా యులకు, బాటసారులకు, అన్నదానం చేయడం జరిగింది.శిరీష మాట్లాడుతూ ఈ పుణ్యకార్యం లో నేను కూడా ఉండాలి అని చాలా రోజుల నుండి అనుకున్నాను ఈ రోజు నెరవేరింది.అన్నదానం జరిపించడం వలన మనసుకు ఎంతో సంతోషాన్ని కలిగించింది అని, అనుకున్న ప్రతి లక్ష్యం విజయం వైపు ముందుకు వెళుతున్నది అని చెప్పారు,315 రోజుల నుండి ఏకాదటిగా ప్రతిరోజు అన్నదానం జరుపటం గొప్ప నిబద్ధత వున్నా శకల్పం అని తెలియజేసారు. ఇలాగే మీ %ఢ% మనం అందరం ప్రతి కార్యానికి నిరుపేదలకు, ఇతరుల కడుపు నిండేలా కార్యక్రమం చేపట్టాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాధికా, మహి, సితార తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీని సందర్శించిన జిల్లా వైద్యాధికారి



**నెల్లికుదురు:** మానుకోట జిల్లా నెల్లికుదురు మండలం కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్ గురువారం సందర్శించారు. రిజిస్టర్ లను పరిశీలించారు.ఓపి విభాగం విజిట్ చేశారు.టిబి క్యాంపు నిర్వహణ తీరును చూశారు.ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ మాట్లాడుతూ.. వర్షాకాలమైనందున సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసూతులను పెంచాలన్నారు. కార్యక్రమంలో స్థానిక మెడికల్ ఆఫీసర్ శారద, హెల్త్ అసిస్టెంట్ వీరన్న, ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది ఉన్నారు.

## అంబర్పేట ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు



**హైదరాబాద్ :** గురు పౌర్ణమి సందర్భంగా అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తన సతీమణి కాలేరు పద్మ తో కలిసి భాగ్ అంబర్పేట్‌లోని శ్రీ శిరిడీ సాయి బాబా ఆలయం ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి , ఆలయ కమిటీ సభ్యులు, డివిజన్ ప్రెసిడెంట్ చంద్రమోహన్ , బీఆర్ఎస్ నాయకులు శ్రీరాములు ముదిరాజ్, మిర్యాల రవీందర్, రమేష్ నాయక్, శ్రీహరి, బాబు యాదవ్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో అన్నదానం




**ఘట్కేసర్:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోచారం మున్సిపాలిటీ వ్యాప్తంగా గురుపౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి గురువులను గురు దైవాన్ని పూజించిన పుణ్యం జరుగుతుందని భక్తుల నమ్మకం బాబా నామ స్మరణతో సాయిబాబా ఆలయాలు పులకించింది. గురుపౌర్ణమి నేపథ్యంలో ఇష్టదైవాన్ని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు పోచారం మున్సిపాలిటీ పరిధిలోని చౌదరిగుడా సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని బాబాను దర్శించుకున్నారు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బైరు రాములు రమాదేవి స్థానికులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## సాయిరామ దేవాలయంలో ప్రత్యేక పూజలు



**కోరుట్ల:** కోరుట్ల పట్టణంలో గల శ్రీ సాయిరామ దేవాలయంలో గురు (వ్యాస) పౌర్ణమి సందర్భంగా సాయి నాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈసందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం భక్తుల సౌకర్యం కొరకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కొబ్బరి కాయ కొట్టి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు ఆలయ కార్యనిర్వహణాధికారి కే.కాంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు ఆలయ ధర్మకర్తలు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.


## గురు పౌర్ణమి వేడుకల్లో ఉప్పల శ్రీనివాస్ గుప్తా



**నాగోల్:** గురు పూర్ణిమ సందర్భం గా నాగోల్ లోని జైపూరికాలనీ సాయిబాబా దేవాలయంలో గురు పూర్ణిమ వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త, ఐ వి ఎఫ్ ప్రధమ మహిళ ఉప్పల స్వప్న పాల్గొని అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ సాయి నాధుని ఆశీస్సులు అందరి మీద వుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొలను వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రంజిత్, రాములు, సోమయ్య, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లార్డ్స్ మ్యూజియంలో సచిన్ టెండూల్కర్ చిత్రపటం ఆవిష్కరణ

**లండన్:** లార్డ్స్ మైదానంలో ఉన్న ఎంసీసీ మ్యూజియంలో ఇవాళ లెజెండరీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఇంగ్లండ్, ఇండియా మధ్య మూడో టెస్టు జరుగుతున్న నేపథ్యంలో సచిన్ చిత్రపటాన్ని ప్రదర్శించారు. స్టువర్ట్ పియర్సన్ రైట్ ఈ చిత్రపటాన్ని వేశారు. 18 ఏళ్ల క్రితం తీసుకున్న ఓ ఫోటో ఆధారంగా ఆయిల్ పేయింట్స్‌తో దీన్ని వేశారు. ఈ ఏడాది చివరి వరకు మ్యూజియంలో సచిన్ చిత్రపటం ఉంటుంది. ఆ తర్వాత దీన్ని పెవలియన్‌కు మార్చనున్నారు. గతంలో భారత మేటి క్రికెటర్లు కపిల్‌దేవ్, బిషన్ సింగ్ బేడీ, దిలీప్ వెంగ్‌సర్కర్ల పోట్రేట్లను కూడా పియర్సన్ వేశాడు. లార్డ్స్‌లో తన చిత్రపటాన్ని ఉంచడం గౌరవంగా భావిస్తున్నట్లు టెండూల్కర్ చెప్పాడు. 1983లో కపిల్‌దేవ్ వరల్డ్‌కప్ గెలిచిన సమయంలో.. తొలిసారి లార్డ్స్ స్టేడియాన్ని చూశానని, ఆ సందర్భం తన కండ్లల్లో ఉండిపోయిందని, ఇప్పుడు తన



చిత్రపటం లార్డ్స్‌లో ప్రదర్శించడంతన క్రికెట్ కెరీర్‌ను గుర్తుకు తెస్తున్నట్లు సచిన్ తెలి పాడు. ఎంసీసీ క్లబ్‌లో ప్రస్తుతం మూడువేల ఫో టోలు ఉన్నాయి. దాంట్లో300వరకుపోట్రేట్లు ఉన్నాయి.

# లార్డ్స్ టెస్టులో బరిలోకి మిస్టరీ బౌలర్ బుమ్రా


ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో మూడో టెస్టుకు టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా సిద్ధమయ్యాడు. లార్డ్స్ వేదికగా మూడో టెస్టు మొదలుకానున్నది. ఈ మ్యాచ్‌లో బుమ్రా తిరిగి బరిలోకి దిగనున్నాడు. వర్క్‌లోడ్ కారణంగా బుమ్రా బర్మింగ్‌హామ్ టెస్టు మ్యాచ్‌కు దూరమయ్యాడు. మ్యాచ్ అనంతరం బుమ్రా మూడో టెస్టుకు అందుబాటులో ఉంటాడని రెండో టెస్ట్ అనంతరం కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పష్టం చేశాడు. ఈ మ్యాచ్ కోసం బుమ్రా నెట్స్‌లో బాగానే కష్టపడ్డాడు. సుమారు 45 నిమిషాల పాటు బౌలింగ్ చేశాడు. అనంతరం లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్, త్రోడౌన్ స్పెషలిస్ట్‌తో బ్యాటింగ్ సైతం ప్రాక్టీస్ చేశాడు. సిరీస్ మొదలయ్యే ముందు ఇంగ్లండ్ టూర్‌లో బుమ్రా కేవలం మూడు టెస్టులకు మాత్రమే ఆడుతానని చెప్పిన విషయం తెలిసిందే. లీడ్స్ టెస్ట్‌లో బుమ్రా ఆడగా.. రెండో టెస్టుకు విశ్రాంతి తీసుకున్నాడు. ప్రస్తుతం ఈ సిరీస్‌లో 1-1తో ఇరుజట్లు సమానంగా ఉన్నాయి. ఇక భారత జట్టు మూడవ టెస్ట్‌కు భారీగానే కసరత్తు చేసింది. ప్రాక్టీస్ సెషన్‌లో ముమ్మరంగా పాల్గొంది. బుమ్రా ఎంతో ఉత్సాహంగా కనిపించగా.. సహచరులతో చర్చలు కూడా జరిపాడు. ఇదిలా ఉండగా లార్డ్స్ టెస్ట్‌లో బుమ్రాను ప్రసిద్ కృష్ణ స్థానంలో జట్టులోకి రానున్నాడు. మరో వైపు అర్షదీప్ సింగ్ సైతం బాగానే సాధన చేశాడు. ఇక లార్డ్స్ పిచ్ బర్మింగ్‌హామ్ కంటే మరింత సవాల్‌గా నిలిస్తుందని క్రికెట్ పండితులు పేర్కొంటున్నారు. ఇద్దరు స్పిన్నర్లు, ముగ్గురు పేసర్లు, నాలుగో ఫాస్ట్ బౌలర్‌గా నితీష్‌కుమార్‌రెడ్డితో బరిలోకి దిగుతుందా? అనే ఆసక్తికరంగా మారంది. మూడో టెస్టుకు ముందు కెప్టెన్ గిల్, కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్, ఆకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్ ఈ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గోలేదు. సిరాజ్ తొలి రెండు మ్యాచ్‌లలో ఆడగా.. భారత బౌలర్లలో ఎక్కువ



ఓవర్లు వేసింది అతనే కావడం విశేషం. బౌలింగ్ కోచ్ పరవూరు ఆనందన్ మాట్లాడుతూ బుమ్రాతోపాటు సిరాజ్ వర్క్‌లోడ్‌ను సైతం మేనేజ్ చేయాల్సి ఉందన్నారు. ప్రతి బౌలర్‌కు తన శారీరక స్థితిని బట్టి వర్క్‌లోడ్ ఉండేలా చూసుకుంటామన్నారు.

# క్రికెట్ సంఘంలోనూ కక్ష రాజకీయం
# హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్ అరెస్ట్

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు తన కక్ష రాజకీయాలను విస్తరిస్తున్నది. నిన్నమొన్నటి వరకు కేవలం ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకొని కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడ్డ ప్రభుత్వం సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు పెడితే కూడా అరెస్టులు చేస్తున్న విషయం తెల్సిందే. అయితే, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇప్పుడు హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ)లో ఆధిపత్యం సాధించేందుకు ఏకంగా హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావుపై సీఐడీతో కేసు నమోదు చేయించి అదుపులోకి తీసుకున్నది. బుధవారం రాష్ట్ర సీఐడీ విభాగం పోలీసులు హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావును అదుపులోకి తీసుకొని విచారణ పేరుతో రాత్రి పోలీసు స్టేషన్‌లో పెట్టింది. ఇంకా అరెస్టు విషయాన్ని అధికారికంగా పోలీసులు ప్రకటించలేదు. ఐపీఎల్ టికెట్ల స్పాన్సర్లను టికెట్లు డిమాండ్ చేశాడన్న కారణంతో సీఐడీ పోలీసులు జగన్మోహన్ రావును ఆయన నివాసానికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ఇదీ ఆరోపణ ..సాధారణంగా క్రికెట్ స్పాన్సర్లు కొన్ని టికెట్లను క్రీడాకారులకు, క్రీడను నిర్వహించే స్టేడియం బాగోగులు చూసుకునే హెచ్‌సీఏకు ఇస్తుంటా యి. హైదరాబాద్‌లో జరిగే ఐపీఎల్ మ్యాచు లకు సంబంధించి అత్యధిక డిమాండ్ ఉన్న నేపథ్యంలో హెచ్‌సీఏ అధ్యక్షుడు తమకు సాధారణంగా ఇచ్చే టిక్కెట్లకు అదనంగా మరో పది శాతం టిక్కెట్లను ఇవ్వాలని సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్)ను కోరారు. అయితే, ఎస్‌ఆర్‌హెచ్ మేనేజ్‌మెంట్ హెచ్‌సీఏ అధ్యక్షుడి అభ్యర్థనను తోసిపుచ్చింది. దీనిపై హెచ్‌సీఏ, ఎస్‌ఆర్‌హెచ్‌ల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచాయి. ఇరుపక్షాల మధ్య భేదాభిప్రాయాలూ వచ్చాయి. చామాల, శివసేనారెడ్డి ఆనాడే చెప్పారు.. హెచ్‌సీఏ అధ్యక్షుడిగా జగన్మోహన్ రావు 2023 అక్టోబర్‌లో ఎన్నికయ్యారు. ఆ తర్వాత నెల రోజులకే రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ




అధికారంలోకి వచ్చింది. అంటే రాష్ట్రంలో, హెచ్‌సీఏలో ఒకేసారి అధికార మార్పిడి జరిగింది. రాష్ట్రంలో కొత్తగా అధికా రంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్‌సీఏపై ఆధిపత్యం చెలాయించాలని ప్రయత్నించింది. భువనగిరి ఎంపీ చామాల కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డ తొలినాళ్లలోనే ఉప్పల్ స్టేడియానికి వెళ్లి నానా హడావుడి చేశారు. తమ అనుచరుల పిల్లలను అండర్-16లో ఎంపిక చేయలేదని, తమ రికమండేషన్లు ఎందుకు పట్టించుకోవడంలేదని హెచ్‌సీఏపై ఆయన చిందులు తొక్కారు. ఇక ప్రస్తుత స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి ఏకంగా హెచ్‌సీఏపై అనేక సందర్భాల్లో ఆరపణలు చేయడంతోపాటు ఉప్పల్ స్టేడియం ఎదుట ధర్నా కూడా చేశాడు. వీరిద్దరూ అప్పుడే జగన్మోహన్ రావు పదవిలో ఎలా కొనసాగుతారో చూస్తామంటూ హెచ్చరించిన విషయం ఇక్కడ ప్రస్తావన్వాం. వీరి ఆరోపణల నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం హెచ్‌సీఏను లొంగదీసుకునే అంశంపై తీవ్ర కసరత్తు చేసింది. అంతేకాదు..ప్రభుత్వంలోని ముఖ్యనేత సోదరుడు ఎలాగైనా హెచ్‌సీఏలో పదవి దక్కించుకోవాలన్న ప్రయత్నాలు మొదలుపెట్టాడు. వీరికి జగన్మోహన్ రావు అడ్డంకిగా ఉండడంతోనే ఆయనను ఏదో ఒక కేసులో అరెస్టు చేసి భయపెట్టాలని చూస్తున్నదని పలువురు క్రీడాకారులు, క్రీడా సంఘాలవారు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీంట్లో భాగంగానే తొలుత విజిలెన్స్ విచారణ అని మొదలుపెటారని, ఇప్పుడు విజిలెన్స్ నివేదిక ఆధారంగా సీఐడీ కేసు చేసిందని చెప్తున్నారని పలువురు క్రీడాభిమానులు చెప్తున్నారు. వివేక్ ప్యానల్‌పై గెలువడమూ కారణమా..?ప్రస్తుతం రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో రాష్ట్ర మంత్రిగా ఉన్న గడ్డం వివేక్ వెంకటస్వామి ఆనాడు హెచ్‌సీఏలో తన ప్యానల్‌ను పెట్టారు. వివేక్ ప్యానల్ తరఫున అమర్‌నాథ్ అధ్యక్షుడిగా పోటీచేశారు. జగన్మోహన్ రావు హెచ్‌సీఏ ఎన్నికల్లో గడ్డం వివేక్ వెంకటస్వామి ప్యానల్ తరఫున నిలబడ్డ అమర్‌నాథ్‌పై విజయం సాధించారు. ఇది రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతలకు రుచించలేదన్న ప్రచారం కూడా ఉన్నది. ఇప్పుడు ఎలాగైనా సరే జగన్మోహన్‌రావును తప్పించి రాష్ట్ర ముఖ్యనేత క్రీడలతో ఏమాత్రం సంబంధంలేదని తన లని తాపత్రయపడుతున్నాడని చెప్తున్నారు.

# విరాట్, రోహిత్ రీ ఎంట్రీ బిగ్ అప్డేట్

భారత క్రికెట్ షెడ్యూల్‌లో అనూహ్యంగా ఏర్పడ్డ మార్పులు ఇప్పుడు మరో దేశానికి వరంగా మారేలా కనిపిస్తోంది. బంగ్లాదేశ్ టూర్ వాయిదా వల్ల ఆగస్టులో భారత జట్టు ఖాళీగా ఉండనుంది. అయితే ఇదే మూమెంట్?లో మరో దేశం ఓ ఆసక్తికర ప్రతిపాదనను బీసీసీఐకు పంపింది. అదే విండోలో మూడు వన్డేలు, మూడు టీ20లతో కూడిన వైట్‌బాల్ సిరీస్‌కు ప్లాన్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై బీసీసీఐ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో గతంలో టెస్ట్, టీ20ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు వన్డే ఫార్మాట్‌లో మళ్లీ జాతీయ జెర్సీ ధరించే అవకాశాలు ఉండొచ్చని భావిస్తున్నారు. రంగంలోకి శ్రీలంక క్రికెట్ బోర్డుటీమ్ఇండియా బంగ్లాదేశ్ మధ్య జరగాల్సిన మూడు వన్డేలు, మూడు టీ20లు కలిగిన టూర్‌ను బీసీసీఐ సెప్టెంబర్ 2026కి వాయిదా వేసింది. ఈ ఖాళీని పూరించేందుకు రెండు దేశాల క్రికెట్ బోర్డులు భారత బోర్డును సంప్రదించాయని సమాచారం. ఇందులో ఒకటి శ్రీలంక క్రికెట్ బోర్డుగా స్పష్టమైంది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బీసీసీఐలోని ఒక వర్గీయ అధికారి మాట్లాడుతూ "ఒకటి కాదు, రెండు బోర్డుల నుంచి మా వద్దకు



ప్రతిపాదనలు వచ్చాయి. ఆ విండోలో క్రికెట్ ఆడని జట్లు, భారత జట్టుతో సిరీస్‌కి సిద్ధంగా ఉన్నాయని తెలియజేశాయి" అన్నారు. రోహిత్ - కోహ్లీ రీ ఎంట్రీఈ టూర్ జరిగితే, గతంలో టెస్ట్, టీ20ల నుంచి తప్పుకున్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు వన్డే సిరీస్ ద్వారా తిరిగి జట్టులోకి అడుగుపెట్టే అవకాశం లభించవచ్చు. వారు ఇప్పటికీ 2027 వరల్డ్ కప్ లక్ష్యంగా వన్డే ఫార్మాట్‌లో కొనసాగుతున్నారు. ఇక ఈ తాత్కాలిక శ్రీలంక టూర్ జరిగినట్లయితే, వారిద్దరికీ మళ్లీ జాతీయ జెర్సీలో కనిపించే అవకాశం ఉంటుందని స్పోర్ట్స్ వర్గాలు భావిస్తున్నాయి. బీసీసీఐ ఈ విషయాన్ని త్వరలో అధికారికంగా ప్రకటించనుంది.

# 100 ఏళ్లైనా ఏఐతో ఆ స్థానాలను భర్తీ చేయడం సాధ్యం కాదు :బిల్‌గేట్స్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్. ప్రస్తుతం ఎవరి నోట విన్నా ఇదే మాట. ఇప్పుడు ఇది సర్వాంతర్యామి అయిపోయింది. ఎలాంటి ప్రశ్నకైనా ఇట్టే సమాధానం ఇస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లోనూ ఏఐ విస్తరించింది. దీంతో ఏఐ వినియోగం భారీగా పెరిగిపోయింది. ఇది మంచి విషయమే అయినప్పటికీ.. ఏఐ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగుల్లో అభద్రతా భావం పెరిగిపోయింది. చాలా కంపెనీలు తమ ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటించి.. వారి స్థానాల్లో ఏఐని వినియోగిస్తున్నారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఆందోళనల వేళ మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే 100 ఏళ్లైనా ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదన్నారు. అంతేకాదు కోడింగ్ పైనా ఏఐ ప్రభావం ఉండదని చెప్పారు. ఓ ఇంటర్వ్యూలో బిల్‌గేట్స్ మాట్లాడుతూ.. 'కృత్రిమ మేధ అనేది ప్రోగ్రామింగ్ రంగంలో మనిషికి ప్రత్యామ్నాయం కాలేదు. కేవలం ఒక సహాయకారిగా మాత్రమే పనిచేస్తుంది. ప్రోగ్రామింగ్‌లో క్లిష్టమైన సమస్యగా భావించేదాన్ని క్రియేటివ్‌గా పరిష్కరించాల్సి ఉంటుంది. ప్రోగ్రామింగ్‌లో అది సవాలుతో కూడుకున్న విషయం. మానవ మేధస్సు లేని యంత్రాలు (ఏఐ) అలా చేయలేవు' అని బిల్‌గేట్స్ వ్యాఖ్యానించారు. అదేవిధంగా కోడింగ్ అంటే కేవలం టైపింగ్ చేయడం కాదని.. చాలా లోతుగా ఆలోచించాల్సి ఉంటుందని బిల్‌గేట్స్ తెలిపారు. ఈ మేరకు భవిష్యత్తులో కోడింగ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్, బయాలజీ రంగాలకు ఆటోమేషన్ ముప్పు తక్కువేనని ఆయన అంచనా వేశారు.



# ఇన్‌కం ట్యాక్స్ 2025 కొత్త రూల్స్
# ఈ అప్‌డేట్ ప్రక్రియ తప్పనిసరి

మీరు ఇన్?కం ట్యాక్స్ ఫైల్ చేస్తున్నారా. అయితే ఓసారి కొత్తగా మారిన రూల్స్ గురించి తెలుసుకోండి మరి. ఎందుకంటే ఆదాయపు పన్ను శాఖ ఈ-ఫైలింగ్ పోర్టల్‌లో ఇమెయిల్ ఐడీ లేదా మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయడం.. ఇప్పుడు %ూ% ప్రమాణీకరణని తప్పనిసరి చేసింది. ఈ కొత్త విధానాన్ని భద్రతను పెంచడం, దుర్వినియోగాన్ని నివారించడానికి ప్రవేశపెట్టారు. ఇది ప్రస్తుతం పన్ను చెల్లింపుదారుల వివరాల గుర్తింపును నిర్ధారించడం కోసం అమలులోకి వచ్చింది. ఈ మార్పులు పన్ను వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చడానికి ఉద్దేశించినవి. ఎందుకు తప్పనిసరిఈ రూల్ అనధికార మార్పులను నిరోధించడానికి రూపొందించారు. ఆ క్రమంలో ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్‌కు %ూ% పంపబడుతుంది. దీనివల్ల నిజమైన ఖాతాదారుడు మాత్రమే సంప్రదింపు వివరాలను మార్చుకునే అవకాశం ఉంటుంది. ఇది ఖాతా హ్యాకింగ్ లేదా దుర్వినియోగ సందర్భాలను తగ్గిస్తుంది. దీంతోపాటు మోసగాళ్ల చేతిలో ఖాతాలు దుర్వినియోగం కాకుండా కాపాడుతుంది. ఈ చర్య డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా పన్ను దాఖలు, రీఫండ్ ప్రక్రియను మరింత సురక్షితంగా చేసేందుకు



ఉద్దేశించబడింది.కొత్త పాన్ కార్డ్ దరఖాస్తులకు ఆధార్ తప్పనిసరిజూలై 1, 2025 నుంచి కొత్త పాన్ కార్డ్ దరఖాస్తులకు ఆధార్ తప్పనిసరి చేశారు. దరఖాస్తుదారులు ఆన్‌లైన్ %ూ% ప్రమాణీకరణ పూర్తి చేయాలి. ఆధార్ లేకపోతే కొత్త పాన్ కార్డ్ జారీ చేయబడదు. గతంలో డేట్ ఆఫ్ బర్త్ లేదా ఇతర గుర్తింపు కార్డులతో పాన్ కార్డ్ కోసం హ్యాకింగ్ లేదా దుర్వినియోగఅప్లై చేసుకునే అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు ఆ ఆప్షన్ తొలగించబడింది. ఇప్పటికే పాన్ కార్డ్ కలిగి ఉండి, దానిని ఆధార్‌తో లింక్ చేయని వారు డిసెంబర్ 31, 2025 లోపు ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి. లేకపోతే, వారి పాన్ కార్డ్ నిరుపయోగంగా మారుతుంది. ఆలస్యంగా లింక్ చేస్తే రూ. 1,000 జరిమానా విధిస్తారు.


# ఫ్లాట్‌గా ట్రేడ్ అవుతున్న స్టాక్ మార్కెట్లు ఈ రోజు టాప్ స్టాక్స్ ఇవే.

అంతర్జాతీయ మిశ్రమ సంకేతాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తుండడంతో దేశీయ సూచీలు ఈ రోజు కూడా ఫ్లాట్‌గానే ట్రేడ్ అవుతున్నాయి. కాఫర్ దిగుమతులపై 50 శాతం సుంకం విధించడం, ఫార్మా ఉత్పత్తులపై కూడా భారీ పన్నులు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో ఆయా రంగాలు నష్టాల బాట పట్టాయి. మిగిలిన రంగాలు స్వల్ప నష్టాలతో కదలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ఊగిసలాడుతున్నాయి. బుధవారం ముగింపు (83, 536)తో పోల్చుకుంటే గురువారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత కాసేపు లాభాల్లో కదలాడింది. 83,742 వద్ద గరిష్టానికి చేరింది. ఆ వెంటనే నష్టాల్లోకి వచ్చేసింది. ప్రస్తుతం ఉదయం 10:20 గంటల సమయంలో సెన్సెక్స్




179 పాయింట్ల పాయింట్ల నష్టంతో 83, 356 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 64 పాయింట్ల నష్టంతో 25, 411 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో ప్రేస్టేజ్ ఎస్టేట్, గ్లెన్‌మార్క్, పేటీఎమ్, పవర్ ఫైనాన్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. పీఐ ఇండస్ట్రీస్, భారత్ డైనమిక్స్, ఐసీఐసీఐ లాంబార్డ్, ఇన్ఫోఎడ్జ్, టాటా మోటార్స్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 12 పాయింట్ల స్వల్ప లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 20 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.62గా ఉంది.

# అడ్డంగా బుక్కయిన టాలీవుడ్ సెలబ్రిటీస్



ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసిన కారణంగా ఏకంగా 29 మంది ఫిల్మ్ సెలబ్రిటీస్, సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్స్, యూ ట్యూబర్స్ పై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ఇ.సి.ఐ.ఆర్. ను ఫైల్ చేసింది. పబ్లిక్ గాంబ్లింగ్ యాక్ట్ 1867ను ధిక్కరించినందుకు వీరిని ఈ సెక్షన్ కింద బుక్ చేసింది. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు పంజాగుట్ట, మియాపూర్, సైబరాబాద్, సూర్యాపేట, విశాఖపట్నంలో వీరిపై ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేశారు.పోలీసులు కేసు ఫైల్ చేసిన జాబితాలో విజయ దేవరకొండ మొదలు కొని ఎంతోమంది ప్రముఖ నటీనటులు ఉన్నారు. జంగ్లీ రమ్మీ, ఎ 23, జీత్ విన్, పారి మ్యాచ్, లోటస్ 365 తదితర సంస్థలు వీరికి వాటిని ప్రమోట్ చేసినందుకు భారీ మొత్తాన్ని పారితోషికంగా ఇచ్చినట్టు పోలీసులు భావిస్తున్నారు. వీరందరికీ త్వరలోనే సమన్లు జారీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే ఇందులో కొందరు తెలియక తప్పు చేశామని అంగీకరిస్తే, మరికొందరు తమ అగ్రిమెంట్ గడువు పూర్తి అయినా... తమ ప్రకటనలు సదరు సంస్థలు వాడుకున్నాయని వాపోయారు. మరికొందరు తాము ప్రచారం చేసిన బెట్టింగ్ యాప్స్ అధికారికమైనవేనని తెలిపారు. అయితే ఫణీంద్ర శర్మ, వినయ్ వంగల వంటి వారి నుండి వచ్చిన ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకుని పోలీసులు ఈ కేసును టేకప్ చేశారు. అలానే పులి కుమార్ రెడ్డి అనే వ్యక్తి ఈ బెట్టింగ్ యాప్స్ ను నమ్మి తాను ఏకంగా మూడు కోట్ల రూపాయలను పోగొట్టుకున్నానని ఫిర్యాదు చేశాడు. వినోదం లేదా సామాజిక సేవ పేరుతో బెట్టింగ్ యాప్స్ ను నిర్వహించడాన్ని కూడా తప్పుపడుతూ ఎఫ్.ఐ.ఆర్. లో కేసు నమోదు చేశారు.అందిన సమాచారం ప్రకారం వీరందరిపై ఎఫ్.ఐ.ఆర్. నమోదు అయినట్టుగా తెలుస్తోంది. అందులో రానా దగ్గుబాటి , ప్రకాశ్ రాజ్ , విజయ్ దేవరకొండ , మంచు లక్ష్మీ, ప్రణీత, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ళ, సిరి హనుమంతు, శ్రీముఖి, వైష్ణవి సౌందర్ రాజన్, వాసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నాయని పావని, నేహా పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్ ఖాన్, విష్ణు ప్రియ, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, శ్యామల, టేస్టీ తేజ, రీతు చౌదరి, బండారు శేషయాని సుప్రీత, కిరణ్ గౌడ్, సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్స్ అజయ్, సన్నీ, సుధీర్, యూ ట్యూబర్ లోకల్ బాయ్ నాని తో పాటు బెట్టింగ్ యాప్ మేనేజ్ మెంట్స్ పైనా ఎఫ్.ఐ.ఆర్. నమోదైందని సమాచారం.

# రాత్రికి రాత్రే 9 ప్రాజెక్ట్స్ నుంచి తీసేశారు



సాధారణంగా సినీరంగంలో నటీనటులుగా రాణించడం అంత సులభం కాదు. ముఖ్యంగా హీరోయిన్స్ అనేక అవమానాలు, సవాళ్లను ఎదుర్కొని.. ఇప్పుడు ఇండస్ట్రీలో రాణిస్తున్నారు. ప్రస్తుతం స్టార్ హోదాలో ఉన్న తారలు చాలా కాలంగా ఒక్క సరైన అవకాశం కోసం ఎదురుచూసినవాళ్లే. వచ్చిన ప్రతి ఆఫర్ ఉపయోగించుకుని సహజ నటనతో ప్రేక్షకులను హృదయాలను గెలుచుకున్నారు. అందం, అభినయంతో ఇండస్ట్రీలో తమదైన ముద్రవేసినవారే. ప్రస్తుతం సినీరంగంలో అగ్రకథానాయికగా దూసుకుపోతున్న ఓ హీరోయిన్ కెరీర్ తొలినాళ్లల్లో ఎన్నో అవమానాలు ఎదుర్కొనాన్నని.. తనను ఐరెన్ లెగ్ అనే ముద్ర వేశారని.. దీంతో రాత్రికి రాత్రే తనను 9 ప్రాజెక్ట్స్ నుంచి తీసేశారని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె పాన్ ఇండియా టాప్ హీరోయిన్‌గా రాణిస్తుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. తనే హీరోయిన్ విద్యాబాలన్. తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో విద్యా బాలన్ మాట్లాడుతూ.. "కెరీర్ మొదట్లో హీరో మోహన్ లాల్ జోడిగా చక్రం సినిమాలో నటించే ఛాన్స్ వచ్చింది.. షూటింగ్ స్టార్ట్ అయిన కొన్ని రోజులకే ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. అందుకు నేను కారణం అంటూ ప్రచారం జరిగింది. దీంతో నాపై ఐరెన్ లెగ్ అనే ముద్ర వేసి నాపై విమర్శలు చేశారు. ఆ ఒక్క ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలోసినిమా ఆగిపోయిందని తెలిసి రాత్రికి రాత్రే నన్ను 9 ప్రాజెక్ట్స్ నుంచి తొలగించారు. అసలు ఆ సినిమా ఆగిపోవడానికి నేను కారణం కాదు. ఆ సినిమా డైరెక్టర్, మోహన్ లాల్ మధ్య అభిప్రాయ బేధాలు రావడంతో ఆ ప్రాజెక్ట్ ఆపేశారు. కానీ ఆ సినిమా నా కెరీర్ పై ఎంతో ప్రభావంచూపించింది" అంటూ చెప్పుకొచ్చింది.

# ఇప్పుడు వైజాగ్‌లోను ఏఏఏ సినిమాస్




ఇప్పుడు ప్రముఖ పట్టణాలలో మల్టీప్లెక్స్‌ల సంఖ్య క్రమేపి పెరుగుతుండడం మనం చూస్తూనే ఉన్నాం. టాలీవుడ్ టాప్ హీరోలు ఏషియన్‌తో కలిసి మల్టీపెక్స్ రంగంలో భారీగా పెట్టుబడులు పెడుతున్నారు. మహేష్ బాబుకి సంబంధించిన ఏఎంబీ హైదరాబాద్‌లో సక్సెస్ ఫుల్‌గా నడుస్తుంది. అల్లు అరవింద్ తనయుడు అల్లు అర్జున్ కూడా మల్టిప్లెక్స్ థియేటర్ల నిర్మాణంపై ఆసక్తి చూపిస్తున్నాడు. ఇప్పటికే హైదరాబాద్‌లోని అమీర్‌పేట ప్రాంతంలో ఉన్న సత్యం థియేటర్ కాంప్లెక్స్‌ను తీసుకుని, సునీల్ నారంగ్ ఏషియన్ సినిమాస్ తో కలిసి పేరుతో మల్టిప్లెక్స్ ను ప్రారంభించిన విషయం తెలిసిందే.ఈ మల్టిప్లెక్స్ మంచి విజయం సాధించడంతో, అల్లు అర్జున్ ఇప్పుడుమల్టిప్లెక్స్ థియేటర్ల నిర్మాణంపై ఆసఃక అదే ఫార్ములాను విశాఖపట్నంకి విస్తరిస్తున్నాడు. వైజాగ్ ఇన్ ఆర్బిట్ మాల్‌లో ఎనిమిది స్క్రీన్లతో కూడిన మల్టిప్లెక్స్ నిర్మాణానికి సరికొత్త ప్రణాళికలు రచించాడు. ఇప్పటికే పనులు మొదలైపోగా, వచ్చే వేసవి నాటికి ఈ థియేటర్‌ని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.. ఏషియన్ ఫిలిమ్స్ అధినేత సునీల్ నారంగ్ ఇప్పటికే మహేశ్ బాబు, రవితేజ, విజయ్ దేవరకొండ లాంటి స్టార్ హీరోలతో కలిసి మల్లీప్లెక్స్ రంగంలోకి ప్రవేశించారు. వీరంతా ఇప్పుడు మల్టిప్లెక్స్ థియేటర్ల ఓనర్లుగా మారిపోయారు. అయితే అల్లు అర్జున్ 'దిల్' రాజు ప్రభావం ఎక్కువగా ఉన్న ఉత్తరాంధ్ర ప్రాంతంలో అడుగుపెడు తుండడం చర్చనీయాంశంగా మారింది.. ఏషియన్ ఫిలిమ్స్ అధినేత సునీల్ నారంగ్ఉత్తరాంధ్రలో దిల్ రాజు సినిమాల పంపిణీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.. అలాంటిది అల్లు అర్జున్ ..సునీల్ నారంగ్‌తో కలిసి వైజాగ్‌లో మల్టిప్లెక్స్ థియేటర్ నిర్మించడం, ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాలలోను హాట్ టాపిక్‌గా మారింది. దిల్ రాజు అడ్డాలో అల్లు అర్జున్ జెండా పాతేయడం చూస్తుంటే వారి ప్లాన్స్ మాములుగా లేవని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. అయితే ఇటీవలి కాలంలో స్క్రీన్ కౌంట్ తక్కువై నిర్మాతలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో, స్టార్ హీరోలు ఇలా స్క్రీన్స్ పెంచే ప్లాన్స్ చేస్తుండడం మల్టిప్లెక్స్ రంగానికి కొత్త ఊపునిస్తుందని భావిస్తున్నారు.

# పూజా హెగ్డే బ్యాడ్‌టైం స్టార్ హీరో మూవీ నుండి ఔట్




ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ పూజా హెగ్డే. దక్షిణాదిలోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఈ అమ్మడు అదరగొట్టింది. ఇండస్ట్రీలో అత్యధిక రెమ్యునరేషన్ అందుకొనే హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన ఈ ముద్దుగుమ్మ తన అందం, అభినయంతో ఎంతగానో మెప్పించింది. అరవింద సమేత వీర రాఘవ, మహర్షి, గద్దలకొండ గణేష్, హౌస్‌ఫుల్ 4, అల వైకుంఠపురంలో, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ సినిమాలతో వరుస సక్సెస్ సాధించిన పూజా హెగ్డే ఆ తర్వాత మాత్రం హిట్ కోసం ఎంతో ఎదురు చూసింది. రాధే శ్యామ్ , బీస్ట్, ఆచార్య, సర్కస్, కిసి కా భాయ్, కిసి కీ జాన్, దేవా, రెట్రో సినిమాలు వరుసుగా ఫ్లాప్ అయ్యాయి. ఇటీవల వచ్చిన రెట్రో చిత్రంలో డీ గ్లామరైజ్డ్ పాత్ర పోషించగా, దీనిపై కూడా ఎన్నో ఆశలు పెట్టుకుంది. కాని అది కూడా అభిమానులకు నిరాశను మిగిల్చింది.తాజాగా ఆమెకు దక్కాల్సిన ఓ క్రేజీ కోలీవుడ్ ఆఫర్ మిస్ అయినట్టు తెలుస్తుంది. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, విగ్నేష్ రాజా దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాలో పూజా హెగ్డేను హీరోయిన్‌గా తీసుకునే యోచనలో ఉండగా, చివరికి ఆమె స్థానంలో మలయాళ బ్యూటీ మమితా బైజును ఫైనల్ చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. మమితా బైజు, 'ప్రేమలు' సినిమా ద్వారా ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది. తాజాగా దళపతి విజయ్, సూర్య వంటి టాప్ హీరోల ప్రాజెక్టుల్లో అవకాశాలు దక్కించుకుంటూ, దక్షిణాది చిత్ర పరిశ్రమలో దూసుకుపోతుంది. ఇప్పుడు ధనుష్ సినిమా అవకాశం దక్కడంతో ఆమె కెరీర్ దూసుకుపోయే ఛాన్స్‌లు ఎక్కువగా కనిపిస్తున్నాయి.ఇదే సమయంలో పూజా హెగ్డే నటించిన చిత్రాలు వరుసగా ఫ్లాప్ అవ్వడంతో ఆమె మార్కెట్‌లో కొంత వెనుకబడినట్లు తెలుస్తోంది. అయితే ఇది తాత్కాలికమేనని, ఆమె బౌన్స్ బ్యాక్ అయ్యే అవకాశాలు తాజాగా దళపతి విజయ్‌ఉన్నాయని అభిమానులు నమ్ముతున్నారు.అ యితే ఈ ఒక్క సినిమా మిస్ అయినా, పూజా చేతిలో ప్రస్తుతం రజనీకాంత్, విజయ్, రాఘవ లారెన్స్ లాంటి స్టార్ హీరోలతో భారీ ప్రాజెక్టులు చేస్తుంది. ప్రస్తుతం షూటింగ్‌లతో బిజీగా ఉన్న పూజా, త్వరలోనే మళ్లీ ఫాంలోకి వస్తారని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# 10ఏళ్లు పూర్తి చేసుకున్న బాహుబలి



ప్రభాస్ ను పాన్ ఇండియా స్టార్ గా చేసిన సినిమా బాహుబలి. తెలుగు సినిమా సత్తాను ఇండియా వైడ్ గా చాటి చెప్పిన సినిమా బాహుబలి. దర్శక ధీరుడు రాజమౌళి తెరకెక్కించిన బాహుబలి సినిమా ఎన్నో రికార్డ్స్ క్రియేట్ చేసింది. వెయ్యికోట్లు వసూల్ చేసి ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ప్రభాస్ హీరో, రానా దగ్గుబాటి విలన్ గా నటించిన బాహుబలి సినిమాలో తమన్నా, అనుష్క హీరోయిన్స్ గా నటించారు. రెండు భాగాలుగా తెరకెక్కిన ఈ సినిమా రెండు మంచి విజయాలను అందుకుంది. 'బాహుబలి: ది బిగినింగ్' సినిమా విడుదలై 2025 జులై 10 నాటికి సరిగ్గా పదేళ్లు పూర్తి చేసుకుంది. ప్రభాస్, రానా దగ్గుబాటి, అనుష్క శెట్టి, తమన్నాలతో పాటు రమ్యకృష్ణ, సత్యరాజ్, నాజర్ లాంటి నటీనటులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా 2015లో విడుదలై రూ. 600 కోట్లకు పైగా వసూళ్లతో రికార్డులు సృష్టించింది, అంతర్జాతీయంగా పలు అవార్డులు అందుకుంది.ఇది కూడా చదవండి : జిమ్‌కు వెళ్లడం మానేశా.. ఆ పని చేసి బరువు తగ్గా.. సీక్రెట్ రివీల్ చేసిన స్టార్ హీరోయిన్ మొదట రూ. 150 కోట్లతో సింగిల్ పార్ట్‌గా ప్లాన్ చేసిన ఈ చిత్రం, నిడివి పెరగడంతో రెండు భాగాలుగా రూ. 250 కోట్ల బడ్జెట్‌తో రూపొందింది. ప్రభాస్ బాహుబలి పాత్ర కోసం 105 కిలోల బరువు పెంచి, శివుడి పాత్ర కోసం 85 కిలోలకు తగ్గారు. రానా 33 కిలోలు పెంచారు. ప్రభాస్ ఇంట్లో రూ. 1.5 కోట్లతో జిమ్ కూడా ఏర్పాటు చేసుకున్నాడట.. అలాగే ఈ సినిమా షూటింగ్ విషయానికొస్తే హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో ఎక్కువ భాగం చిత్రీకరించగా, బల్గేరియాలో మంచు కొండల సన్నివేశాలు తెరకెక్కించారు.ఇది కూడా చదవండి : ఒకప్పుడు యాంకర్.. ఇప్పుడు స్టార్ హీరోయిన్..! ఒక్క సినిమాకు రూ.25కోట్లు తీసుకుంటున్న బ్యూటీబాహుబలి సినిమా కోసం కొత్తగా కిలికిలి భాషను రూపొందించారు. ఇక ఈ సినిమా 18 కోట్ల బిజినెస్‌పై 186 కోట్ల లాభంతో ఆల్-టైమ్ హైయెస్ట్ ప్రాఫిట్ రికార్డు నమోదు చేసింది. బాహుబలి తెలుగు సినిమా చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచి, ప్రపంచవ్యాప్తంగా దాని విజువల్ వండర్ గా పేరు తెచ్చుకుంది. ఇక బాహుబలి 10ఏళ్లు పూర్తి చేసుకోవడంతో ప్రభాస్ అభిమానులు పలు హ్యాష్‌ట్యాగ్‌లతో ట్రెండ్ చేస్తున్నారు.

# నయనతారకి మరో కొత్త సమస్య



దక్షిణాది టాప్ హీరోయిన్ నయనతార ఇటీవల విజయాల పరంపరను కొనసాగిస్తున్నా, వివాదాలు మాత్రం ఆమెను విడిచిపెట్టడం లేదు. తాజాగా నెట్‌ఫ్లిక్స్ కోసం రూపొందించిన డాక్యుమెంటరీ మరోసారి లీగల్ చిక్కుల్లో పడింది. ఇప్పటికే ధనుష్ నుంచి లీగల్ నోటీసులు అందుకున్న ఈ డాక్యుమెంటరీకి ఇప్పుడు 'చంద్రముఖి' చిత్ర నిర్మాతల నుండి కూడా నోటీసులు రావడం గమనర్హం. 2005లో విడుదలైన సూపర్ హిట్ చిత్రం 'చంద్రముఖి' లో నయనతార హీరోయిన్‌గా నటించిన సంగతి తెలిసిందే. అయితే ఆమె డాక్యుమెంటరీలో ఈ సినిమాకు సంబంధించిన కొన్ని ఫుటేజ్‌లు వాడటం నిర్మాతలకి కోపం తెప్పించింది.ఈ నేపథ్యంలో 'ఏపీ ఇంటర్నేషనల్' సంస్థ..నయనతారతో పాటు నెట్‌ఫ్లిక్స్‌కి మద్రాస్ హైకోర్టు ద్వారా లీగల్ నోటీసులు జారీ చేసింది. ఈ ఫుటేజ్ వినియోగానికి ఎలాంటి అనుమతి తీసుకోకపోవడం తమ హక్కులకు భంగం కలిగిందని ఏపీ ఇంటర్నేషనల్ ఫిర్యాదులో పేర్కొంది. వారు డాక్యుమెంటరీ నుంచి 'చంద్రముఖి' క్లిప్పింగ్‌లను తొలగించడమే కాక, ?5 కోట్లు నష్టపరిహారం చెల్లించాలంటూ డిమాండ్ చేశారు. ఇదే డాక్యుమెంటరీలో 'నానుమ్ రౌడీ దాన్' ఫుటేజ్ వాడిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఆ చిత్ర నిర్మాత అయిన ధనుష్ ఇప్పటికే నోటీసులు పంపిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో నోటీసు రావడంతో నయనతారకు ఇది రెండో లీగల్ షాక్. 2024లో నెట్‌ఫ్లిక్స్ ద్వారా విడుదలైన 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీలో ఆమె వ్యక్తిగత జీవితం, సినిమాల్లో ప్రవేశం, విజయాలు, విఘ్నేష్ శివన్ తో ప్రేమ, పెళ్లి, కవలల గురించి విపులంగా చూపించారు. ఇందులో భాగంగా పలు చిత్రాల ఫుటేజ్‌లను ఉపయోగించారు. వాటిలో 'చంద్రముఖి' భాగంగా ఉండటం ఇప్పుడు లీగల్ చిక్కుల్లో పడేలా చేసింది. ధనుష్ నోటీసులపై ఇప్పటి వరకు నయనతార స్పందించలేదు. ఇప్పుడు మరో కేసుతో ఆమె ఎలా స్పందిస్తుందనేది సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇదే విధంగా మరోసారి నెట్‌ఫ్లిక్స్ కూడా స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. నయన్ డాక్యుమెంటరీపై లీగల్ దాడులు పెరుగుతున్న తరుణంలో, ఆమె భవిష్యత్ ప్రాజెక్టులకు ఈ వివాదాలు ఎలాంటి ప్రభావం చూపిస్తాయన్నదే ఆసక్తికరంగా మారింది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com